# విజయవంతమైన క్రైస్తవ జీవితం



బైబిలు ఆధారిత ప్రార్థనలు మనల్ని యేసు దగ్గరికి ఆకర్షిస్తాయి

# కాపీరైట్

Scripture quotations are from the Holy Bible Telugu – OV. Published by: The Bible Society of India. Used by permission. All rights reserved.

లేఖనాలు పరిశుద్ధ గ్రంథములోనుండి తీసికొనబడ్డాయి - OV. ప్రచురణ: బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా. వారి అనుమతి ద్వారా ఉపయోగించబడుతుంది.అన్ని హక్కులూ ఇవ్వబడినవి.

ఈ పుస్తకంలోని ఇతర సమాచారమంతా కాపీ రైట్ ఉచితం.

వైద్య లేదా మానసిక సేవలను అందించడంలో రచయితలూ, ముద్రదారులు మరియు పంపిణీదారులు నిమగ్నమై ఉండరు, మరియు ఈ పుస్తకము వైద్య లేదా మానసిక సమస్యలను నిర్ధారించడానికి లేదా చికిత్స చేయడానికి మార్గదర్శిగా ఉద్దేశించబడలేదు.

'విజయవంతమైన క్రైస్తవ జీవితము' మాన్యువల్ మరియు ఇతర సంబంధిత విషయాలు ఇంగ్లీషులో మరియు ఇతర భాషల్లో ఈ క్రింది వెబ్‌సైట్‌లో అందుబాటులోఉన్నాయి: www.victoriouschristianlife.info

Telugu – 2020

**విషయ సూచిక** **పుట**


కృతజ్ఞత i

నేపథ్యం ii

పరిచయం 1

పశ్చాత్తాపం 11

క్షమాపణ 26

లోతైన పశ్చాత్తాపము క్షమాపణ 36

*భక్తిహీనపు బంధాలనుండి విడుదల* 37

*ఖండించు తీర్పులనుండి తప్పించుట* 44

ప్రతికూల మాటల నుండి స్వేచ్ఛ 52

*డబ్బు సమస్యల నుండి విడుదల* 61

*దైవిక స్వాస్థ్యమును తిరిగి పొందుకొనుట* 68

బాప్తీస్మాలు 79

దేవుని మాట విని విధేయత చూపుట 86

ప్రార్థన పరిచర్యకు సంబంధించిన ఆచరణాత్మక పరిశీలన 95

కూర్పు 106

*క్రొత్త నిబంధనలో పశ్చాత్తాప జాబితాలు* 107

*కొన్ని సాధారణ పశ్చాత్తాప విషయాలు* 109

*మీ కుటుంబ చరిత్ర పట్టికను చేయుట* 114

తరాల దీవెనలు విడుదల కోసం ప్రార్థన 119

*నేను క్రీస్తులో ఏమైయున్నాను* 121

*బైబిలు ఎలా పఠించవలెను* 126

*స్వస్థత కొరకు ప్రార్థించడం* 129

*ఇతరులతోను మరియు దేవునితోను సరైన సంబంధము కలిగి ఉండుట* 134

*విషయములో బైబిలు ఏమి చెబుతోంది* 136

# కృతజ్ఞత

గ్రంథకర్తల హృదయాలపై ఈ పుస్తకాన్ని పెట్టినందుకు మరియు అనేక సంకల్పపత్రాలను పట్టువదలక కొనసాగించుటకు దేవుడు వారికి ఇచ్చిన ప్రేరేపణ మరియు సామర్థ్యం కొరకు వారు దేవునికి వందనాలు చెల్లించు చున్నారు.

ఈ పుస్తకాన్ని వ్రాయుటకు ప్రోత్సహించిన ఎల్లెల్ మినిస్ట్రీస్ వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఎలిజా హౌస్ వ్యవస్థాపకులు జాన్ మరియు పౌలా శాండ్‌ఫోర్డ్ జీవితాలను బట్టి వారు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు, వీరి మార్గదర్శక పని చాలా ప్రేరణ మరియు దిశను అందించింది.

"ఈ వర్క్‌బుక్‌ను తెలుగులోకి అనువదించడానికి సహాయం చేసిన స్నేహితులకు కూడా ధన్యవాదాలు."

# నేపథ్యం

11 ఏళ్ల వయస్సులో నేను క్రైస్తవ రాలుగా తిరిగి జన్మించాను. మొదటి కొన్ని సంవత్సరాలలో నేను యేసు గురించి ఎంతో ఉత్సాహం చూపించాను, పరిశుద్ధాత్మలో బాప్తీస్మం, మరియు స్వస్థపరిచే వరాన్ని పొందుకున్నాను. విచారకరంగా నేను పాఠశాలను విడిచిపెట్టె సమయానికి, యేసుపట్ల నాకున్న ఉత్సాహం తగ్గిపోయింది. తరువాతి మూడు దశాబ్దాలపాటు నేను దిగజారినాను, నులివెచ్చని మరియు అనేక తీరని సమస్యలచే విసుగు చెందాను. ఎడారిలోని ఇశ్రాయేలీయుల్లాగే, నా జీవితం వృత్తాంతములో తిరుగుతూ వాగ్దాన దేశము చేరకుండినది. క్రైస్తవ రాలుగా ఉండుట చట్టవిరుద్ధమైతే, నన్ను శిక్షించటానికి చాలా ఆధారాలు లేకుండినవి! కొన్నిసార్లు నేను దీని గురించి ఆందోళన చెందాను మరియు ఇతర సమయాల్లో దాని గురించి ఆలోచించుట మానుకునేదానిని. నా తండ్రి చనిపోయినప్పుడు, మరణం తరువాత జీవము ఉన్నదా అని మరియు ఒక వ్యక్తి దేని ఆధారము చేసుకొని పరలోకంలో ప్రవేశిస్తాడో అని నేను ఆలోచించవలసి వచ్చింది. ఇది మళ్ళీ యేసుపట్ల నాకు మరింత ఆసక్తి కలిగించింది కానీ ఈ లోపు నేను పాపములో జీవించసాగాను మరియు ఎలా బయటపడాలో తెలియలేదు.

కొన్ని సంవత్సరాల తరువాత, నేను పేరుకు సంఘానికి వెళ్లే ఒక వ్యక్తిని వివాహమాడినాను. మా వివాహం ఆరంభము నుండి ఒక విపత్తుగా మారింది, కానీ దేవుడు నన్ను తిరిగి యేసుకి దగ్గరకు తీసుకురావటానికి దానిసే ఉపయోగించుకున్నాడు. నేను బైబిలు అధ్యయనం చేయడం, ప్రార్ధించడం గురించి మరింత తీవ్రత కలిగి ఉన్నాను. సంక్షోభ సమయంలో నా వివాహం కొరకు నేను ప్రార్ధన పరిచర్యకై వెళ్ళాను. గతంలో నాకు బాధ కలిగించిన వారిని (నా తల్లిదండ్రులు, నా గురువు, నా భర్త) క్షమించుట మరియు నా స్వంత నిర్దిష్ట పాపాల విషయమై పశ్చాత్తాప పడుట అగత్యమని అక్కడ దేవుడు నాతో చెప్పుట గ్రహించాను.

కాలక్రమేణా నేను పశ్చాత్తాపం మరియు క్షమాపణ గురించి మరింత నేర్చుకున్నాను మరియు దానిని నా జీవితంలో అన్వయించాను. నా జీవితములో

అన్వయించిన ప్రతి పాఠం నాకు ఎక్కువ స్వేచ్ఛను తెచ్చిపెట్టింది. నేను భిన్నంగా భావించాను - తేజస్సుతో - నేను మళ్ళీ యేసు మరియు పరిశుద్ధాత్మ పట్ల అత్యాసక్తి చూపుట మొదలుపెట్టినాను. చాలా సంవత్సరాల తర్వాత, నీళ్లలో బాప్తిస్మము పొందిన వెంటనే, నా భర్త కూడా తిరిగి జన్మించే అనుభవాన్ని పొందుకున్నాడు. ఆ తర్వాత కొద్దికాలానికే ఆయన పరిశుద్ధాత్మ మరియు నీటిలో బాప్తిస్మము పొందారు. ఇప్పుడు అతను కూడా ప్రార్థన పరిచర్య, అంతర్గత స్వస్థత మరియు విడుదల పట్ల ఆసక్తి చూపసాగారు. మేము పరిచర్యను కోరుకున్నాము, ప్రార్థన పరిచారకులచే శిష్యరికం పొంది అనేక పుస్తకాలు చదివాము. త్వరలోనే మేము సంపూర్ణ కాల పరిచర్యకై పిలువబడ్డాము. పరిస్థితుల మార్పుతో మేము చాలా సంతోషించాము, మరియు చాలా గర్వపడ్డాము. మా స్నేహితులను వదిలి, ఇల్లును అమ్మి చాలా మంచి పని చేస్తున్నామని భావించాము. మేము అంచనా వేసినట్లు జరుగకపోయే సరికి మేము త్వరలోనే ఓడిపోయాము మా అహంకారం, క్షమింపరానితనము మరియు ఇతర పాపపు వైఖరులు చాలా స్పష్టంగా ఉండినవి. ఈ వైఖరులతో వ్యవహరించడానికి మేము 'కొలిమిలోని మంట' ద్వారా వెళ్ళాల్సి వచ్చింది. అయినప్పటికీ, కొన్ని నెలల తరువాత మేము మా స్థానాల్లో నుండి తొలగించబడ్డాము. మేము పనియే గాని పరిచర్యనేగాని లేకుండ ఉండినాము. కానీ మేము కలిసి ప్రభువైన యేసును వెతుకుటకు మరియు ఏమి చేయాలని తాను కోరుకుంటున్నారో తెలుసుకోవడానికి ఆశ కలిగి ఉంటిమి. దేవుని నుండి మేము వినకుండా మా పరిచర్యకై మా విడుదల విషయమై మమ్ముమను ఏమి అడ్డుకుంటుందో మాకు తెలియక ఉండటంతో మేము బైబిలు అధ్యయనంలో మరియు ప్రార్ధనలో మా రోజులు గడిపాము. మా వద్ద కొన్ని పరిచర్య ప్రార్థనలు కలిగి ఉంటిమి[1], మరియు మేము జ్ఞాపకం చేసుకోగలిగే అంతమట్టుకు అన్నింటినీ ప్రార్థించటానికి ఉపయోగించాము - మమ్ముమను గాయపరచినవారిని క్షమిస్తూ మా పాపముల విషయమై పశ్చాత్తాప పడినాము. మాలో ఒకరు ప్రార్థిం చగా ఇంకొకరు వినుచుండినాము. ఒకరు వినుచుండగా, వారు కూడా (పరిశుద్ధాత్మ సహాయంతో) వారి స్వంత జీవితంలో ప్రార్థించుటకై మరిన్ని విషయాలను గుర్తు చేసుకుంటూ ప్రార్థించ సాగిరి. ఇలా వారాల తరబడి జరిగింది. చివరిగా మేము

[1] పెన్నంట్ జోన్స్: 'ప్రాథమిక పరిచర్య ప్రార్థనలు', 1996 (ప్రచురింపబడని), వ్యక్తిగత గమనికలు, గ్లెండ్లీ మనోర్ డైరెక్టర్, ఎల్లెల్‌ఎ మినిస్ట్రీస్, UK. అనుమతితో.

ముగించాము. ఇంకా దేని విషయమైనా ప్రార్ధించుటకు మేము గుర్తుంచుకోవలసింది యింకా ఏమియు మిగలలేదు. మమ్ముకను యింకా ఏమైనా బంధించి ఉన్నట్లైతే వాటినుండి కూడా విడుపించమని దేవునికి మొఱ పెట్టాము. ఆయన మా ఇద్దరితో చాలా స్పష్టంగా "ఇప్పుడు నేను మిమ్మల్ని వాడుకోగలను" మరియు సుదీర్ఘకాలంగా మర్చిపోయిన పాట "రండి వచ్చి ఆచరించండి!" అని మాట్లాడటం విన్నాము. కొద్దిసేపట్లోనే దేవుడు మా పిలుపు విషయమై మాటలాడుట మరియు ఆమీదట దానికై విడుదల చెయుటను గూర్చి విన్నాము.

మేము ఉపయోగిస్తున్న ప్రార్ధన పరిచర్యల చుట్టూ ఈ పుస్తకము వ్రాయబడింది. మేము బైబిల్ ఆధారితమైన ప్రార్ధనలను వివరించాము, ఎందుకనగా చదివేవారు అర్ధము చేసుకొని పరిశుద్ధాత్మ నడిపింపుతో వారి హృదయం నుండి ప్రార్ధన చేయవచ్చు.

దేవుడు ఈ పుస్తకము ద్వారా విశ్వాసులను బలపరచి "మనలను ఏమైతే ముందుకు పోనీయక ఆపుతుందో దానిని పారవేసి" సంఘ పరిచర్యను స్వేచ్ఛగా చేయడానికి సహాయపడ్తుందని మా నమ్మిక. ఇది మమ్ముని విడిపించేందుకు దేవుని ఉపకరణం. దేవుడు దీనిని ముద్ర వేసి, అనువదించి, సమీక్షించిన వారికి విడుదలనిచ్చాడు. మీరు కోరినట్లైతే దీని ద్వారా దేవుడు మీకు కూడా విడుదల నిస్తాడని మా నమ్మిక. 'విజయవంతమైన క్రైస్తవ జీవితం' జీవించడానికి ఉచితం!

# పరిచయం

## *విజయవంతమైన క్రైస్తవ జీవితం*


దేవుడు ఆకాశము క్రింద ప్రతి ఆత్మసంబంధమైన ఆశీర్వాదమును విశ్వాసులైన మనకు అనుగ్రహించును (ఎఫెసీయులు 1:3). దేవుని చిత్తము మనపట్ల "సమృద్ధిగల జీవము" కలిగి ఉండటయే (యోహాను 10:10బి). యేసు చెప్పెను మనము ఆయన చేసిన పనుల కన్నా గొప్పవి చేస్తామని (యోహాను 14:12–14). విశ్వాసులుగా మనకు జీవితము ఎల్లప్పుడూ సులభంగా ఉండదు మరియు ఎల్లప్పుడూ మనము అనుకున్నట్లు కూడా జరుగదు. కానీ చాలా కష్ట స్థితిలో కూడా మనము అంతర్గత శాంతి గలిగి దయతో ప్రతిస్పందించేట్లు ఉండాలి. మనము ప్రతి రంగములో విజయవంతమైన జీవితము జీవంచలేక పోయినట్లయితే దేవుడు అనుగ్రహించు దానిని పొందకుండా సాతానుడు మనలను చంపి, దొంగలించి నాశనము చేస్తాడు. (యోహాను 10:10ఎ), ఇది మనకు దేవుడు ఉద్దేశించినది కాదు.

'విజయవంతమైన క్రైస్తవ జీవితము' ప్రార్థన మరియు బోధన యొక్క ఉద్దేశ్యం యేసు యొద్దకు ఆకర్షితులమై, పరిశుద్ధాత్మ శక్తి పొంది, యేసు చేసిన అద్భుతకార్యాలను చేయడమే (లూకా 24:46-49; అపొస్తలుల కార్యములు 3:19-20, 4:29-30; ఎఫెసీయులకు 4:11-16; ఫిలిప్పీయులకు 3:10-11). ఇట్టి పరిచర్య మన హృదయాల్లో ఉన్న గాయాలను మాన్పుతాయి కాబట్టి దీనిని 'అంతర్గత స్వస్థత' అంటారు మరియు ఇట్టి పరిచర్య సువార్తకు సంబంధించింది. ఇలా కొన్ని సార్లు శారీరిక స్వస్థత మరియు సాతాను బంధకాలలో నుండి విడుదల కూడా కలుగవచ్చు. (ఈ పుస్తకం) లో ఒక విభాగం భౌతిక స్వస్థత పై ఉన్నది.

> అంతర్గత వైద్యం వ్యక్తిగత, జాతీయ మరియు ప్రపంచ పునరుజ్జీవనం కోసం ఒక భారీ తాళపుచెవి.
>
> (రాబర్ట్ ఫెట్విట్, ఎలైజా హౌస్, 2014)

మత్తయి 12:33 లో పరిసయ్యులతో మాట్లాడుతూ, యేసు ఇలా చెప్పాడు: "చెట్టు మంచిదని యెంచి దాని పండును మంచిదే అని యెంచుడి; లేదా, చెట్టు చెడ్డదని యెంచి దాని పండును చెడ్డదే అని యెంచుడి. చెట్టు దాని పండువలన తెలియబడును". మనము విజయవంతమైన జీవితం జీవించుటలేదని గుర్తించుటకు మనలోని 'ఫలమును' చూడవచ్చు. గలతీయులకు 5: 22-23 కన్నా గలతీయులకు 5: 19-21 లాగా ఉంటే,అప్పుడు మనము 'విజయవంతమైన జీవితము' కాక పాపమునకు బానిసలుగా జీవిస్తున్నాము (యోహాను 8:34). వ్యవసాయ చిత్రాలను ఉపయోగించడం ద్వారా, ఒక చెట్టు యొక్క పండు మంచిది కాకపోతే పురుగులు లేదా పేలవమైన పోషకాల వలన దెబ్బతిన్న మూలాలతో సమస్య కావచ్చు (లూకా 13:6-9). మూలాలు మంచిగ ఉంటే, ఫలము కూడా మంచిగ ఉంటుంది.

అపొస్తలుడైన పౌలు మన "మూలాలు" యేసులో నాటబడి ఆయనయందు వేరు పారి మరియు ఆయనపై మన జీవితాలను నిర్మింపబడాలని ప్రోత్సహిస్తున్నాడు (కోలసియులకు 2:7). ఈ విధంగా మన జీవితాల్లో శాశ్వత ఫలాలను ఫలించగలము (యోహాను 15:16).



కాబట్టి, మన జీవితంలో ఉన్న ఫలం మంచిది కానప్పుడు, మన ఆధ్యాత్మిక మూలాల్లో సమస్య ఉండవచ్చు. ఉదాహరణకు, మన జీవితాల్లో పాపం ఉండి దాని నిమిత్తము పశ్చాత్తాప పడి ఉండకపోవచ్చు లేదా, మనుష్యులు వారిని చాలా సంవత్సరాల క్రితము బాధపరచిన వ్యక్తులను, నిజంగా క్షమించి ఉండకపోవచ్చు. వారు తరచుగా చెప్పునది ఏమనగా, చాలా కాలము క్రిందట వారికి గాయము లేదా హాని కలిగించిన ఒక సంఘటన గుర్తు చేసికొంటు వాటిని మరచిపోయామని చెబుతారు. అది క్షమాపణ కాదు, కానీ అది మరిచిపోవుట. క్షమాపణ మన ఇష్ట

పూర్వకంగా ఎంపిక చేసుకొనే ఒక చర్య, అంటే మనం క్షమించుటకు ఎంచుకుంటాము ఎందుకంటే '...ప్రభువు మిమ్మును మన్నించాడు...' (కొలొస్సయులకు 3:13).

మన జీవితాలు తొలిదశలోని అనుభవాల చేత రూపు దిద్దబడుతాయి[2] మన తల్లి గర్భంలోని అనుభవాలు కూడా (కీర్తన 139:13-16; యెషయా 49:1). మనము ఎదిగి అభివృద్ధి చెందేకొలది ఈ అనుభవాల ద్వారా స్పందిస్తాము మరియు నేర్చుకుంటాము. ఆరోగ్యకరమైన మానవ అభివృద్ధికి బాల్యంలో మనము నేర్చుకోవలసినది ఏమనగా:

- ప్రజలను మరియు దేవుణ్ణి ఎలా విశ్వసించాలి (కీర్తనలు 22:9);
- దేవుడిచ్చే విధానాలలో మన భావోద్వేగాలను ఎలా ఎన్నుకొని వ్యవహరించాలో అని (ఎఫెసీయులకు 4:2-3, 6:4);
- మనము ఎవరమొ మరియు దేవుడెవరో తెలిసికొని ఎలా స్థిరంగా ఉండాలో (ద్వితీయోపదేశకాండము 6:4-9; ఫిలిప్పీయులకు 4:13); మరియు
- మన విషయమై దేవుని మార్గదర్శకమును ఎలా గుర్తించాలో తెలుసుకోవడం (యిర్మీయా 29:11; యోహాను 10:27).


తొలి జీవితములో మనకు కలిగిన గాయాలకు బదులుగా మన భక్తిహీనపు ప్రతిస్పందన దేవుడు మనకొరకై ఉద్దేశించిన వాటిని మనజీవితములో నెరవేరకుండునట్లు వాటిని అడ్డుకుంటుంది. ఉదాహరణకు, మనము పిల్లలుగా ఉన్నప్పుడు కోపముతో, ఎలా దైవికంగా వ్యవహరించాలో నేర్చుకోకపోతే (ఎఫెసీయులకు 4:26-27), పెద్దలుగా మనకు కోపం వచ్చినప్పుడు, పిల్లవానివలె భక్తిహీనమైన మార్గాల్లో తరచుగా ప్రవర్తిస్తాము, ఉదా: కోపముతో కేకలు వేయడం లేదా ముఖం మాడ్చుకోవడం మరియు ఇది సంబంధాలను హానికరం చేస్తుంది. మన వయోజన జీవితాల్లో ఎదుర్కొనే చాలా సమస్యలు మన బాల్యంలో మనము ఎదురుకొన్న సంఘటనలకు ప్రతిస్పందనగా ఉన్నాయి.

[2] జాన్ మరియు పౌలా సాండ్ఫోర్డ్; 'రెస్టోరింగ్ ది క్రిస్టియన్ ఫ్యామిలీ', 2009, కరిస్మా హౌస్.

దేవుడు పునరుద్ధరించువాడు. ఆయన మాత్రమే గాయపర్చబడ్డ మన జీవితాలను బాగుచేయు వాడు! ఈ బోధన ద్వారా మన జీవితాల్లో చెడు ఫలాలను గుర్తించి వాటి మూలాలను కనుగొనుటయే. అప్పుడు మనము యేసు యొక్క రక్తాన్ని మూల కారణానికి అన్వయించి తాను అనుగ్రహించే పశ్చాత్తాపము మరియు క్షమాపన అను బహుమతుల ద్వారా స్వస్థత పొందడం ద్వారా మరింత స్వేచ్ఛను పొందవచ్చు.

కొన్నిసార్లు క్రైస్తవులు పదేపదే ఒకే పాపంలో పడ్తూఉంటారు; ఎన్ని సార్లు ప్రయత్నించినప్పటికీ, వారు అందులోనే చిక్కుకుపోతారు. ఈ పరిస్థితులలో వారు క్రైస్తవ సహోదర సహోదరీల సహాయంతో లబ్ది పొందుతారు (గలతీయులు 6:1).

తిరిగి జన్మించిన, 'సాధారణ విశ్వాసులు' సంఘాన్ని నిర్మించడంలో అనగా ఇతర సాధారణ ప్రజలు యేసుతో నడుచుటకు (శిష్యులుగా మారుస్తూ) వారికి సహాయపడ్తూ ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తారు (ఎఫెసీయులకు 4:12). 'సాధారణ ప్రజల పాత్ర' చూసినట్లయితే యెహోషువ చుట్టూ నిలవబడి ఉన్నవారు కలిగి ఉన్న పాత్ర వంటిదే. (జెకర్యా 3:4). ప్రభువు అతన్ని పరిశుద్ధంగా చేసేవరకు అతని మురికి దుస్తులను తొలగించమని వారు దేవదూత నుండి సూచనలు అందుకున్నారు. లాజరు మృతులలోనుండి లేచినప్పుడు చూసే సాధారణ ప్రజలలాగే వారు కూడా ఉన్నారు (యోహాను 11:43-44).లాజరు యొక్క ప్రేతవస్త్రములను తీసివేయమని యేసు ఇచ్చిన సూచనలను వారు అనుసరించగా, లాజరు దేవుడు ఇచ్చిన సమృద్ధియైన నూతన జీవితాన్ని ఆస్వాదించాడు.



కొన్నిసార్లు మన పునరావృతమయిన పాపాలు మనతోనే ఉద్భవించలేదు కానీ గత తరానికి చెందినవి, మనకు వారసత్వంగా లభించాయి. మన పూర్వీకుల పాపాలను మనం ప్రత్యేకంగా ఒప్పుకోవచ్చు మరియు దానితోపాటు మన కుటుంబాన్ని క్షమించమని మరియు ఈ విధంగా పాపం చేసే ధోరణి నుండి మన కుటుంబాన్ని విడిపించమని దేవుడిని కోరవచ్చు(నెహెమ్యా 9:2). భక్తిహీన సంబంధాలు,ప్రతికూల మాటలు, ఖండించే తీర్పులు మరియు డబ్బు సమస్యలతో వ్యయహరించడం, యేసు మన కోసం సిలువపై గెలవడంవల్ల ప్రయోజనాలు మరియు ఆశీర్వాదాలను మరింత పూర్తిగా ఆస్వాదించడానికి వీలు కల్పిస్తాయి. ఇవన్నీ తరువాత అధ్యాయాలలో వివరంగా పరిగణించబడతాయి.

> స్వేచ్ఛ మనకు కావలసినది చేయటానికి హక్కు కాదు, కానీ దేవుడు కోరుకునేది చేయగల శక్తి.

ఈ పుస్తకాన్ని వ్రాసినవారు ఈ ప్రార్ధనలను ఉపయోగించగ దేవుడు అద్భుతంగా వారి ప్రార్ధనలకు సమాధానం ఇచ్చాడు. అప్పటి నుండి, వారు ఈ విషయాన్ని వివిధ సాంస్కృతిక వాతావరణంలో అనేక ఇతర వ్యక్తులతో ఉపయోగించారు మరియు దానిని అక్షరాస్యులకు మరియు నిరక్షరాస్యులకు బోధించారు. దేవుని యదార్ధంగా వెదికేవారిని తన దగ్గరకు ఆకర్షించుకొనుటకు సాధారణమైన వ్యక్తులను అద్భుతరీతిగా వాడుకొనుచున్న విధానాన్ని చూసి వారు నిరంతరం ఆశ్చర్యపోతున్నారు. వారి ఆశ మరియు ప్రార్ధన ఏమనగా ఈ పుస్తకాన్ని చదువుచుండగ మీకు ఇది వ్యక్తిగతంగా సహాయకరంగా ఉంటుందనియు మరియు మీరు ఇతరులకు సహాయకరంగా ఉంటారనునదియే. ప్రతిచోటా ప్రతి ఒక్కరూ విజయవంతమైన క్రైస్తవ జీవితాలను గడపాలని వారి కోరిక!

## పాపం మరియు పవిత్రీకరణ

దేవుడు పవిత్రుడు. అంటే దేవునిలో పాపము లేదు. దేవుడు పవిత్రుడు లేదా అందరినుండి మరియు అన్నిటినుండి ప్రత్యేకింపబడినవాడు. ఆయన పరలోక మహిమాన్వితుడు.ఆయన సన్నిధిలో పాపము ఉండజాలదు. ఆయన ఉనికిలోకి రావడానికి, మనము పవిత్రం కావాలి. ఇది మనకు అసాధ్యం కాని, దేవునికి కాదు. క్రీస్తుయేసునందు మనము 'తిరిగి జన్మించినప్పుడు' మరియు 'నూతన

సృష్టిగా' మార్చబడ్డప్పుడు దేవుడు దీనిని మనకోసం చేస్తాడు. అయినప్పటికీ క్రైస్తవులందరూ పాపములో కొనసాగుతూనే ఉంటారు, 'రక్షింపబడినప్పడికిని' కొందరు తమ గత జీవితపు పాపములచే ఇంకా ప్రభావితులవుతూ ఉంటారు.

బైబిల్లోని అన్ని 'లేఖలు' విశ్వాసులకు మరియు వారి కొరకే వ్రాయబడ్డాయి. తరచుగా, విశ్వాసులు వారి పాపాలను వదిలించుకోవాలని కోరబడ్డారు ఎందుకంటే ఇది విశ్వాసుల మధ్య విభేదాలకు కారణమై మరియు అవిశ్వాసులైన వారిని యేసు నొద్దకు రానీయకుండా దూరం చేస్తుంది. నేటికిని అదే రీతిగా వుంది. పాపమును తొలిగించుకుని దేవుని లాంటి గుణగణాలు కలిగివుండే ప్రక్రియ (శుద్ధీకరణ) భూమిపై మన జీవితమంతా కొనసాగుతు ఉంటుంది. దేవుని లాంటి గుణగణాలు లేక ఫలము మన జీవితాల్లో కలిగి ఉన్నప్పుడే అది నిత్యత్వములో లెక్కింపబడుతుంది (మత్తయి 7:17-23; 2 కొరింథీయులకు 5:10; గలతీయులకు 5:19-26; ప్రకటన 22:14-15).

*"జీవ వృక్షమునకు హక్కుగలవారై, గుమ్మములగుండ ఆ పట్టణము లోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు. కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపటనుందురు. సంఘములకోసము ఈ సంగతులనుగూర్చి మీకు సాక్ష్యమిచ్చుటకు యేసు అను నేను నా దూతను పంపి యున్నాను. నేను దావీదు వేరుచిగురును సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునై యున్నాను." (ప్రకటన 22:14-16ఎ)*

ఆదాము హవ్వలతో మానవ జాతి మొదలైందని బైబిలు నివేదిస్తోంది. మానవులు దేవునితో సహవాసము కొరకు ఆయన చేత సృష్టించబడ్డారు. ఆదాము హవ్వలు పాపం చేయుట ద్వారా మానవ జాతి అంత పాపులై దేవుని నుండి వేరుచేయబడ్డారు (ఆదికాండము 3). ఒకే ఒక అవిధేయత ద్వారా (ఆదాము మరియు హవ్వల పాపం) మన పవిత్రత కోల్పోయాము. ఆ సమయంలో దేవుడు మొట్టమొదటి ప్రవచనాత్మక పదాన్ని పరిశుద్ధ గ్రంథములో, సాతానుతో పలికాడు - ఆ పదం చుట్టే మొత్తము పరిశుద్ధ గ్రంథము అంత ఆధారపడి ఉన్నది - సాతాను

తలను స్త్రీ సంతానముచే చితకగొట్ట బడునని (ఆదికాండము 3:15). ఇది యేసు, ఆయన జీవితం, మరణం మరియు పునరుత్థానాన్ని గురించి మాట్లాడుతుంది: పాపం మరియు మరణం మీద ఆయన పూర్ణ విజయం మరియు దేవునికిని మనిషికిని మధ్య సయోధ్య మార్గం.

> పాపంలో మనిషి యొక్క జీవితం పూర్తి నాశనమని మరియు యేసు క్రీస్తులో దేవుని పూర్తి పరిహారం అని బైబిల్ చెప్పుచున్నది.
>
> (చార్లెస్ హెచ్ స్పర్జన్)

మనము ఆయన నుండి నిత్యము విడదీయబడాలని దేవుడు కోరుకోలేదు కాబట్టి, మనము ఆయనతో సమాధానపరచబడటానికి ఒక మార్గాన్ని సిద్ధపరిచాడు; మన తరఫున చనిపోవటం కోసం మన పాపము మరియు అవిధేయతకు వెల చెల్లించడానికి ఆయన ఏకైక కుమారుడైన యేసును పంపించాడు. యేసు పరలోకంలో దేవుని కుమారుడిగా ఆనందించిన సమస్తాన్ని విడచి భూమిపై సాధారణ మానవుడిగా ఉద్భవించాడు, యేసు ప్రతి విషయములో మనలాగే శోధనలను ఎదుర్కొనెను గాని పాపమ చేయలేదు (హెబ్రీయులకు 4:15, 7:26). యేసు తన తండ్రి, దేవుడు, ఏమైతే చెప్పమన్నాడో ఏమైతే చేయమన్నాడో వాటినే చెప్పాడు మరియు చేశాడు. ఇది యేసు జీవితాన్ని మన జీవితాలకు పరిపూర్ణమైన మాదిరిగా చేస్తుంది.

యేసు మన ప్రతి ఒక్కరి కొరకు సిలువపై నేరస్థుడిగ మరణించాడు. ఆయన మన పాపాలన్నిటికొరకు పరిపూర్ణమైన బలిగ, నిత్యత్వము కొరకు చెల్లింపబడినాడు. ఆయన పాపమేమియు చేయలేదు, కాని పాపులమైన మన అందరిని సురక్షితంగా దేవునియొద్దకు తీసుకురావడానికి మనకొరకు మరణించాడు (1 పేతురు 3:18). యేసు మన పాపాలను తొలగించేందుకు మనకొరకు తాను చెల్లించిన బలిని మనము గుర్తించి ఆయనపై విశ్వసించినట్లయితే మనం దేవునితో సన్నిహిత సంబంధం కలిగి సమస్త మేలులను, దేవునితో నిత్యజీవితాన్ని కూడా అనుభవించవచ్చు. అది దేవుని పట్ల మరియు తోటి విశ్వాసుల పట్ల మన హృదయములోను వైఖరిలోను మార్పు తెస్తుంది. మన అంతర్గత మరియు బాహ్య

మనుగడలో మార్పులు ఉంటాయి. దీనినే పరిశుద్ధ గ్రంథము "తిరిగి జన్మించుట" అని పిలుస్తుంది. (యోహాను 3:3).


> బైబిల్ పాపం నుండి లేదా పాపం బైబిల్ నుండి మనల్ని దూరంగా ఉంచుతుంది.
>
> (డీ ఎల్ మూడీ)

మనలను మనం పరిశుద్ధపరచుకోలేము. ఇది కృపగల దేవుని యొక్క కార్యము. మనము తిరిగి జన్మించినప్పుడు నూతన సృష్టిగా మారిపోతాము; పాత అలవాట్లు పోయి మనము తిరిగి నూతన జీవితం మొదలుపెడతాము. యేసు ప్రభువును మనం రక్షకుడిగా అంగీకరించినప్పుడు మన అలవాట్లు మరియు వైఖరులు కొన్ని తక్షణమే మారిపోతాయి: మనము పాపము నిమిత్తము చనిపోయి క్రీస్తు నిమిత్తము జీవించియున్నాము! అయినప్పటికీ, ఆ పాత అలవాట్లలో కొన్ని అదృశ్యమవ్వవని అనుభవం మనకు చెప్తుంది. క్రైస్తవులవలె మనము పరిపక్వం చెందుకోలది, మనము ప్రతి విషయములో యేసులాగే మారాలి. అపోస్తలుడైన పౌలు ఈ పద్ధతిని పోరాటంగా పేర్కొన్నాడు (రోమీయులకు 7:14-25). ఇలాంటి పోరాటాలను గెలవడానికి సమాధానం మన ప్రభువైన యేసుక్రీస్తులో ఎప్పుడూ ఉంటుంది. మనము ఆయన సహాయం ఎల్లవేళలా కోరాలి. యేసు మనకొరకు సాధించిన విజయాన్ని మన ఉత్తమ ప్రయత్నాలు మరియు నిత్యకృషి ఇవ్వలేవు. మనల్ని యేసులాగా చేయడానికి పరిశుద్ధాత్మ సహాయం కోసం ఉత్సాహంగా వెతకాలని చాలా లేఖనాలు మనల్ని కోరుతున్నాయి. *"గాని ఆత్మచేత శారీర క్రియలను చంపినయెడల జీవించెదరు. దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు." (రోమీయులు 8:13-14)*

*"మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు." (కొలొస్సయులు 3:1)*

*"మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొని యున్నారు." (కొలొస్సయులు 3:10)*

ఆత్మీయ పరిపక్వానికై మన స్వంతాన్ని చంపుకోవటం అవసరమైఉన్నది. మనము మన అహం, అహంకారం, స్వయం సమృద్ధి, స్వీయ కేంద్రీకరణ మరియు అవిధేయతను దేవునికి ఇవ్వాలి, తద్వారా ఆయన మనల్ని క్షమించి, మార్చవచ్చు. మన జీవితాల్లో 'నేను' అనే స్థానంలో 'క్రీస్తు' ఉండాలి. మనము గ్రుడ్డి మచ్చలు మరియు లోపాలను కలిగి ఉంటాము, కాని విజయవంతమైన క్రైస్తవులు యేసులాగా ఉండి, ఆయనను సన్నిహితంగా తెలుసుకోవాలని లోతైన కోరిక కలిగి ఉంటారు.



కొన్ని విషయాలలో, మనము స్పాంజుల్లాగే ఉంటాము. మన చుట్టూ ఉన్న వాతావరణంలో మునిగిపోతాము. మనము ఎవరితో సమయాన్ని గడుపుతామో వారిలాగే మారుతాము. మనము దేవుని సమక్షంలో ఎంత ఎక్కువ సమయం అనుమతిస్తామో (ప్రార్థన మరియు బైబిలు అధ్యయనం ద్వారా) ఎంత ఎక్కువగా యేసు మరియు పరిశుద్ధాత్మ మన హృదయాలను మార్చుకునేందుకు అనుమతిస్తామో, అప్పుడు మనం అంత ఎక్కువగా యేసులాగే మారిపోతాము. అప్పుడు, మనము జీవితపు కష్టాలవలన మరియు పరీక్షలవలన ఒత్తిడి చేయబడ్డప్పుడు, మనము చూపే లక్షణాలు పరిశుద్ధాత్మఫలముతో నింపబడి ఉంటాము; ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము (గలతీయులకు 5:22-23). దీనికి విరుద్ధంగా, మనము లోకమును మరి వాటి భోగాలకై మనం సమయాన్ని ఎక్కువ వెచ్చిస్తే, మన స్వభావము లోకరీతిగానే మారి మనలో పరిశుద్ధాత్మ ఆరిపోవును.

పరిశుద్ధాత్మ మనకు ఎల్లవేళల సహాయపడటానికి అందుబాటులో ఉంది. కానీ ఆయన మనల్ని ఎన్నుకోవటానికి స్వేచ్ఛాచిత్తాన్ని ఇచ్చాడు మరియు మనము అడిగినట్లయితే తన నాయకత్వాన్ని అనుసరించుటకు సిద్ధంగా ఉన్నట్లయితే మనము ఆయన సహాయం పొందుతాము (గలతీయులకు 5:16-17).

ఈ ప్రార్థన యేసు మనపై ప్రభువని ప్రకటించుటకు బిగ్గరగా ప్రార్థించగలము:

**యేసును మన ప్రభువుగ అంగీకరించే ప్రార్థన**




"యేసు ప్రభువా, నా జీవితిములో నీ అవసరమెంతైనా ఉందని గ్రహించి నిన్ను నా ప్రభువుగాను, నా రక్షకుడిగాను, నా విమోచకుడిగాను అంగీకరిస్తున్నాను.

నా ఆత్మకును నా ఆరాధన అంతటికిని ప్రభువుగా,
నా మనసునకు మరి నా పైఖరికి మరియు ఆలోచనకు ప్రభువుగా
నా భావోద్వేగాలకు మరియు నా భావాలన్నిటికిని ప్రభువుగా,
నా సంకల్పం మరియు నా నిర్ణయాలన్నిటికిని ప్రభువుగా,
నా శరీరం మరియు నా శారీరక ఆరోగ్యానికి ప్రభువుగా,
నా మరణం యొక్క పద్ధతికిని మరియు సమయానికిని ప్రభువుగా,
నా లైంగికత మరియు దాని వ్యక్తీకరణకు ప్రభువుగా,
నా కుటుంబము మరియు నా సంబంధాలన్నిటికిని ప్రభువుగా,
నా పని మరియు నీకై నా పరిచర్య అంతటికి ప్రభువుగా,
నా వస్తువులు మరియు అవసరాలకు ప్రభువుగా,
నా ధనమంతటిపై ప్రభువుగా,
నా జీవితమంతటిలో నిన్ను ప్రభువుగా ఆహ్వానిస్తున్నాను.

యేసు, నేను విడుదల పొందునట్లు నాకై నీ రక్తము చిందింపబడినందుకై నీకు వందనాలు. యేసు నామములో. ఆమెన్."

"యేసు" అనే పేరు, హెబ్రీ భాషలో "యేషూవ", అంటే "యహవే రక్షకుడు" అని అర్థం. మనము "యేసు నామములో లో" ప్రార్థన చేయునప్పుడు, ఆయన రక్షించి, స్వస్థపరచి మరియు విడిపించు దేవుడు అని అంగీకరిస్తున్నాము. మనము "యేసు నామములో" ప్రార్థన చేయునప్పుడు ఆయన శక్తిని, ఆయన స్వభావాన్ని మరియు విశ్వాసాన్ని మనము ఉపయోగిస్తున్నాము. మనము ప్రార్థన చేయునప్పుడు జాగ్రత్తగా యేసు అంగీకరించు ప్రార్థనలకు మాత్రమే యేసు పేరును జత చేయవలెను.

# పశ్చాత్తాపం



*"దేవునిరాజ్యము సమీపించి యున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడి." (మార్కు 1:15 లోని యేసు మాటలు)*

ఇది యేసు తన పరిచర్య ప్రారంభంలో ప్రకటించిన ముఖ్య సందేశం మరియు విజయవంతమైన క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి ప్రాముఖ్యం.

'పశ్చాత్తాపం మరియు దేవుని వైపు తిరిగే' సందేశము బాప్తిసమిచ్చు యోహాను యొక్క పరిచర్యలో ముఖ్య సందేశం అయినప్పటికీ, అది యేసు బోధన యొక్క ముఖ్యమైన సందేశం అని కూడా చెప్పవచ్చు. వాస్తవానికి, పశ్చాత్తాపం మనకు ఎంతో అవసరమై ఉన్నది మరియు దీని విషయమై యేసు భూమ్మీద తన పరిచర్య అంతటిలో మాట్లాడినట్లు చూస్తాము (మత్తయి 4:17; మార్కు 1:15; లూకా 15:1-32, 24:47), మరియు ఆయన పరలోకానికి ఆరోహణమైన తర్వాత కూడా (ప్రకటన 2:5, 2:22, 3:3). ఈ లేఖనాలలో చాలామట్టుకు, విశ్వాసులతో వారి పశ్చాత్తాపం గురించి మాటలాడుతున్నారు.

అపొస్తలుడైన పౌలు, తన ప్రకటన మరియు బోధన పరిచర్యలో, మనము పశ్చాత్తాప పడుటను గూర్చి నొక్కిచెప్పాడు. అపోస్తలుల కార్యములు 26:20 మరియు 2 కొరింతీయులకు 7:8-10. రోమీయులకు 2:4 లో దేవుని దయ మన పాపము నుండి తిరుగుటకొరకే అని చెప్పాడు, అంటే పశ్చాత్తాపం. అపొస్తలుడైనా పేతురు కూడా మనలో ప్రతి ఒక్కరిని పశ్చాత్తాపించాలని దేవుడు కోరుతున్నట్లు తెలియ జేయుచున్నాడు. (అపోస్తలుల కార్యములు 2:38; 2 పేతురు 3:9).

పశ్చాత్తాపం గూర్చి తరచుగా తప్పుగా అర్థముచేసుకుంటారు. పశ్చాత్తాపం గురించి మాట్లడటం అంటే మన గత పాపముల గురించి ఆలోచిస్తూ వుండటం అని కొందరు అనుకుంటారు. అయితే మనం నిజముగా పశ్చాత్తాప పడిన వెంటనే మనం చేసిన పాపపు జ్ఞాపకాలు మరియు దాని గురించిన అపరాధ భావము

మనలోనుండి తొలగిపోతాయి. పశ్చాత్తాపం దేవుడిచ్చిన బహుమతి, అది ఒక దీవెన. పశ్చాత్తాపం ఫలితంగా శాశ్వత జీవితంలో, క్షమ, ఆనందం మరియు స్వేచ్ఛ మరియు దేవునితో మనకు సంబంధాలు తెస్తుంది. ఇది ఆయన కృప.

## పశ్చాత్తాప పడుట

పశ్చాత్తాపం అంటే మన పాపం విడిచిపెట్టి, దేవుని వైపు తిరగాలనే నిర్ణయము. అనగా మన దుర్మార్గాలను మరియు తప్పుడు ఆలోచనల్ని విడిచి, దేవుని దగ్గరికి చేరుకొనుటయే. ఇది ఒక నిర్ణయం. మనం పశ్చాత్తాప పడడానికి నిర్ణయం తీసికొననట్లైతే - మనము పశ్చాత్తాప పడకూడదని నిర్ణయం తీసుకున్నట్లే! పశ్చాతాపం అనగా తీవ్ర వేదన కాదు మరియు క్షమించుమని కోరుట కూడా కాదు. ఏదైనా ఒక పని చేయుట తప్పు అని మన మనసాక్షి మనలను గద్దించినప్పుడు దానిని చేయకుండా మానుకొనుటయే. మన హృదయములో వేదనపడవచ్చూ కానీ మన నేరాన్ని దేవునియెదుట ఒప్పుకొని ఆయనను క్షమించమని కోరవలెను. మనము పాపము చేయునప్పుడు దేవునికి దుఃఖం కలిగిస్తాము అని మనము గ్రహింపవలెను. ఇట్టి పనులను చేయకుండునట్లు మన మనసు మార్చుకోవాలి కాబట్టి దీనికోసం మనకు దేవుని సహాయం అవసరం.

**సాక్ష్యం**

**యేసుతో నా మొదటి నిజమైన అనుభవము**

"నేను రక్షణ నిశ్చయత లేని ఒక యవ్వనస్తుని, కానీ 'విశ్వాసం ద్వారా' దానిని పొందుకొనుటకు ప్రయత్ని-స్తున్నాను. నన్ను ఏ విషయాలైతే ఇబ్బంది పెట్టాయో వాటి నిమిత్తమై పశ్చాత్తాప పడిన వెంటనే, నాకు సమాధానం కలిగింది. దేవుడు ఈ మాటలను నాతో మాట్లాడాడు, ' నేను నిన్ను ఎన్నడూ విడువను మరియు ఎడబాయను.'"

ప్రతి క్రైస్తవుడు తమ జీవితాల్లో తప్పక కనీసం ఒక్కసారైనా పశ్చాత్తాపం చెందాలి కానీ విజయవంతంగా జీవించడానికై, మనము తరచుగా పశ్చాత్తాప పడాలి. ఏ పాపానైతే ఒప్పుకొని పశ్చాత్తాప పడలేదో అవి ప్రజలను అణచివేయుటకు అపవాదికి ఆధారం అవుతాయి (ఎఫెసీయులకు 4:26-27).

దేవుడు మనలోని అన్ని లోపాలను చూడగలడు: మరియు ఆయన దృష్టికి కనబడని సృష్ఠము ఏదియు లేదు. మనమెవనికిలెక్క అప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది. (హెబ్రీయులు 4:13). మనము చేసినదంతా దేవునికి తెలియును - మన రహస్య పాపాలు కూడా. కీర్తనలు 90:8 లో కీర్తనకారుడు దేవునితో ఈవిదంగా అంటాడు "మా దోషములను నీవు నీ యెదుట నుంచుకొని యున్నావు నీ ముఖకాంతిలో మా రహస్యపాపములు కనబడు చున్నవి." దేవుడు తన పుస్తకము తెరిచి ఉంచి, మనము మన పాపముల నిమిత్తమై పశ్చాత్తాపపడి ఆయనను ఎప్పుడు క్షమించమని అడుగుతామా అని ఎదురుచూస్తున్నట్టు ఉన్నది. మనము అట్లు చేసినట్లయితే, ఆయన తన కలము తీసికొని యేసు రక్తంలో ముంచి మన పాపమును పుస్తకములోనుండి తుడిచి వేయును.

'చాలామంది క్రైస్తవులు దేవుని రాజ్యంలోకి ప్రవేశించడానికి తగినంత పశ్చాత్తాపపడ్డారు, కానీ వారి జీవితాలలో దేవుని రాజ్యం యొక్క శక్తిని అనుభవించడానికి తగినంత పశ్చాత్తాప పడలేదు'

(బిల్ జాన్సన్, బెతేల్ చర్చి, రెడ్డింగ్, కాలిఫోర్నియా, అమెరికా)

*“తన అతిక్రమములకు పరిహారమునొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు. యెహోవాచేత నిర్దోషి అని యెంచబడినవాడు ఆత్మలో కపటములేనివాడు ధన్యుడు. ఏలా గనగా తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు. ప్రభువు చేత నిర్దోషియని ఎంచబడినవాడు ధన్యుడు." (కీర్తన 32:1-2; రోమీయులు 4:7-8)*

*"నేను వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను." (హెబ్రీయులకు 10:17)*

*"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును." (1 యోహాను 1:9)*

ఈ లేఖనమునుండి అనగా 1 యోహాను 1:9 లో, మనకు అర్ధమవునదేమనగా ఆయనతో ఒప్పుకున్న పాపాలను క్షమించునని దేవుడు వాగ్దానం చేసాడు.

## నమ్ముట

మనము పశ్చాత్తాప పడడానికి ముందు యేసు ఎవరో మరియు ఆయన మనకోసం ఏమి చేసాడో దానిని నమ్మాలి.

సువార్త యొక్క ఈ మూడు వాస్తవాలు మనము నమ్మాలి అని యేసు కోరుతున్నాడు:

1. యేసు దేవుని కుమారుడు, అభిషిక్తుడైన క్రీస్తు లేదా "మెస్సీయ" అని
2. యేసు మన పాపాల కొరకు మరణించాడని
3. యేసు మూడవ రోజున మృతులలో నుండి లేచాడని.

ఈ వాస్తవాలు బైబిల్లోని అనేక చోట్ల కనిపిస్తాయి కానీ 1 కొరింథీయులకు 15:1-6 లో జాబితా చేయబడ్డాయి. ఈ వాస్తవాలకు అదనంగా, పునరుత్థానుడైన యేసు 500 మంది కన్నా ఎక్కువమంది సాక్షులు ఆయనను చూసారని మరియు యేసు క్రీస్తుకు చెందిన వారందరు ఆయన తిరిగి వచ్చునప్పుడు వారును పునరుత్థానులు అవుతారు. మనము ఈ వాస్తవాలను నమ్మినట్లైతే, మనకు విశ్వాసం ఉన్నట్లు! యేసు మన పాపాల నిమిత్తము చనిపోయాడు కాబట్టి, మనము మన విశ్వాసాన్ని యేసునందుంచి ఆయన మాత్రమే మన నిర్దిష్టమైన పాపములను తీసివేయగలడని ప్రకటిస్తున్నాము. ఈవిదంగా చేసి మన పాపములను గుర్తిస్తూ, వాటిని ఒప్పుకొని, యేసును క్షమించమని అడిగి, తన పోలికలో మనల్ని మార్చుకోమని అడుగుతాము.

# మన పాపాన్ని గుర్తించుట

పశ్చాత్తాపానికి మొదటి మెట్టు మన పాపాన్ని గుర్తించుట. పాపము చేయుట అనగా మనము దేవుడు నిర్ణయించిన స్థానానికి చేరుకోలేము. మన ఆలోచనలు, మాటలు, క్రియలు యేసునకు అనుగుణంగా లేవు అని గ్రహించిన ప్రతిసారి మనము పశ్చాత్తాపపడాలి. తరచూ సాంప్రదాయ కట్టుబాట్లు బైబిలు పాపమని చెప్పేవాటితో విభేదిస్తాయి. అనుబంధంలో నూతన నిబంధన నుండి పశ్చాత్తాప జాబితాలు మరియు పాత మరియు క్రొత్త నిబంధనల నుండి విషయ ఆధారిత సూచనలు ఉన్నాయి. నిర్గమాకాండము 20 మరియు పశ్చాత్తాపం జాబితాలుగల లేఖనాలను చూసినట్లయితే, మీరు మీ పాపభరితమైన వైఖరులు మరియు ప్రవర్తనలను చూపించమని దేవుణ్ణి అడుగగలరు.

> వివేచన కొరకు సులువైన శాసనం: ఇది ఉద్భవించింది వెలుగు రాజ్యంలోన లేక చీకటి రాజ్యంలోన?
>
> (విక్టర్ డి'మోంటే, అడోనై)

మనలో చాలా మంది దేవునికంటే ముందు ఇతర విషయాలు ఉంచుతారు (1 యోహాను 5:21). మనము ఇతర దేవుళ్ళను ఆరాధించిఉండవచ్చు. మనము ఒక కుటుంబ సభ్యున్నో, ఒక క్రీడాకారున్నో లేదా మన సంఘ కాపరినో యేసు కంటే ఎక్కువగా ఆరాధించిఉండవచ్చు. మనము యేసు కంటే ఎక్కువ డబ్బు లేదా ఆస్తులను ఇష్టపడిఉండవచ్చు. మన హృదయాల్లో ఎవరినైని మోహించి ఉండవచ్చు లేదా అశ్లీలతను చూసిఉండవచ్చు. శాంతి, స్వస్థత, బాగుపడటం లాంటి వాటిని యేసును అడగటానికి బదులుగా చీకటి రాజ్యం నుండి శక్తిని కలిగి ఉన్న భౌతికమైన కసరత్తులు లేదా రోగము మాన్పె విధానాలను ఉపయోగించిఉండవచ్చు. మనల్ని బాధపెట్టినవారిని మనము క్షమించకపోవచ్చు లేదా మన నోటి ద్వారా లేదా మన హృదయాలలో ఇతరులకు తీర్పు తీరుస్తూ, విమర్శిస్తూ ఉండవచ్చు. మనము మన కుటుంబ సభ్యులతో చాలా కోపంగా ఉండిఉండవచ్చు. భార్యను లేదా భర్తను లేదా పిల్లలను కొట్టిఉండవచ్చు. మనము ఇతరులగూర్చి సాడీలు చెప్పి ఉండవచ్చు!

దేవుడు మనలను చేయమని అడగని "మంచి" పనులను చేయుట కుడా పాపమే (పరిశుద్ధ గ్రంధము దీనిని హెబ్రీయులకు 6:1 లో, "చెడ్డ పనులు" (లేదా "నిర్జీవక్రియలు") అని పిలుస్తుంది. ప్రతి పాపం, పాపం అని గుర్తుంచుకోండి. శుభవార్త ఏమనగ ఏ పాపమును చాలా చెడ్డది కాదు, తరచుగా చేసినప్పటికిని, మన పాపాలను అంగీకరించి క్షమించమని అడిగినప్పుడు దేవుడు మనలను తిరస్కరించడు.

*"మనుష్యుని లోపలినుండి బయలు వెళ్లునది మనుష్యుని అపవిత్రపరచును. లోపలినుండి, అనగా మనుష్యుల హృదయములోనుండి దురాలోచనలును జారత్వములును దొంగతనములును. నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలువెళ్లి, మనుష్యుని అపవిత్ర పరచునని ఆయన చెప్పెను." (మార్కు 7:20-23* లో యేసు మాటలు*)*

*"శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియులేదు." (గలతీయులు 5:19-23)*

[మనం దేవుని దగ్గరికి రావాలని ఆశ కలిగివుండి కూడా, దానికి కట్టుబడి ఉండకపోవడం క్షమించరాని పాపం (మత్తయి 12:32; 1 యోహాను 5:16).]

దేవుడు మన పాపమును ద్వేషిస్తాడు మరి మనము కూడా దానిని ద్వేషించాలని కోరుకుంటున్నాడు. మనము మన పాపమును గుర్తించి పాపపు పైఖరులు

మరియు ప్రవర్తనలను అసహ్యించుకొన్నప్పుడు మాత్రమే మనము వాటిని చేయటం మానివేస్తాము.

*నీవు చేసిన పనులు ఏవైతే దేవుని బాధపెట్టినవో / బాధిస్తున్నాయో ఆ పనులను ఇప్పుడే చూపించమని ఆయనను అడుగవచ్చు; ఆ పాపాలే మిమ్ములను అతని నుండి వేరుచేయును.*

*"దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసి కొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపింపుము." (కీర్తన 139:23-24)*

**సాక్ష్యం**
**యేసు నా వివాహాన్ని క్షణంలో స్వస్థపరిచాడు**

"నేను విశ్వాసినాయిన్నప్పటికిని ప్రభువులో తిరిగి జన్మించని ఒక వ్యక్తిని వివాహము చేసికొన్నాను. మా వివాహంలో చాలా సంవత్సరాలు కష్టపడ్డాము. అవిశ్వాసిని వివాహము చేసుకున్నందుకు చివరికి పశ్చాత్తాపపడ్డాను. దేవుడు నా భర్తలో పని చేసి తన పాపము నిమ్మిత్తము అతనిని ఒప్పించాడు. అతను పశ్చాత్తాపపడి అద్భుతరీతిగా తిరిగి జన్మించాడు. తక్షణమే, దేవుడు మా వివాహాన్ని పూర్తిగా నయం చేసాడు."


ఈ ప్రార్థన సహాయపడగలదు:



"పరలోకపు తండ్రి, నాలోనుంచి నీవు తీసివేయాలనుకున్న, నేను చేసిన ప్రత్యేకమైన పాపాలను దయచేసి నాకు చూపించు. యేసు నామమున ప్రార్థిస్తున్నాను. ఆమెన్."

[ప్రార్థన అనంతరము దేవుని నుండి వచ్చే ఆలోచనలు, భావాలూ లేదా అభిప్రాయాల కొరకు వేచి ఉండండి]

# మన పాపమును ఒప్పుక్కోవడం



పాపపు వైఖరి లేదా ప్రవర్తనను గుర్తించిన తరువాత, మనము నిర్దిష్ట పాపమును ఒప్పుకొని దాని నుండి తిరుగుటకు నిర్ణయించుకోవాలి. మనకు జ్ఞాపకము వస్తూ ఉన్న పాపాలు ఉంటే, వాటి గురించి పశ్చాత్తాప పడి, వాటి నుండి తొలగి మరియు ప్రత్యేకముగా ఉండుట కొరకు దేవుని సహాయము అడుగుతూ ఉండాలి. మన పాపములు ఒప్పుకొనినప్పుడు, మనము ప్రత్యేకముగా మరియు వివరణాత్మకంగా ఉండుట ప్రాముఖ్యమైనది.

ప్రజల యొక్క నిర్దిష్ట పాపాలను వివరించే అనేక సంఘటనల గురించి బైబిలు చెబుతుంది, ఉదాహరణకు రాజైన దావీదు - వ్యభిచారం, మోసం మరియు సామూహిక హత్యల ద్వారా దేవునికి వ్యతిరేకంగా పాపం చేయుట (2 సమూయేలు 11 మరియు 12). దేవుడు సరిగ్గా దావీదు ఏమీ తప్పులు చేసినాడో నాతానుతో చెప్పాడు (2 సమూయేలు 12:9-10). దేవునికి సరిగ్గా మనము ఏమి పాపాలు చేసామో తెలియును. దేవుని యొద్దనుండి ఏదియు దాచబడదు, మన హృదయాలు, మన మనస్సులు ఆయనకు తెలుసు, మనము ఏమి చేస్తున్నామో ఏమి ఆలోచిస్తున్నామో అయన చూస్తున్నాడు. మనగూర్చి సమస్తాన్ని ఎరిగిన పవిత్ర దేవుని ముందు మనము పూర్తిగా నిజాయితీగా ఉండాలి మరియు మన స్వంత పాపాలకు బాధ్యత వహించాలని ఆయన కోరుకుంటున్నాడు. (ప్రకటన 2:23).

మన పాపము మనము ఒప్పుకొన్నప్పుడు, మనము పాపము చేశామని దేవుని ఎదుట అంగీకరిస్తూ మరియు బహిరంగంగా ఒప్పుకుంటున్నాము. మనము ఏ పాపము (లు) ఆయనయెదుట ఒప్పుకుంటున్నామో వాస్తవానికి వాటి గురించి స్పష్టంగా మరియు నిర్దిష్టంగా ఉండాలి. బిగ్గరగా ఒప్పుకోవడం ప్రభావ వంతంగా ఉంటుంది, లేకుంటే అది ధ్యానం అవుతుంది. బైబిల్ లో ఎక్కడా చెప్పబడలేదు ఒప్పుకోలు నిశ్శబ్దంగా జరుగాలని. మనము మన నోటితో ఒప్పుకుంటాము:


"యేసు ప్రభువు అని నీ నోటితో ఒప్పుకొంటే..." (రోమీయులు 10:9-10). బిగ్గరగా ఒప్పుకోవడం ద్వారా దైవిక శక్తి విడుదల అవుతుంది.

దేవుడు మనము ఆయన ఎదుట ఒప్పుకోనని పాపాలను క్షమిస్తానని వాగ్దానం చేయడు. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును." (1 యోహాను 1:9 ప్రాముఖ్యత జతచేయబడింది, మరియు సామెతలు 28:13)

*"గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము." (హెబ్రీ. 4:16)*

## మనల్ని క్షమించి మార్చుకొమ్మని దేవుణ్ణి కోరుట

మన పాపాలను ఒప్పుకొనిన తరువాత మనల్ని క్షమించమని దేవుణ్ణి అడగవచ్చు.



మనలను మరియు మన క్రియల ద్వారా అపవిత్రం చేసిన వారిని (1 యోహాను 1:9) పరిశుద్ధపరచమని మనం దేవుణ్ణి అడగవచ్చు. మరియు వాటికి ప్రత్యామ్నాయ చర్యగా సరియినవాటిని ఏవిధముగా చేయాలో పరిగణలోకి తీసుకోవాలి. మనల్ని గాయపరచిన వారిని క్షమించాలి లేదా వారిని క్షమించుటకు సహాయము చేయమని దేవుణ్ణి అడగాలి. మనలో మార్పు కలగాలని మరియు యేసులాగ మారాలని కోరుకొంటూ దేవుని సహాయము కోరుకుందాము. యేసును మన హృదయములోనికి ఆహ్వానించి తన పరిశుద్ధాత్మతో మనల్ని పూర్తిగా నింపమని అడగాలి .

**మీరు పాపం చేసినట్లు తెలిస్తే ప్రార్థన మార్గనిర్దేశం (ప్రార్థన గైడ్):**

- మీరు తప్పు చేసినవాటిని ఒప్పుకోండి (చాలా నిర్దిష్టంగా ఉండండి)
- యదార్థంగా మిమ్మును క్షమించమని, మిమ్మల్ని మరియు ఇతర వ్యక్తి (లు) ను శుద్ధి చేయుమని మరియు మీరు మారులాగున సహాయము చేయుమని దేవుణ్ణి అడగండి
- విషయాలు సరిగ్గా ఎలా ఉంచుకోవాలో మీకు చూపమని దేవుణ్ణి అడగండి
- నీ హృదయములోనికి (తిరిగి) రమ్మని యేసును ఆహ్వానించి మరియు పరిశుదాత్మతో పూర్తిగా నింపుమని అడగండి.

ఇది దేవునికి దగ్గరవ్వటానికి సహాయపడు మాదిరికరమైన ఒక పశ్చాత్తాప ప్రార్థన. మీరు ప్రార్థన చేసినప్పుడు మీ సొంత పదాలు ఉపయోగించినట్లైతే బాగుండును ఎందుకంటే మీ ప్రార్థన మీ హృదయం నుండి వస్తుంది కాబట్టి.

**పశ్చాత్తాప ప్రార్థన**



"పరమందున్న మా తండ్రి, నేను తప్పు చేసినట్లు ఒప్పుకుంటున్నాను. నేను ... (ఇప్పుడు మీ నిర్దిష్ట పాపాలను, గట్టిగా, దేవుని ఎదుట ఒప్పుకొనండి. మీరు ప్రతి సంఘటనను ఆయనకు వివరిస్తూ, యదార్థంగా, వివరంగా ఉండండి). నేను దీనిని పాపముగా తలంచాను. నాది పొరపాటు. నేను ఈ పాపానికి దూరంగా ఉండటానికి మరియు మీ వైపుకు తిరగడానికి నిర్ణయించుకున్నాను.

"దయచేసి నన్ను క్షమించి యేసు యొక్క రక్తములో శుద్ధి చేయండి. నేను మారాలనుకుంటున్నాను, దయచేసి నన్ను మార్చి నాకు నూతన హృదయం ఇవ్వండి. దయచేసి నేను చేసిన పాపపు పరిణామాలను నాపైగాని లేక వేరే ఎవరిపై కూడా ఎటువంటి ప్రభావం చూపకుండా ఆపండి. ప్రభువైన యేసు, దయచేసి నా హృదయములోనికి తిరిగి వచ్చి, నీ పరిశుద్ధాత్మతో నన్ను పూర్తిగా నింపండి."నేను గాయపరిచిన వారిని ఆశీర్వదిస్తున్నాను. దయచేసి వారిని ఆశీర్వదించండి తండ్రి. విషయాలు సరిగా ఎలా ఉంచాలో నాకు చూపు. దయచేసి శోధనలోనుండి దూరంచేసి చెడు నుండి నన్ను రక్షించుము. ధన్యవాదాలు. యేసు నామమున మీకు వందనాలు. ఆమెన్."

పశ్చాత్తాప ప్రార్థనను ప్రార్థించిన తరువాత, ఈ క్రింది లేఖనాన్ని ప్రార్థనగా ప్రకటించినట్లైతే సహాయపడుతుంది.



**దేవుని క్షమాపణకు హామీ**

బిగ్గరగా చెప్పండి (1 యోహాను 1:8-10 నుండి).

"నా పాపమును నేను ఒప్పుకొనినయెడల నీవు నమ్మదగినవాడవు, నీతిమంతుడవు గనుక నా పాపమును క్షమించి, సమస్త దుర్నీతి నుండి నన్ను పవిత్రునిగా చేస్తానన్న నీ వాక్యముకై వందనములు. మీ వాక్యమునుబట్టి నేను క్షమించబడ్డాను! మీ క్షమాపణకై వందనములు. యేసు నామమున ప్రార్థిస్తున్నాను.ఆమెన్ "

మనలను క్షమించుటతో, దేవుడు మన హృదయాల నుండి ఆ పాపాన్ని తొలగిస్తాడు. దీని తరువాత యేసు మరియు పరిశుద్ధాత్మ నింపుదల కొరకు మన హృదయములో ఎక్కువ స్థానము ఉంటుంది.మనము ఆయనను ఆహ్వానించినపుడు మాత్రమే యేసు తన ఆత్మతో నింపుతారు. అది ఎలాగంటే మన హృదయపు తలుపు లోపలి భాగములో గొళ్ళెము ఉన్నట్టు. కాబట్టి మన హృదయపు తలుపు తెరిచేది మనము మాత్రమే. మనము ఎంత ఎక్కువగా యేసును మరియు పరిశుద్ధాత్మను మన హృదయాలలో ఆహ్వానిస్తామో, ఆయన అంతగా మనలో ఉంటాడు (కొలొస్సయులు 1:27), మనం ఆయన వలె తయారవుతాము మరియు ఆత్మ ఫలము అంతగా మన జీవితాలలో ఉత్పన్నం అవుతుంది (గలతీయులు 5:22). ఇది 'ఆధ్యాత్మిక శ్వాస' లాగా ఉంటుంది. మన హృదయము పాపము మరియు స్వంతము నుండి కాళీ చేయబడినందున, క్రీస్తు యేసు, పరిశుద్ధాత్మ మరియు దేవుని ప్రేమతో మనల్ని పూర్తిగా నింపుమని అడగవచ్చు.

గుర్తుంచుకోండి మన స్వశక్తితో మనము మారము - మారలేము కూడా! మనము దేవుని ఆహ్వానిస్తున్నప్పుడు ఆయన మనలను మార్చేస్తాడు.

**సాక్ష్యం**

**పశ్చాత్తాపపడిన తరువాత యేసు ద్వారా స్వస్థత**

"నడుము నొప్పితో ఉన్న ఒక మనిషి కోసం నేను ప్రార్థిస్తూ ఉంటిని. నేను అతని వెన్నునొప్పి నయం కావలెనని ఆదేశించాను మరియు ప్రతి ఎముక సమలేఖనం చేయబడి నొప్పి పోవాలని ఆజ్ఞాపించాను. కొన్ని నిమిషాల్లో అతని వెన్ను నొప్పి దాదాపుగా పోయింది కానీ అతని భుజంలో ఇంకా కొంత బాధ ఉండింది. నేను అతని భుజంపై నా ప్రార్థనలను కేంద్రీకరించి, దానిని నయం చేయటానికి మరియు నొప్పి పోవటానికి ఆదేశించాను. నేను ఆ వ్యక్తిని అడిగాను, 'ఎవరైనా నిన్ను గాయపరిచినారా, వారిని నీవు క్షమించ వలసి ఉన్నదా?' "లేదు" అని అన్నాడు, "కానీ అది పాపం కావచ్చు." "ఏ పాపం?" అని అడిగాను. ఆ వ్యక్తి బహిరంగంగా కొన్ని నిర్దిష్ట పాపాలు ఒప్పుకున్నాడు (ఒక వ్యభిచారం). తాను పశ్చాత్తాపడడానికి నేను సహాయం చేయగలిగాను, తనను క్షమించి తన హృదయంలోకి యేసును ఆహ్వానించమన్నాను. తను అలా చేసిన వెంటనే అతని లోపల నెమ్మది కలిగి అతని భుజంములో స్వస్థత కలిగింది."

## *ఒకరితో ఒకరు ప్రార్థించుట*

పశ్చాత్తాప ప్రార్థన గతంలో ప్రార్థించబడినా, ఇంకా పాపం మీద విజయం సాధించకపోతే, బహుశా పాపానికి మూల కారణం లేదా 'మూలం' బయటపడలేదు.

అందుచేత నిజంగా పశ్చాత్తాపం చెంద లేదేమో. సమస్య నిమిత్తము మళ్ళీ ప్రార్థన చేయాలి, కానీ ఈ సారి నమ్మదగిన తోటి క్రైస్తవునితో కలసి చేయాల్సి ఉంటుంది అప్పుడు వారు పాపానికి మూలకారణం వెలికి తీయడానికి సహాయపడతారు. ఆ వ్యక్తి అప్పుడు పాపము నిమిత్తము పశ్చాత్తాప పడి (లేదా వారు ఎవరినైనా గాయపర్చిన యెడల వారిని క్షమించగలరు). అప్పుడు 'ప్రార్థన పరిచారకుడు' ప్రార్థనలో ఏకీభవించి మరియు దేవుడు చేసినదానికి సాక్షిగా ఉండగలడు (మత్తయి 18:19-20) మరియు వారు క్షమింపబడినట్లు ఆ వ్యక్తికి హామీ ఇవ్వగలరు.


సాధారణంగా వారు క్షమింపబడ్డారని తెలిసి వారి హృదయాలలో స్వేచ్ఛ మరియు తేలికైనా అనుభూతి చెందుతారు.

ఒకరికి పరిచర్య చేసేటప్పుడు దేవుడు వారి పాపము గుర్తుచేయనని వాగ్దానము చేసాడని వారికి గుర్తుచేయుట మంచిది. *"...నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను"* (యిర్మీయా 31:34; హెబ్రీయులకు 8:12, హెబ్రీయులకు 10:17). మనం నిజంగా పశ్చాత్తాప పడినప్పుడు, ఈ పాత పాపాలు ఇక మన మనసులకు రావు మరియు మనపై నేరారోపణ చేయవు. మనం క్షమించబడ్డామని మనకు తెలుస్తుంది (కొలొస్సయులు 1:21-23; 1 యోహాను 1:8-10; 1 యోహాను 5:15).

## మన పశ్చాత్తాపాన్ని ప్రదర్శించడం

పాపాన్ని ఒప్పుకొని, పశ్చాత్తాప పడిన తర్వాత, దానిని ప్రదర్శిస్తూ ఉండాల్సిన అవసరం ఉంది. అంటే మనము *"మన పాపముల విషయములో పశ్చాత్తాపపడి దేవుని వైపుకు తిరిగినట్లు మనం జీవించే విధానం ద్వారా నిరూపించాలి."* (మత్తయి 3:8). అంటే మనం మరల శోధనకు గురైన ప్రతిసారి పాపానికి దూరంగా ఉండాలి మనం పాపమునకు లోబడకుండునట్లు తీర్మానించుకుని ఆ విదంగా జీవించడానికి సహాయం చేయమని దేవుణ్ణి అడగాలి. అది పాపపు ఆలోచన, మాట లేదా చర్య కావచ్చు. అది మనపైకి వచ్చినప్పుడు మనం పశ్చాత్తాపం చెందాలి, దాని నుండి మలుపు తిరిగి యేసు వైపు తిరగాలి. మన స్వంత శక్తి ద్వారా దీనిని మనము చేయలేము కానీ మనము పాపము నుండి మరలిపోవటానికి సహాయం చేయమని యేసును అడగాలి. గుర్తుంచుకోండి దేవుని వాగ్దానాలు *"అవునన్నట్టుగానే యున్నవి"* (2 కొరింథీయులకు 1:20) మరియు మనము ఎన్ని సార్లు పాపం చేసినప్పటికిని పశ్చాత్తాప హృదయంతో ఆయనవైపునకు మళ్లినప్పుడు ఆయన ఎల్లప్పుడూ మన్నిస్తాడు.

# పునర్నిర్మాణం (తప్పుకు పరిహారం)



ఒక పాపం చేయునప్పుడు దాని వెనుక ఎల్లప్పుడూ కొన్ని పరిణామాలు ఉంటాయి. ఉదాహరణకు, మనం ఎవరినైనా బాధపెట్టిఉండవచ్చు మరియు మనల్ని క్షమించినప్పటికీ, వారు ఇంకా చాలా బాధ పడుతూ ఉండవచ్చు, కొన్నిసార్లు మనము చేసిన పనులకు నష్ట పరిహారము చెల్లించుకోవాలని దేవుడు కోరుతున్నాడు (సంఖ్యాకాండము 5:6-8). మనము ఒక వేళ దొంగిలించినట్లయితే, దొంగిలించిన వ్యక్తితో మనం ఒప్పుకొని, రుణాన్ని చెల్లించాల్సిన అవసరం ఉంది, బహుశా వడ్డీతో (ఉదా. లూకా 19:8 లో జక్కయ్య). మనం ఇతరులపట్ల కనికరంలేకుండా ఉండినట్లైతే, ఇప్పటినుండి వారికిపట్ల కనికరము కలిగి ఉండాలి.

మన పాపము వారితో ఒప్పుకోవాలి, వారి క్షమాపణ కోరండి మరియు వారితో సమాధానముగా ఉండడానికి ప్రయత్నించండి.

మనము దేశ చట్టానికి వ్యతిరేకంగా పాపము చేసి నట్లయితే ప్రార్థించి దాని ప్రక్రియను దేవునికి అప్పగించుకుందాం. ఆ తరువాత తగిన న్యాయాధిపతుల యొద్దకు వెళ్లి, మన చర్యలు వారితో ఒప్పుకొని మరియు చట్టము దాని చర్యను తీసుకోనిద్దాం (రోమా 13:1-7).

**సాక్ష్యం**

నా ఆర్థిక పాపముతో యేసు వ్యవహరించిన విధానము

"నా యజమానికి విరోదంగా ఆర్థికంగా చేసిన పాపాము విషయమై పశ్చాత్తాప పడ్డాను, కానీ దానికి నష్టపరిహారం చెల్లించలేదు. ఇట్టి నేరాలు చేసిన కొందరు రాజకీయ నేతలకు జైలు శిక్ష పడినప్పుడు నేను తప్పు చేశానని నా మనసు నాపై నేరారోపణ చేసింది. నా భర్తతో కలసి ఈ డబ్బు తిరిగి చెల్లించ వలెను అని ప్రార్థిస్తున్న సమయాన (జక్కయ్య లాగున), నా భర్తతో ప్రభువు ఈ విదంగా మాట్లాడాడు: "నీవు అచ్చియున్న దాన్ని తిరిగి చెల్లించు." మేము దీని అర్థం ఏమిటో తెలియక సందిగ్దములో పడ్డాము, కానీ తరువాత నేను గ్రహించాను యేసు అక్షరాలా నా పాపం స్వయంగా తనపై తీసుకున్నాడు. అతను డబ్బు తిరిగి చెల్లించడం ద్వారా అతని తరఫున పునఃప్రారంభం చేయమని నన్ను అడుగుతున్నాడు. నేను చేసిన తప్పును ఒప్పుకొంటూ, క్షమాపణ అడగుతూ నా యజమానికి ఒక ఉత్తరాన్ని వ్రాశాను, దానితో నేను దొంగిలించిన దానికి సంబంధించిన డబ్బు మరియు వడ్డీ కూడా జత చేసాను. వారు కొద్దిగా ఆలస్యమైనప్పటికిని, 'నిజాయితీగా ఉన్నందుకు ధన్యవాదాలు' అని వ్రాసారు."

# క్షమాపణ

*"మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు." (మత్తయి 6:14-15)*

దేవుడు మనకు క్షమాపణ అను తన కృపావరమును తనతో మన హృదయాలను సరిచేయడానికి అందిస్తున్నాడు. (రోమీయులు 5:15-16). సువార్త క్షమాభిక్ష సందేశం. క్షమాపణ మరియు దయ దేవుని గుణాలలో ఒక భాగం. మన పాపములను దేవుని ఎదుట ఒప్పుకున్నట్లైతే, ఆయన మనల్ని క్షమించి మన పాపము నుండి శుద్ధి చేస్తాడు (1 యోహాను 1:8-10). ఇది అర్హులముకాని మనలను ఒక క్రొత్త, ఒక ఉన్నత స్థాయికి తీసుకువెళ్తుంది; దేవునితో సరిఅయిన ఒక స్థలానికి - 'కృప' స్థాయికి[3].

**సాక్ష్యం**

**నా హృదయములోనుండి క్షమించడానికి యేసు నాకు సహాయం చేశాడు**

"నేను ఒక స్నేహితుడి ద్వారా మోసం చేయబడి నాకు పోలీసులచే జైలు శిక్ష విధించబడింది. నా స్నేహితుడు చేసిన ద్రోహం నేను అన్నియు పోగొట్టుకునేలా చేసినది - నా వివాహం, నా పిల్లలతో నా సంబంధం, నా ఉద్యోగం, నా కీర్తి - ప్రతిదీ. నేను నా మాజీ స్నేహితుడిని అసహ్యించుకున్నాను మరియు అతని పట్ల చాలా తీవ్రంగా ఉండినాను. నేను ఖైదీ నుండి విడుదలైన తర్వాత నేను కొందరు క్రైస్తవులను కలుసుకున్నాను, వారు అతనిని క్షమించమని చెప్పినారు. నేను ఎంతగానో ప్రయత్నించాను; అనేక సార్లు ప్రయత్నించాను. ఒక రోజు నేను యేసును క్షమించడానికి సహాయం చేయమని అడిగాను. నిమిషాల్లోనే నేను బిగ్గరగా 'అతనిని క్షమించాను' అని చెప్పగలిగాను మరియు తక్షణం నేను నా హృదయం నుండి క్షమించానని తెలుసుకున్నాను. నేను వెంటనే భిన్నంగా భావించాను. వెంటనే నా కుమార్తెని సందర్శించడం గురించి కల వచ్చింది. ఆ ప్రకారమే నేను ఆమెను సందర్శించాను మరియు అప్పటి నుండి మేము తరచుగా కలుసుకుంటున్నాము."

[3] జాన్ మరియు కరోల్ ఆర్నోట్: గ్రేస్ అండ్ ఫర్‌గివ్‌నెస్, 2009, న్యూ వైన్ మినిస్ట్రీస్. అనుమతితో.

## ఇతరులను క్షమించుట

ఈ 'కృప' స్థాయిలో ఉండడానికి, మనల్ని బాధ పెట్టినవారిని మన్నిస్తూ ఉండాలి. యేసుని సిలువ వేసిన తన హంతకులను కూడా క్షమించాడు (లూకా 23:34). యేసు తనను బాధపెట్టిన వారు ఆగే వరకు లేదా వారు క్షమించమని ఆయనను అడిగే వరకు వేచియుండలేదు. బదులుగా, వారు యింకా ఆయనను అవమానపరస్తు, చంపుతూ ఉండగానే, ఆయన వారిని క్షమించాడు. కాబట్టి మనము కూడా యేసులా ఉండాలి, ఆయన మాదిరిని అనుసరించాలి.


మనము హృదయపూర్వకంగా క్షమించనప్పుడు, మనము 'కృప' స్థాయి నుండి 'న్యాయ' స్థాయికి దిగి, అక్కడ మన పాపమునకు రావలసిన శిక్షను అనుభవిస్తాము. మనం క్షమించనట్లైతే దేవుని దయ యొక్క కొన్ని ప్రయోజనాలను కోల్పోవచ్చు. ఉదాహరణకు, ప్రార్థనలకు సమాధానం రాకపోవచ్చు (1 పేతురు 6:7) లేదా స్వస్థత నిలిచిపోవచ్చు (యాకోబు 5:16). దానికి మరింత తీవ్రమైన పరిణామాలు కలిగి ఉండవచ్చు (మత్తయి 6:15). 'న్యాయ' స్థాయి, మనము దేనికి అర్హులమొ దాని పొందుకుంటాము మరియు దేవుని క్రమశిక్షణలోకి రావచ్చు (యోహాను 3:36). దేవుడు మనల్ని హింసించేవారికి అప్పగింపవచ్చు (రాక్షసులు - మత్తయి 18:23-35 లో క్షమింపబడని దాసుని యొక్క ఉపమానం చూడండి). మనలను బాధపెట్టువారిని క్షమిస్తూ ఉన్నప్పుడు, మనం ఎల్లప్పుడూ 'దయ' స్థాయిలో జీవించవచ్చు. మనము ఇతరులపట్ల దయగలిగి ఉన్నట్లయితే మనకు కృప లభిస్తుంది ఉదాహరణకు అపొస్తలుల కార్యములు 10 లో కొర్నేలి. మనము విత్తినదానిని కోయడమే ధర్మశాస్త్రమునకు అనుకూలమైనది (లూకా 6:37-38).

**సాక్ష్యం**

**యేసు నన్ను విడిపించాడు!**

"నేను ప్రజలపై పెట్టుకున్న పగను వదులుకొని వారు నాతో మాట్లాడకున్నప్పటికిని వారిని క్షమించగలిగాను. నాకిప్పుడు ఏంటో తేలికగా ఉన్నది."

మనల్ని బాధపెట్టినవారిని క్షమించటానికి, మనము ఒక నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. మనము క్షమించడానికి దేవుడు శక్తినిస్తాడు. ఆయన శక్తి మనము పూర్తిగా క్షమించులాగున మనకు సహాయపడ్తుంది; కానీ ఇతరులను క్షమించాలని మనము కోరుకోవాలి. మనము దాని గురించి ప్రార్థన చేసిన మొట్టమొదటిసారి పూర్తిగా క్షమించలేము. తీవ్ర గాయాలను బట్టి మనము తరచుగా ఒక వ్యక్తిని చాలా సార్లు మన్నించవలసి ఉంటుంది. ఇది ఒక ప్రక్రియ, ఒక ఉల్లిపాయ పొరలు లాగినట్లుగా, ఒక సారి ఒక పొర లాగినట్లుగా, మొత్తం పోయే వరకు.



చివరకు మనము వారిని నిజంగా క్షమించామని గ్రహిస్తాము. మనము ఆ వ్యక్తి గురించి ఆలోచించిన లేదా కలిసిన మన హృదయం ఇక ఆందోళనతో పరుగులిడక మన గాయం తక్కువ బాధాకరంగా మారుతుంది. మనము తిరిగి 'కృప' స్థాయికి చేరుకున్నాము!

*"ఆ సమయమున పేతురు ఆయనయొద్దకు వచ్చి ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారులమట్టుకా? అని అడిగెను. అందుకు యేసు అతనితో ఇట్లనెను ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పుచున్నాను!" (మత్తయి 18:21-22)*

ఇది ప్రామాణికంగా దేవుడు మనకు ఇచ్చినది, ఎందుకంటే ఇది అతని ప్రామాణికము. మనము అదే పాపం ఎన్ని సార్లు చేసి, హృదయపూర్వకంగా పశ్చాత్తాప పడిన - మనము దేవుని అడిగినప్పుడు ఆయన మనల్ని క్షమిస్తాడు. అదేవిధంగా, మనకు వ్యతిరేకంగా ఎవరైనా పాపము చేసినట్లయితే మనం కూడా వారిని క్షమించవలెను, అది ఎన్ని సార్లైనా సరే.

ఎవరైనా మనల్ని బాదించినప్పుడు దానికి ప్రతిస్పందిస్తూ మనము తరచుగ పాపము చేస్తాము. ఉదాహరణకు, ఒక వ్యక్తి మనలను బాదపరచినప్పుడు

వానిమీద కోపపడి వానిని ఒక మూర్ఖుడిగా తీర్పు తీర్చివుండవచ్చు. ఇవి పాపపు ప్రతిచర్యలు మరియు వాటిని ఒప్పుకొని వాటివిషయమై మనం పశ్చాత్తాప పడవలెను. మనము ఈ గాయాలు సరియైనవిగ లేక న్యాపరమైనవిగ బావించకపోయిన వాటిని విడిచిపేయవలెను; దేవుడు మాత్రమే ఏమిచేయవలెనో నిర్ధారించుటకు సామర్థ్యంగలవాడని మనము అంగీకరించవలెను. మనం అది సరైంది కాదు! లేదా ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్నాను అని చెప్పినట్లైతే, దేవుని కృపలో జీవించుటకు బదులు మనం దేవుని న్యాయానికి లోబడి ఉండే స్థాయికి దిగిపోతాము. మనము క్షమించామనుటకు పరీక్ష ఏమిటంటే, మనము హృదయపూర్వకముగా ప్రేమతో వారిని ఆశీర్వదించడము మరియు వారు ఆశీర్వదింపబడ్డారని విని ఆనందించుటయే. యేసు *"నిన్ను శపించువారిని దీవించు"* అని చెప్పాడు (లూకా 6:28).

ఒక వ్యక్తిని పూర్తిగా క్షమించుట అనగా బాధించిన వ్యక్తిని విశ్వసించాలని లేదా వారితో ఒక సంబంధం కలిగి ఉండాలని అర్థం కాదు. తగిన సమయములో, అది జరగవచ్చు. అయితే, దేవుడు ఆయనను నమ్మాలని, ప్రజలను కాదని చెబుతాడు. కీర్తన 118:8 ఇలా చెబుతోంది: *"మనుష్యులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు."* యేసు కూడా ప్రతి ఒక్కరినీ నమ్మలేదు (యోహాను 2:24-25). అయితే మనము ప్రతి ఒక్కరినీ, మన శత్రువులను సహా, ప్రేమించాలని, ఆయన మనకు ఆజ్ఞాపించాడు (మత్తయి 5:44-46).

మనం ఎవరితోనైనా వారిని క్షమించామని చెప్పడం అది సాధారణంగా తెలివితక్కువగా ఉంటుంది: ఎవరినైనా క్షమించామని చెప్పడం, మొదట, వారు పొరపాటున ఉన్నారని, వారు ఇష్టపడరు, రెండవదిగా, మీరు ఒక అద్భుతమైన క్రైస్తవుడని చెప్పుకున్నట్లుంటుంది, వారు అదికూడా ఇష్ట పడరు! మీకు అయిష్టమైంది ఏదైనా ఇష్టంగా మారితే దాని తెలియజేయడానికి మార్గాలు ఉన్నాయి కానీ దాని తెలియచేయ అవసరము లేదు.

(ఆగ్నెస్ శాన్ఫోర్డ్,

క్రియేషన్ పైట్స్, 1977)

యేసు తరచూ క్షమాపణ గూర్చి ఆర్థిక పద్దతులను ఉపయోగిస్తూ అనగా ఋణాలు మరియు ఋణాలు రద్దు చేయబడుటను గూర్చి వివరిస్తాడు (మత్తయి 18:23-35). ఆయన సిలువపై మరణించినప్పుడు యిలా అన్నాడు "ఇది *సమాప్తమైనది!*" (యోహాను 19:30). ఆ సమయంలో ఒక అసాధారణ ఆర్థిక ఋణం పూర్తిగా చెల్లించబడిందని చెప్పుటకు వాడే ఒక పదం. వేరొక మాటలో చెప్పాలంటే, యేసు మన ఋణము (పాపములకు) పూర్తిగా **వెల** చెల్లించానని చెప్పుచున్నాడు. అతను మనకు రావలసిన శిక్షను తీసుకున్నాడు. యేసు మనకోసం చేసిన దానిని మనము నిజంగా అర్థం చేసుకున్నప్పుడు, మనకు వ్యతిరేకంగా పాపం చేసేవారిని క్షమించటం మనకు తప్పనిసరి ఎందుకు అని తెలుసుకోవటం మొదలు పెట్టవచ్చు.

కొన్నిసార్లు వారికి విరుద్ధంగా తీవ్రంగా లేదా దుఃఖకరమైన స్వభావం గల పాపాలు లేదా గాయాలు చేయబడి నట్లైతే, వారు ఆ వ్యక్తిని క్షమించరాదని ప్రజలు భావిస్తారు. ఈ గాయాలు భూమిని దొంగలించుట లేదా లైంగిక దుర్వినియోగం, అత్యాచారానికి పాల్పడడం వంటివి కావచ్చు. బాధితుడి యొక్క ప్రతిస్పందన సరళమైనప్పటికి, పరిశుద్ధ గ్రంధము స్పష్టంగా చెప్పునదేమనగా మనకు విరోదంగా ఎటువంటి ఘోరమైన బాధ కలిగిన, మనము క్షమించాలని చెపుతుంది (మత్తయి 6:14-15; ఎఫెసీయులకు 4:31-32; 1 కొరింథీయులకు 6:7).

**సాక్ష్యం**

**యేసు నా వ్యాపారాన్ని స్వస్థపరిచాడు**

"నా ఖాతాదారులు నేను చేసిన పనికి నాకు చెల్లించనందున నేను నిరాశాజనక పరిస్థితిలో ఉంటిని. ఆర్థికంగా నాకు మరియు నా కుటుంబానికి కష్టంగా ఉండేవి; తాకట్టుపెట్టుటకు మావద్ద ఏమి మిగలలేదు. పాస్టర్ నా ఖాతాదారులను క్షమించాల్సిన అవసరాన్ని నాకు చూపాడు - వారు నాకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వక పోయినప్పటికిని! ఇది కష్టం అనిపించింది, సరైందిగ అనిపియ్యలేదు. అయినా, నేను వారిని క్షమించాను. కొంతకాలం తర్వాత నాకు మంచి ఖాతాదారులతో అనుసంధానం ఏర్పడింది."

ఈ పరిస్థితుల్లో క్షమించటం సులభం కాదు; పూర్తిగా క్షమించడానికి కొంత సమయం తీసుకున్నప్పటికీ దేవుడు క్షమించడానికి మనకు సహాయం చేయగలడు. అలాగే, మనల్ని తీవ్రంగా గాయపరచిన వారితో మిత్రులుగా ఉండవలసిన అవసరం లేదు, కానీ మన హృదయాల నుండి వారిని క్షమించవలసి ఉంటుంది.

ప్రతి వ్యక్తి మీకు చేసిన అన్ని హానిలను, ప్రార్థనతో మరియు ఆలోచనాత్మకంగా వివరించడానికి ఇది సహాయపడవచ్చు, తద్వారా మీరు వారిని క్షమించుటలో ఎంత వెల చెల్లించాల్సివస్తుందో (ఉదా. డబ్బు, కీర్తి, నొప్పి...) లెక్కించవచ్చు మరియు వారిని క్షమించవచ్చు. వారు మీకు అచ్చియున్న రుణాన్ని రద్దు చేయండి.మీకు విరుద్దంగా ఎవరైనా పాపాలు చేసినట్లయితే వారిని ఇంకా మీరు క్షమించాల్సిన అవసరం ఉన్నట్లయితే వారిని మీకు చూపించమని పరిశుద్ధాత్మను ఆహ్వానించడానికి ఇప్పుడు కొంచెం సమయం గడపాలని మీరు కోరుకోవచ్చు. లేదా మిమ్మును బాధపెట్టి గాయపరిచిన వారిపట్ల మీరు స్పందించిన విదానికై మిమ్మును క్షమించమని దేవుణ్ణి అడగవలయును.

**మీరు ఎవరినైనా క్షమిస్తున్నట్లైతే యిది ప్రార్థన మార్గదర్శిని:**

- వారు మిమ్మల్ని ఎలా బాధపెట్టినారో దేవునితో చెప్పండి (చాలా నిర్దిష్టంగా ఉండండి)
- వారిని క్షమించుటకు తీర్మానించుకో (ఒక వేళా మీరు ఆలాగు చేయలేకపోవుచున్నటైతే వారిని క్షమించుటకు దేవుని సహాయము అడుగుము)
- వారు మీకు చేసిన గాయాన్ని బట్టి మీరు చేసిన తప్పుడు ఆలోచనలు లేదా చర్యలను ఒప్పుకోండి
- మిమ్ముమను గాయపరిచిన వ్యక్తిని(లు) ఆశీర్వదించు. దేవుడు కూడా అతనిని ఆశీర్వదించునట్లు ఆయనను అడుగుము
- నీ హృదయములోనికి (మరల) రమ్మని యేసును ఆహ్వానించి, పరిశుదాత్మతో పూర్తిగా నింపమని అడుగు.

మీరు సిద్ధంగా ఉన్నప్పుడు, మీరు బిగ్గరగా, ఈ విధంగా ప్రార్ధన చేయవచ్చు.



**ఇతరులను క్షమించుటకు ప్రార్థన**

"పరమందున్న ప్రియమైన తండ్రి, నాకు వ్యతిరేకంగా పాపముచేసిన వారిని నా హృదయపూర్వకంగా క్షమించటానికి సహాయం చెయ్యండి.

"వారు (మీరు క్షమించే వ్యక్తి పేరు) నాకు విరుద్ధంగా చేసిన చెడు పనులను క్షమించుటకు (మీరు క్షమిస్తున్న నిర్దిష్ట విషయాలను చెప్పండి ఉదా. **దూషణ** , నిర్లక్ష్యం, విమర్శ) ఎన్నుకుంటునాన్ను. వారు (వ్యక్తియొక్క పేరు) నాకు రుణపడి ఉన్న దానినుండి వారిని విడుదల చేస్తున్నాను, నాకు అచ్చిఉన్న క్షమాపణ రుణంనుండి కూడా విడుదల చేస్తున్నాను.

"నా తండ్రీ, వారు చేసిన పాపములకు ప్రతిస్పందనగా నేను పాపం చేశానని ఒప్పుకుంటున్నాను (ప్రత్యేకంగా నీ పాప స్పందనలు ఒప్పుకో, ఉదాహరణకు కోపం, ఆగ్రహం, ఖండించుట). నేను పాపభరితమైన స్పందనలు మానుకోవాలని ఆశిస్తున్నాను, దయచేసి నన్ను మార్చుము. దయచేసి నన్ను క్షమించుము, నన్ను శుభ్రపరచుము మరియు నాకు పరిశుద్ధమైన హృదయము ఇవ్వుము. దయచేసి ఇప్పుడే ఈ పాప పరిణామాల నుండి నన్ను విడుదల చేయుము. నన్ను పునరుద్ధరించుము. యేసు ప్రభువా, దయచేసి నా హృదయములోనికి తిరిగి వచ్చి నీ పరిశుదాత్మతో పూర్తిగా నింపుము. ధన్యవాదాలు.

"ఇప్పుడు నేను వారిని క్షమించాను కాబట్టి, వారిని ఆశీర్వదించటానికి ఎంచుకుంటున్నాను (మీరు ఆశీర్వదిస్తున్న వారి పేరు). తండ్రీ, నీవు కూడా వారిని ఆశీర్వదించమని అడుగుతున్నాను. యేసు నామములో. ఆమెన్."

మీరు ఈ సమయంలో, మిమ్మల్ని బాధపెట్టిన వారినందరిని గుర్తు చేసికొంటూ వారందరిని క్షమించే వరకు యెడతెగక మీ స్వంత మాటలలో ప్రార్థిస్తూ ఉండండి.

# మనలను మనము క్షమించుకొనుట

గతంలో మనము చేసిన సిగ్గుమాలిన పనుల విషయమై మనల్ని మనము క్షమించుకోవలసిన అవసరం ఉంది. మనలో కొందరము భయంకరమైన పనులు చేసాము, కానీ మనము పశ్చాత్తాప పడినప్పుడు దేవుడు మనలను క్షమించిన విధంగా మనల్ని మనము క్షమించుట నేర్చుకోవాలి. మనము గాయపడి లేక వెఱ్ఱితనముగా ఉండే స్థితికి చేరుకోవటానికి మనల్ని మనము నిందించుకొని ఉండవచ్చు.

మిమ్ములను మీరు దేనివిషయమైన క్షమించుకోవలసిన అవసరం ఉంటే దానిని చూపించమని పరిశుద్ధాత్మను ఆహ్వానించవచ్చు. [దీని గురించి ఆలోచించినప్పుడు నిశ్శబ్దంగా కూర్చోండి.]

మీరు సిద్ధంగా ఉన్నప్పుడు, మీరు ఈ విధంగా, బిగ్గరగా, ప్రార్థన చేయవచ్చు.



**తన్నుతాను మన్నించుకునే ప్రార్థన**

"పరలోకమందున్న ప్రియమైన తండ్రి, నన్ను క్షమిస్తున్నందుకు మీకు నా కృతజ్ఞతలు. నేను చేసిన తప్పుల విషయమై నన్ను నేను క్షమించుకోవటానికి సహాయం చెయి ... (మీరు మన్నించుకునే విషయాలను ప్రత్యేకంగా చెప్పండి). నన్ను నేను క్షమించుకుంటున్నాను. ఇక మీదట నన్ను నేను ఖండించకుండా ఉంటాను. నేను మారాలని ఆశించుచున్నాను, దయచేసి నన్ను మార్చండి. నన్ను నేను ఆశీర్వాదించుకొనుటకు ఎంచుకుంటున్నాను, దయచేసి నన్నుఆశీర్వదించండి. ధన్యవాదాలు. యేసు నామములో. ఆమెన్."

మీ స్వంత మాటలతో మీరు ఈ సమయములో ప్రభువు మీకు చూపించిన ప్రతీదాని విషయమై ప్రార్థన చేసి ముగించండి.

# మనము దేవుని నిందించినప్పుడు

*"ప్రజలు తమ మూర్ఖత్వమువలన తమ ప్రాణములను నాశనము చేసికొని యెహోవామీద కోపించుదురు." (సామెతలు 19:3)*

*"దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు నేను దేవునిచేత శోధింప బడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడిన వాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును."* (యాకోబు 1:13-15)

కొన్నిసార్లు మనకు చెడు జరిగినప్పుడు మనము దేవుణ్ణి నిందించవచ్చు. దేవుడు ఎన్నటికిని తప్పు చేయడు మరియు ఆయన మన పాపమునకు ఎన్నడూ బాధ్యుడు కాడు. దేవుడు మంచివాడు, ఆయన ప్రేమ శాశ్వతమైనది (యాకోబు 1:17). ఉదాహరణకు, మనకు గాని, మన బంధువులకు గాని లేక స్నేహితులకు ఇష్టములేనిది ఏదైనా జరగినట్లైతే దేవునిపై కోపగించుకొంటాము. అట్టి సందర్భంలో, మనము దేవుని నేరారోపణ నుండి విడుదల చేసి మమ్మును క్షమించుమని ఆయనను అడుగవలెను.

మీరు దేనికైనా దేవుని నిందించినట్లయితే దానిని మీకు చూపించడానికి పరిశుద్ధాత్మను ఆహ్వానించవచ్చు. [మీరు దీని గురించి ఆలోచించినప్పుడు నిశ్శబ్దంగా కూర్చోండి.]

మీరు సిద్ధంగా ఉన్నప్పుడు, బిగ్గరగా, ఈ విధంగా ప్రార్థన చేయవచ్చు.

**దేవుణ్ణి నిందించినందుకు పశ్చాత్తాప ప్రార్థన**



"ప్రభువా దేవా, నేను నా జీవితములో జరిగిన చెడు విషయాల నిమిత్తమై మరియు నా జీవిత పరిస్థితుల విషయమై నిన్ను తప్పుగా నిందించాను ... (మీరు దేవుని నిందించిన నిర్దిష్ట సందర్భాల గురించి ఆయనకు చెప్పండి). తండ్రి, నన్ను క్షమించు. నేను ఇకపై నిన్ను నిందించను. మా అందరికి ఏది ఉత్తమమైనదో నీకు తెలుయునని అంగీకరించు చున్నాను. దయచేసి నన్ను మార్చండి, నన్ను పునరుద్ధరించండి. ధన్యవాదాలు. యేసు నామములో నేను ప్రార్థన చేస్తున్నాను. ఆమెన్"

ఈ సమయంలో మీరు వ్యవహరించాల్సిన ప్రతిదాన్ని విషయము ప్రార్థన చేయు వరకు మీ స్వంత మాటలలో ప్రార్థన కొనసాగించండి.

# లోతైన పశ్చాత్తాపము క్షమాపణ

మనము అనేక విధాలుగా పాపములో పడుతూవుంటాము. వాటిలో ఒకటి అజ్ఞానం (హోషేయ 4:6). ఇందు నిమిత్తమే మనము ప్రతిరోజు బైబిల్ చదివి, దానిని మన జీవితాలకు అన్వయించుకొనుట ఎంతో ప్రాముఖ్యమైయున్నది. ఈ పుస్తకము యొక్క అనుబంధంలో పశ్చాత్తాప అంశాల జాబితాలు ఉన్నాయి. తరువాతి అయిదు విభాగాలలో మన జీవితాల్లో పశ్చాత్తాపం మరియు క్షమాపణ ద్వారా మాత్రమే తొలగించబడు కొన్ని సాధారణ బంధకాలను పరిశీలిస్తాము. ఈ బంధాలు మన జీవితాలను ప్రభావితం చేస్తున్నాయా అని మనము ప్రార్థనాపూర్వకంగా పరిగణించాలి. విజయవంతమైన క్రైస్తవ జీవితాన్ని జీవించకుండా మనల్ని అవి నిరోధించవచ్చు.


**సాక్ష్యం**

**యేసు నేను నిజమైన స్నేహితుడు అయ్యేలా సహాయపడ్డాడు**

"నా మంచి స్నేహితురాలు మరియు నేను చాలా సన్నిహిత సంబంధాన్ని కలిగి మరియు కలిసి చాలా సమయం గడిపే వారము. మేము కలిసి ఎక్కువ సమయం గడపాలని కోరుకుంటూ, ఆమె ఇంటిని వదలి వచ్చేయమని కోరాను. నేను ఆమె పరిస్థితిని అర్థం చేసుకోలేదని ఆమె చెపుతూ ఉండెడిది మరియు ఇంట్లో కష్టంగా ఉండడాన్నిబట్టి తాను ఇల్లు విడిచిపెట్టలేనని చెప్పినది. నేను భక్తిహీనమైన సంబంధాలపై బోధనను స్వీకరించినప్పుడు నా స్నేహితురాలిని నియంత్రించటానికి మరియు నా ఆధీనములో పెట్టుకొనుటకు ప్రయత్నించానని గ్రహించాను. నేను యేసుకు ముందు ఆమెను పెట్టుకున్నాను. నా పాపం నిమిత్తము పశ్చాత్తాపడి, భక్తిహీన సంబంధాలు తెంచుకున్నాను మరియు యేసు మా ఇద్దరికీ విడుదల అనుగ్రహించాడు. ఇప్పుడు మేము మంచి సంబంధం కలిగి, భక్తిహీనపు సంబంధాల నుండి విడిపింపబడ్డాము."

## *భక్తిహీనపు బంధాలనుండి విడుదల*

*"కాబట్టి వారిద్దరును ఏక శరీరమైయుందురు" (ఆదికాండము 2:24; మత్తయి 19:5)*



ఇద్దరు వ్యక్తులు ఒకరితో ఒకరు సన్నిహితమైన సామాజిక లేదా ఆధ్యాత్మిక సంబంధంలో ఉన్నప్పుడు, అదృశ్య సంబంధాలు లేదా బంధాలు ఏర్పడతాయి, ఇవి శరీరము, మనసు మరియు ఆత్మతో కలిసి ఉంటాయి (1 థెస్సలొనీ 5:23).

ఈ సంబంధాలు బలోపేతం అవుతాయి ఎందుకంటే మన మెదళ్ళు మనం ఉన్న వ్యక్తి, పరిస్థితి లేదా పరిస్థితుల యొక్క 'ఛాయాచిత్రం' తీసుకుంటాయి, అది వాటిని మన జ్ఞాపకాలలో చాలా కాలం పాటు, జీవితానికి కూడా ఉంచడానికి వీలు కల్పిస్తుంది.

ఈ జ్ఞాపకాలు మనకు మంచివిగా మరియు దైవిక సంబంధాలు కలిగి వివాహములో ఒక్కరికే కట్టుబడి ప్రేమపూర్వక సంబంధాలు కలిగి ఉండుటకు రూపొందించబడ్డాయి. అయితే, వివాహం వెలుపలి లైంగిక కల్పనలు శృంగారాలు మరియు లైంగిక సంబంధాలు వంటి తప్పుడు లేదా పాపభరితమైన సంబంధాలు ఉన్నప్పుడు, భక్తిహీనమైన సంబంధాలు ఏర్పడి, అవి భక్తిహీనమైన విధంగా మనల్ని ప్రభావితం చేయటానికి శత్రువుకు ఉపయోగబడతాయి (మత్తయి 5:27-28; 2 పేతురు 2:18-19; యూదా 8). అదేవిధంగా ఒక సంబంధంలో, భయము, తారుమారు లేదా భక్తిహీనమైన నియంత్రణ కలిగి ఉండు చోట, భక్తిహీన సంబంధాలు ఏర్పడతాయి. భక్తిహీనమైన రీతిలో మనల్ని ప్రభావితం చేయటానికి సాతాను ఈ భక్తిహీన సంబంధాలను ఉపయోగించుకోగలడు. తానూ ప్రజలను

**సాక్ష్యం**


**యేసు నన్ను భక్తిహీనపు నియంత్రణలోనుండి విడిపించాడు**

"నేను పెరిగిన ఇంటిలో మా తల్లి మమ్మును బాగుగా ప్రేమించెడిది. కొన్ని సంవత్సరాల క్రితము నేను నా ఇల్లు వదిలి వేరొక స్థలంలో పని చేయాలని నిర్ణయించుకున్నాను. నా తల్లి నా నిర్ణయానికి వ్యతిరేకంగా ఉండి నా మనసు మార్చుకోవడానికి అనేక విధాలుగా ప్రయత్నించింది. ఆమె నన్ను మార్చటానికి మరియు నియంత్రించటానికి ప్రయత్నింస్తు-న్నట్లు నేను గ్రహించాను. నేను నా స్వంత నిర్ణయం తీసుకొనుటకు అనుమతించకుండానే ఆమె తన మనసులో ఉన్నది చేయుటకు ఒత్తిడి చేసింది. నిరాశతో, నేను వదిలి వెళ్ళినట్లయితే, ఆమె తన ప్రాణాన్ని తీసికుంటానని చెప్పింది. తరువాత నా జీవితంలో ఆమె భక్తిహీనమైన నియంత్రణ మంత్రవిద్య అని తెలుసుకున్నాను. నేను ఆమెను క్షమించగలిగాను, భక్తిహీన సంబం-ధాలను తెంచుకున్నాను మరియు వెంటనే యేసు అనుగ్రహించిన స్వేచ్ఛను గ్రహించగలిగాను."

అణచివేయడానికి మరియు నియంత్రించడానికి వాటిని ఉపయోగిస్తాడు. ఈ రకమైన భక్తిహీనమైన సంబంధం తరచుగా కుటుంబాలలో, అలాగే ఇతర వ్యక్తులలో చూడవచ్చు.

సంబంధం ముగిసిన తరువాత కూడా లేదా ఇతర వ్యక్తి మరణించిన తరువాత కూడా, భక్తిహీన ఆధ్యాత్మిక సంబంధాలు చెక్కుచెదరకుండా ఉంటాయి.

*"దుష్టుని దోషములు వానిని చిక్కులబెట్టును వాడు తన పాపపాశములవలన బంధింపబడును" (సామెతలు 5:22)*



వివాహం వెలుపల శృంగారము, అశ్లీలత మరియు లైంగిక పాపాల నిమ్మితము పశ్చాత్తాప పడిన తరువాత లేదా మనల్ని బాధపెట్టిన, భయపెట్టిన లేదా మనల్ని నియంత్రించిన వారిని క్షమించిన తరువాత, మనకు మరియు ఎదుటి వ్యక్తి (ల) మధ్య భక్తిహీనమైన ఆధ్యాత్మిక, భావోద్వేగ (ఆత్మ) మరియు శారీరక (శరీర) సంబంధాలను అధికారము గల యేసు నామములో విచ్ఛిన్నం చేయవచ్చు. ఇతరులనుండి, మనల్ని బంధిస్తున్న పాపము నుండి, దుష్ట ప్రభావాల నుండి, మరియు జ్ఞాపకాలనుండి మనల్ని విడిపించమని మనం దేవుణ్ణి అడగవచ్చు. ఇది వ్యక్తిగతంగా మరియు క్రమబద్ధంగా చేయాలి. ఈ సంబంధాలు తెంచబడుచుండగా కొందరు వ్యక్తులు స్వేచ్ఛను అనుభవిస్తారు, మరియు వారి భావోద్వేగాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతాయి.

*"యెహోవా న్యాయవంతుడు భక్తిహీనులు కట్టిన త్రాళ్లు ఆయన తెంపియున్నాడు." (కీర్తన 129:4)*

*"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను*

*విభజించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది."*
*(హెబ్రీయులు 4:12)*

మీరు చాలా విషయాల గురించి ఏమి అనుకుంటున్నారు? అది యేసు కానట్లైతే, అది విగ్రహం కావచ్చు!

కుటుంబ సభ్యులతోను, ఇతర ప్రియమైనవారితోను భక్తిహీన సబంధాలను తెంచుకోవడం అనగా మనం వారిని ప్రేమించటం మరియు వారికోసం ప్రార్ధన చేయటం మానివేయమని కాదు. మనల్ని తిరిగి చీకటిలోకి లాగడానికి ఈ సంబంధాలను ఉపయోగించుకునే శత్రువు యొక్క శక్తి విచ్ఛిన్నమైందని దీని అర్థం.

నిర్గమకాండము 20:3-6 లో బైబిలు చెబుతోంది, ఇతర దేవతలను కలిగి ఉండకూడదని, దేవుని తప్ప వేరే దేనైనా లేదా వేరే ఎవ్వరినైనా (ఒక విగ్రహాన్ని) ఆరాధించడం నిషేధింపబడినది. అలా చేసిన భయంకరమైన పరిణామాలు స్పష్టంగా పేర్కొనబడ్డాయి. మరియు, లేఖనాలు తరచూ విగ్రహారాధనను (ఆధ్యాత్మిక) వ్యభిచారంగా సూచిస్తుంది. ఇశ్రాయేలు వేర్వేరు అన్య దేవతలను లేదా విగ్రహాలను పూజించినట్లు ఇశ్రాయేలు తరచూ 'వ్యభిచారిణిగా' వర్ణించబడింది. (*యిర్మీయా 3 వ అధ్యాయం, హోషేయ 1:2 మరియు 2 వ అధ్యాయం*).

ఒక వేశ్యతో వ్యభిచరించినట్లైతే,

**సాక్ష్యం**
**యేసు యౌవన స్త్రీలకు వారి సంబంధాల గూర్చి బోధించాడు**

"యువకులైన ఇద్దరు బైబిలు విద్యార్థినిలు మమ్మును అడిగారు, 'మేము పురుష స్నేహము కలిగియుండవచ్చునా?' మేము వారితో ప్రార్థించినప్పుడు వారిలో ఒకరికి దర్శనము కలిగి యేసు తన గొప్ప మహిమతో తనను చూసి చిరునవ్వుతో నవ్వుతున్న దృశ్యాన్ని ఆమె చూసింది.మరొకరు లేఖనము ను విన్నారు: *"పరమగీతములు 2:7"*: *"యవ్వన స్త్రీలారా, సరియైన సమయం వచ్చువరకు ప్రేమను పురిగొల్పకండి."* ఆ ఇద్దరు యువతులు తమ ప్రేమల పట్ల పశ్చాత్తాపపడి, వారి మగస్నేహితుల మధ్య భక్తిహీన సంబంధాలను విచ్ఛిన్నం చేయమని ప్రార్థించారు."

మనము ఆ వ్యక్తితో 'ఏక శరీరంగా' పరిగణింపబడుతాము. పవిత్ర గ్రంధము మన శరీరము *"పరిశుద్దాత్మకు నిలయమని"* పిలుస్తూ ఉండగా మనము మన శరీరాన్ని దుర్వినియోగ పరుస్తున్నాము. (*1 కొరింథీయులకు 6:13-20*).

కాబట్టి, ఒక వేశ్యతో లైంగికంగా కలుసుకున్నప్పుడు భక్తిహీన సంబంధము ఎలాగున ఏర్పడుతుందో, అదే విధంగా ఎటువంటి విగ్రహానైనా పూజించినట్లయితే, భక్తిహీనమైన సంబంధము ఏర్పడుతుంది (ఎఫెసీయులకు *5:5; 1 యోహాను 5:21*).

యేసుక్రీస్తు ద్వారా దేవుని నిజమైన ఆరాధన నుండి మనలను వేరుచేస్తున్న ఎవరికైనా లేదా దేనికైనా మనల్ని అప్పగించడమే విగ్రహారాధన[4]. అది వస్తులై ఉండవచ్చు (సంపద, మద్యము వంటివి), వ్యక్తులు (కుటుంబ సభ్యులు, కాపరులు లేదా ఉపాధ్యాయులు), వనరులు (సంపద, హోదా మొదలగునవి) కార్యకలాపాలు (పని, విద్య, క్రీడ, విశ్రాంతి) మరియు పవిత్ర గ్రంధమునకు విరుద్ధమైన ఆధ్యాత్మిక స్వస్థత మరియు సమరోచిత కళలతో సహా చీకటి రాజ్యపు ప్రభావముకలిగిన దేనితోనైనా ప్రమేయము అయిఉండవచ్చు.

**సాక్ష్యం**

**బాడ్మింటన్ నా విగ్రహము**

"క్రీడలో నేను ఎంతో ఆసక్తిగా ఉంటిని. నేను బ్యాడ్మింటన్ 6 రాత్రులు ప్రతి వారం మరియు నా సెలవుల్లో కూడా ఆడేవాడిని. నేను మందిరాన్ని నిర్లక్షం చేసి, బైబిల్ చదువడమే కానీ ప్రార్ధించుటకె కాని సమయాన్ని కేటాయించే వాడిని కాదు. నేను నీటి బాప్తీస్మం తీసుకోవాలని కోరాను కానీ మా పాస్టర్తో మాట్లాడినప్పుడు అతను నాకు బాప్తీస్మం ఇవ్వడానికి నిరాకరించాడు. నేను నా జీవితంలో యేసును మొదటిగా ఉంచేఅంతవరకు ఆయన నాకు బాప్తీస్మం ఇవ్వనన్నాడు. తర్వాత నేను అర్థం చేసుకున్నాను, బ్యాడ్మింటన్ నా దేవుడు మరియు నా విగ్రహం అని గ్రహించి, నేను పశ్చాత్తాపపడి, బాడ్మింటన్ ఆడటంలో గడిపే సమయాన్ని తగ్గించి యేసునకు ప్రాధాన్యతనిచ్చాను."

---

[4] డేవిడ్ క్రాస్, సోల్ టైస్, 2006, సావరిన్ వరల్డ్ లిమిటెడ్.

పై చెప్పబడిన రీతిగా, భక్తిహీన సంబంధాలపై బోధనుబట్టి, మనము ఏ విధమైన విగ్రహారాధనలో పాలుపంచుకున్నా భక్తిహీనమైన బంధం ఏర్పడుతుందని స్పష్టంగా తెలుస్తుంది. మన జీవితంలోని ప్రతి విగ్రహానికి దాని వెనుక ఒక దెయ్యపు శక్తి ఉంది (1 కొరింథీయులకు 10:20-21). భక్తిహీనమైన సంబంధం ద్వారా, దయ్యపు శక్తులు ఒక వ్యక్తి జీవితములోనికి ప్రవేశము కలిగి వారి జీవితంలో హానికరమైన ప్రభావం చూపిస్తుంది. ఎవరైనా చీకటి రాజ్యానికి సంబంధించిన ఏదైనా పనిలో పాల్గొన్నట్లయితే, వారు పశ్చాత్తాపపడి, వారిని క్షమించమని దేవుడిని కోరాలి. అప్పుడు, యేసు నామం యొక్క అధికారం ద్వారా, వారు ఆ విషయాల నుండి మరియు వారి వెనుక ఉన్న దెయ్యాల శక్తుల నుండి తమను తాము (ఆధ్యాత్మికంగా) వేరుపరుచుకోవచ్చు మరియు యేసు రక్తంతో వాటి యొక్క అన్ని ప్రభావాలను కడిగివేయమని దేవుడిని కోరవచ్చు.

**మీరు ఒక భక్తిహీనపు సంబంధము కలిగి ఉన్నట్లయితే ప్రార్థన మార్గదర్శకము:**

- మీకు వ్యతిరేకంగా పాపం చేసిన వారిని క్షమించు (స్పష్టంగా చెప్పండి.)
- మీ స్వంత పాపం మరియు పాపాత్మకమైన ప్రతిస్పందనలను అంగీకరించండి మరియు పశ్చాత్తాపపడండి (స్పష్టంగా చెప్పండి).
- యేసు నామంలో భక్తిహీన బంధాలను తెంపుకోవాలి, మిమ్మల్ని ఇతర వ్యక్తి (లేదా విషయం) నుండి పూర్తిగా వేరుచేయమని మరియు చెడు నుండి మిమ్మల్ని విడిపించమని దేవుడిని అడుగుతుండాలి.
- యేసు యొక్క రక్తములో మిమ్మును కడిగి పరిశుద్ధ పరచి మార్చమని దేవుణ్ణి అడగండి.
- వ్యక్తిని ఆశీర్వదించండి.
- నీ హృదయములోనికి (తిరిగి) రమ్మని యేసును ఆహ్వానించి, పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపుమని అడగండి.

ఇటువంటి ప్రార్ధన బిగ్గరగా మరియు హృదయములో నుండి చేయాలి.

**భక్తిహీనమైన సంబంధాలను విచ్ఛిన్నం చేయు ప్రార్థన**




"పరలోకమందున్న ప్రియమైన తండ్రి, నేను మనుష్యులతో కలిగియుండిన అక్రమ సంబంధాల విషయమై (**నిర్దిష్ట** ప్రజలు మరియు/లేదా విషయాలు...) మా మధ్య ఏర్పడిన భక్తిహీన సంబంధానికి దారితీసిన వాటి విషయాల నిమిత్తము పశ్చాత్తాప పడుతున్నాను. దయచేసి నన్ను క్షమించండి. నేను క్షమిస్తున్నాను (వ్యక్తి పేరు) నాకు విరుద్ధంగా చేసిన చెడ్డ పనుల విషయమై (మీరు వాటిని క్షమించే స్పష్టమైన విషయాలను చెప్పండి...). నాకు అచ్చియున్న రుణవిషయమై నేను (వ్యక్తి యొక్క పేరు...) ఆ వ్యక్తిని విడుదల చేస్తున్నాను. నాకు విరుద్ధంగా వారు చేసిన పాపానికి బదులుగా నేను పాపం చేశానని ఒప్పుకొంటున్నాను (**ప్రత్యేకంగా** మీ పాపపు ప్రతిస్పందనలను ఒప్పుకొనండి...).నేను దీని గురించి పశ్చాత్తాపపడుతున్నాను మరియు నన్ను క్షమించమని అడుగుతున్నాను.

"యేసు నామములో ఉన్న అధికారాన్ని బట్టి నాకును మరియు (వ్యక్తి పేరు మరియు/లేదా విషయం) మధ్య ఏర్పడిన ప్రతి భక్తిహీనపు సంబంధాన్ని యేసు నామమున విరుగగొట్టుతున్నాను. తండ్రి, దయచేసి వాటి ప్రభావాలను యేసు రక్తముతో కడిగి, చెడు నుండి నన్ను రక్షించుము. ఇందులో పాలిభాగస్తులైన వ్యక్తులను నేను ఆశీర్వదిస్తున్నాను (వ్యక్తి పేరు (లు)). దయచేసి నా హృదయంలోనికి వచ్చి పరిశుదాత్మతో నన్ను పూర్తిగా నింపండి. నన్ను మార్చండి మరియు పవిత్రపరచండి.

**సాక్ష్యం - యేసు నా ప్రార్థనలకు సమాధానమిచ్చాడు**

"నేను ఇంటర్నెట్లో విజయవంతమైన క్రైస్తవ జీవితము సమాచారమును కనుగొన్నాను. నేను దానిని ముద్రించి, చిన్న భాగాల ద్వారా పని చేస్తున్నాను - అది ఎంత శక్తివంతమైనది. నేను 'భక్తిహీన సంబంధాలు' అనే విభాగాన్ని చదివి ఆ ప్రకారంగా ప్రార్థించాను మరియు తక్షణ ఫలితాలను చూస్తున్నాను!"

# ఖండించు తీర్పులనుండి తప్పించుట [5]



దేవుడు స్థాపించిన అనేక నియమాలు ఉన్నాయి. వీటిలో గురుత్వాకర్షణ వంటి భౌతిక నియమాలు ఉన్నాయి. బైబిల్లో దేవుడు తన ఆధ్యాత్మిక చట్టాల గురించి మనకు చెబుతాడు. గురుత్వాకర్షణ సిద్ధాంతం వలె, ఈ నియమాలు ఎల్లప్పుడూ పనిచేస్తాయి మరియు మారవు. ఈ ఆధ్యాత్మిక నియమాలు మన జీవితాలను ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై నిజమైన అవగాహనతో జీవించడం అవసరం. ఉదాహరణకు, ఖండించు తీర్పులు, విమర్శలు మరియు తప్పు పట్టడము లాంటివి సాధారణమైన పాపాలకు కారణాలుగా మారి, ఇవి మనము చేస్తున్నట్లు కూడా గ్రహించము. ఈ పాపం మన జీవితాల్లో తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది, ఎందుకంటే కొన్ని ఆధ్యాత్మిక నియమాలు వర్తిస్తాయి.

**మీ తల్లిదండ్రులను గౌరవించండి:**

"నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడ వగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము." (నిర్గమకాండము 20:12; ద్వితీయోపదేశకాండము 5:16; ఎఫెసీయులకు 6:2-3)

మన జీవితంలో మన తల్లితండ్రులను గౌరవించినప్పుడు, ప్రతిదీ చక్కగా ఉంటుంది మరియు జీవితం పరిపూర్ణంగా ఉంటుంది, తల్లితండ్రులను గౌరవించకపోతే మన జీవితములో అన్ని మంచిగా జరగవు అని ఈ నియమం తెలియచేస్తుంది.

---

[5] జాన్ అండ్ పోలా సాన్డఫోర్డ్, ఎలైజా హౌస్, USA: www.elijahhouse.org

### ఏ విత్తనము విత్తుతే ఆ పంటే కోస్తాం:

మోస పోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమివిత్తునో ఆ పంటనే కోయును *(గలతీయులు 6:7)*

మనము ఏదైతే ఇస్తామో అదే పొందుకుంటామని ఈ చట్టం నిర్ణయిస్తుంది. మనం మంచి వస్తువులను ఇచ్చినట్లైతే మనకు తిరిగి మంచివే వస్తాయి, చెడు వస్తువులను ఇచ్చినట్లైతే మనకు తిరిగి చెడు వస్తువులే వస్తాయి.

*"మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు." (మత్తయి 6:14-15)*

*"కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి." (మత్తయి 7:12)*

*"నీవు (ఇశ్రాయేలునకు) చేసినట్టే నీకును చేయబడును, నీవు చేసినదే నీ నెత్తిమీదికి వచ్చును." (ఓబద్యా 15)*


ఇవి 'మనం విత్తేదాన్ని పొందడం' అనే సార్వత్రిక నియమం యొక్క అంశాలు.

**సాక్ష్యం**

**నేను పశ్చాత్తాపపడ్డ తరువాత యేసు నా సహోదరుని మార్చాడు**

"నా సహోదరుడు త్రాగుడుకు అలవాటు పడ్డాడు. నేను నా సోదరుని 'తాను ఒక త్రాగుబోతు అనే వాడిని'. అతని పట్ల తీర్పు తీర్చే పైఖరి విషయమై నేను పశ్చాత్తాప పడి అతని విషయమై ఇలా అన్నాను 'నా సోదరుడు దీని నుండి బయిటికి వస్తాడు'. కొద్ది నెలల లోనే, నా సోదరుడు మద్యం త్రాగుట మానివేశాడు."

## **తీర్పు తీర్చకు:**



*"మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మునుగూర్చి తీర్పు తీర్చబడదు. మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచుకొలత చొప్పుననే మీకును కొలువబడును." (మత్తయి 7:1-2)*

*"అప్పుడు యేసు ఈ కథను తామే నీతిమంతులని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో ఆయన ఈ ఉపమానము చెప్పెను. ప్రార్థన చేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు '...నేను ఈ సుంకరివలె పాపిని కాదు...'" (లూకా 18:9-14)*

ఈ విభాగంలో సూచించబడుతున్న తీర్పు రోజు తీసుకొనే నిర్ణయాలు కాదు గాని పరిస్థితులు లేదా సమయాలను బట్టి నిర్ణయించేది. ఇది ఒకలాంటి తీర్పు అదేమనగా, ఒక వ్యక్తి ఎటువంటివాడో అని తీర్పు తీర్చటమే గాని వారు ఏమి చేసినారో తీర్చడానికి కాదు.

ఉదాహరణకు, మనము చెప్పునదేమనగా: '**వారు చేసినది** చెడు/బుద్ధిహీనత/భయంకరమైనది అనుటకు బదులుగా వారు చెడ్డవారు/బుద్ధిహీనులు/భయంకరులు అంటాము'. ఈ తీర్పు మనము ఉన్నతమైన స్థాయిలోనుండి, మనము ఇతరలకంటే మంచివారమై, యితరులు మనకంటే తక్కువ వారని తీర్చునది. బైబిల్లో అలా చేయకూడదని, 'మనలో పక్షపాతము ఉండకూడదని' దేవుడు హెచ్చరిస్తాడు. కొంతమంది యితరులకంటే ఉన్నత విద్య నభ్యసించినవారై ఉండవచ్చు; కొందరు ధనవంతులై ఉండవచ్చు మరి ఇతరులు కాకపోవచ్చు. అయినప్పటికీ, దేవుని దృష్టిలో మనమంతా సమానంగా ఉండి విలువైన వారమే. మనము తీర్పు తీర్చకూడదని చెప్పబడ్డాము. మనము మన పొరుగువారిని మనవలె ప్రేమించ బద్ధులమై ఉన్నాము. (యాకోబు 2:1-9). ఈ తీర్పులు చిన్న అసూయలు లేక అయిష్టమైన

బావాలు లేక విసుగుదల అయ్యి ఉండవచ్చు, మనము యివి చాలా ప్రాముఖ్యమైనవి కావని అనుకోవచ్చు; కానీ అవి గొప్ప ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి మరియు దేవుని ప్రేమకు విరుద్దంగా ఉంటాయి.

అదేమనగా మనం దేనివిషయములో ఎదుటి వానికి తీర్పు తీర్చుచున్నామో దానినే మనము చేస్తూ ఉంటాము (రోమీయులు 2:1).

**సాక్ష్యం**

**తన తండ్రిని ఖండించు ఒక స్త్రీని యేసు క్షమించి ఆమె భర్తకు విడుదల అనుగ్రహించెను**

"ఒక యవ్వన స్త్రీ, తాను 5 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు తన తండ్రిని కోల్పోయిన ఆమెను మేము కలుసుకున్నాము. ఆమె తండ్రి ఒక మద్యపాణి; అతను త్రాగి, వీధులలో పడగా తరచుగా ఇతరులు తనను ఇంటికి ఎత్తుకొని తెచ్చేవారు. ఒక రాత్రి అతను త్రాగి ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, అతను వీధిలో పడి ఒక గుంటలో మునిగిపోయాడు. ఆమె ఒక మంచి వ్యక్తిని వివాహం చేసుకుంది మరి తనకు మంచి ఉద్యోగము ఉండినది. వారు ఒక బిడ్డను కలిగి ఉన్నారు, కానీ మూడు సంవత్సరాల తర్వాత, ఆమె భర్త మద్యపానిగ మారాడు; అతను త్రాగి, వీధిలో పడగా తనను ఎవరో ఒకరు ఇంటికి ఎత్తుకొచ్చేవారు. మేము ఆమెను అడిగాము, "మీ తండ్రి త్రాగుబోతు విధానాన్నిబట్టి అతనికి తీర్పు తీర్చేవారా?", "అవును!", "నేను అతనిని విలువలేనివానిగా ఎంచి మరియు నేను అలాంటి ఎవరినీ వివాహం చేసుకోబోనని చెప్పాను" అని ఆమె చెప్పింది. ఆమె తండ్రికి తీర్పు తీర్చినందుకు ఆమె పశ్చాత్తాపపడి, అట్టి వాగ్దానాన్ని త్యజించి ఆమెను క్షమించమని దేవుణ్ణి అడిగింది. ఆమె భర్త ఆ రాత్రి బాగా త్రాగి ఎక్కడో పడగా తనను ఇంటికి ఎత్తుకురావలసి వచ్చినప్పటికీ ఈసారి తనకు వ్యతిరేకంగా ఆమె ఏమీ చెప్పలేదు. మరుసటి రోజు అతను తన త్రాగుబోతు జీవితాన్ని ఒప్పుకొని, దేవుణ్ణి మరియు ఆమెను క్షమించమని అడిగాడు."

**అభివృద్ధి:**

*"ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడును." (లూకా 6:38)*

దేవుని ధర్మశాస్త్ర ప్రకారము మనము ఎదిగి ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉండాలని మరి ఎక్కువగా ఆశీర్వాదాలు పొందాలని దేవుని ఉద్దేశ్యమై ఉన్నది. అయితే, చట్ట ప్రకారము మంచి మరియు చెడు బహుమతులు సమానంగా వర్తిస్తుంది. ఇది పగ, అసూయ, ద్వేషము, విమర్శ మరియు నీచత్వము వలే సమముగా అధిక దీవెనలు, దయ, ఔదార్యము మరియు ప్రోత్సాహనికి కూడా వర్తిస్తుంది. ఉదాహరణకు, మనము ఎవరినైనా క్షమించకపోయినా వారికి విరోదంగా ఉండిన, మనలనుకూడా ఇతరులు క్షమించరు మరియు మనకు ఎక్కువగా విరోదంగా ఉండెదరు. మనము ఎవరికైతే తీర్పు తీరుస్తామో అంతకంటే హీనంగా వారివలె మనము అవుతాము.

ఈ నాలుగు చట్టాలు కలిసి పని చేస్తాయి మరియు మన చుట్టూ ఉన్న ఇతర వ్యక్తుల యొక్క ప్రవర్తనను ప్రభావితం చేయుటకు చాలా బలంగా ఉంటాయి, దీని వలన అవి వారిలో అసాధారణమైనవిగా ఉండగల మార్గాల్లో పనిచేస్తాయి. మనం మంచి పనులను ఎక్కడ విత్తుతామో, అక్కడ ప్రజలు మనపట్ల అసాధారణంగా దయ చూపుతారు. అయితే, మనము ఎక్కడ చెడు పనులు విత్తుతామో, అక్కడ ప్రజలు అసాధారణంగా కఠినంగా ఉంటారు. మన చెడు వైఖరులు వారిని అపవిత్రం చేస్తాయి (హెబ్రీయులకు 12:14-15).

తల్లిదండ్రులకు వ్యతిరేకంగా చేసిన తప్పులను గుర్తించడం మరియు తరువాతి వాటిని ఖండిస్తూ చెప్పు తీర్పులు మనలను హానిపరుస్తాయి. మనము మన స్వంత తండ్రిని ఖండిస్తూ తీర్పు తీర్చినప్పుడు, సమస్త మనుషులతో మన సంబంధాలలో విత్తిన దాని ఫలితం పొందుతాము. గతంలో మనము ఖండిస్తూ చేసిన తీర్పులను మనం మరిచిపోవచ్చునేమో, కానీ వాటి ఫలితంగా మనము

కీడు అనుభవిస్తాము. మనము ఈ విమర్శలు చేస్తున్నప్పుడు మనలను మనము ఖండించుకొనుటకు మరియెక్కువగా వీటిని చేస్తూనే ఉంటాము. మన తీర్పులు ఇతరులను అపవిత్ర పరుస్తాయి, తద్వారా మనపట్ల వారి ప్రవర్తన కూడా ప్రభావితమవుతుంది. ఉదాహరణకు, ఒక మనిషి తల్లి అతను పెరుగుతున్నప్పుడు అతని పట్ల చాలా నియంత్రణ కలిగి ఉంటే, అతను దీనిపై ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఆమె పట్ల అతని హృదయంలో తీర్పు ఇచ్చాడు. తాను పెద్దవాడయ్యాక తన భార్య మరియు మహిళా సహచరులు కూడా అతనిపై అధికారాని చెలాయిస్తున్నట్లు గ్రహించి ఉండవచ్చు. అతను తన తల్లికి వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు తన చుట్టూ ఉన్న ఇతర మహిళలను అపవిత్రం చేస్తుంది, తద్వారా అతని తల్లి చేసిన విధంగానే అతని పట్ల ప్రవర్తించేలా చేస్తుంది.

తరచుగా మనం ఖండించే తీర్పు ఇచ్చినప్పుడు, ఖండించిన తీర్పు యొక్క ప్రభావాన్ని బలపరిచే ప్రతిజ్ఞ కూడా చేస్తాము. ఒక ఉదాహరణ ఇలా కావచ్చు: 'నా తండ్రి నన్ను కొట్టారు (వాస్తవం)'; అతను కఠినుడు మరియు చెడ్డవాడు (తీర్పును ఖండిస్తూ); నేను పెద్దయ్యాక, నేను ఎప్పుడూ కఠినంగా ఉండను, నా పిల్లలను కొట్టను (ప్రతిజ్ఞ).

తాను పెద్దవాడై తాను స్వంత పిల్లలను కలిగి ఉన్నప్పుడు వారిని కొట్టకుండా ఆపలేక పోతున్నట్లు తెలుసుకుంటాడు. తన తండ్రికి వ్యతిరేకంగా ఖండిస్తూ చేసిన తీర్పు తనలో పనిచేసి తన తండ్రిని దేనివిషయమై ఖండించి తాను ఎప్పటికీ వాటిని చేయనని ప్రతిజ్ఞ చేశాడో అదే పని తననూ చేయిస్తుంది. ప్రమాణాలు ప్రతికూల పరిణామాలు కలిగి ఉంటాయి, అవి మన ఎంపికలను పరిమితం చేస్తాయి మరియు ప్రమాదకరమైనవి కావచ్చు (న్యాయాధిపతులు 11:29–35; మత్తయి 14:9). యేసు మనకు ఇలా చెబుతున్నాడు: *"ఎంతమాత్రము ఒట్టు పెట్టుకొనవద్దు!"* (మత్తయి 5:33-34ఎ). మనం చేసిన (మంచి లేదా చెడు) ప్రతిజ్ఞల విషయమై పశ్చాత్తాపం చెందవచ్చు, వాటిని త్యజించి, మనల్ని హాని చేయకుండా ఆపడానికి దేవుణ్ణి అడగవచ్చు.

కొన్నిసార్లు మన గురించి మనం ప్రతికూల అభిప్రాయం కలిగి ఇతర ప్రజలకంటే మనలను మనము తక్కువగా అంచనా వేసుకొంటాము. మనము వారివైపు

చూసి, వారి ఆలోచన మరియు మాట మన ఆలోచన మరియు మాటకంటె మెరుగైనదిగా భావిస్తాము. మనము వారిని 'పెద్ద వారగా' మరియు మనల్ని 'చిన్న వారగా' చూస్తాము. బైబిల్లో అలా చేయకూడదని, 'పక్షపాతము చూపకూడదని' దేవుడు మనల్ని హెచ్చరిస్తాడు.

దేవుడు మనపట్ల చాలా శ్రద్ధ కలిగి, మన జీవితాల్లో ప్రతికూల పరిస్థితులు కొనసాగాలని ఆయన కోరుకోవడం లేదు. మనము స్వస్థత మరియు పూర్తి విడుదల పొంది ఆయన సంపూర్ణ కృపను అనుభవించి ఆయన మనకొరకు ఉంచిన దీవెనలన్నిటిని అనుభవించాలని కోరుకుంటున్నాడు. మనం **ఎవరినైనా ఖండించినట్లైతే** వాటిని గుర్తించి పశ్చాత్తాపపడి, అవి మనపై మరియు ఇతరులపై తీసుకువచ్చిన అపవిత్రతలనుండి పరిశుద్ధ పరచుమని దేవుని అడగాలి. మనము ఇతరుల భక్తిహీనమైన ప్రవర్తనను అభినందించాలని దేవుడు కోరుటలేదు, కానీ వారేమైయున్నారో దానినిబట్టియే వారిని గౌరవించాలని ఆయన కోరుతున్నాడు. ఉదా: ఒకవేళ మన తల్లిదండ్రులు కూడా మనల్ని తీవ్రంగా బాధించి లేక విడిచిపెట్టినా, దేవుడు వారిద్వారా మనలను ఈ లోకములోనికి ఉద్భవింప చేసినందుకు మనము వారిని గౌరవించాలి. మన తోటి క్రైస్తవులను (తిరిగి జన్మించిన ప్రతి క్రైస్తవునిలో యేసుక్రీస్తు నివసిస్తున్నాడు) లేదా మన తోటి మానవులను గౌరవించాలి (మానవులు దేవుని ప్రతిరూపంలోతయారుచేయబడ్డారు). ఇతరలను ఖండిస్తూ తీర్చిన తీర్పులను

**ఎవరినైనా ఖండిస్తూ వారికి విరోదంగా తీర్పు తీర్చినట్లైతే మీరు పాటించాల్సిన ప్రార్థన గైడ్:**

- మీరు ఒకరిని కించపరచి/తీర్పు తీర్చినట్లైతే పశ్చాత్తాపం చెందండి.
- యేసు నామమున ఈ తీర్పులన్నిటిని విడిచిపెట్టండి.
- ఈ ఖండించే తీర్పుల ప్రతికూలపు ప్రభావాలను రద్దు చేయుమని దేవుని అడగండి.
- ప్రతిస్పందనగా మీరు చేసిన ప్రతిజ్ఞల నిమిత్తము పశ్చాత్తాపం చెందండి.
- దేవుడు ఆ వ్యక్తిని మరియు మిమ్మల్ని ఆశీర్వదించుమని అడగండి.
- యేసు ప్రభువుని మీ హృదయములోనికి తిరిగి రమ్మని పూర్తిగా పరిశుద్ధాత్మతో నింపమని అడగండి.

మనం చాలాకాలం మర్చిపోయి ఉండవచ్చు, కానీ వాటి యొక్క చెడు ఫలము మన జీవితాల్లో స్పష్టంగా కనిపించవచ్చు. చాలా తరచుగా ఖండించు తీర్పులను మన **బాల్యంలో** చేసి మనము దాని గురించి మర్చిపోయి ఉండవచ్చు, కానీ దాని పరిణామాలను పెద్దవారిగా అనుభవిస్తాము. పరిశుద్ధాత్మను ఆహ్వానించి వాటిని మనకు తెలియజేయమని అడిగినట్లైతే, తద్వారా మనము వాటి ప్రభావాలనుండి విముక్తి పొందవచ్చు.

ఇక్కడ గట్టిగా చేయుటకు మార్గదర్శపు ప్రార్థన.




**ఖండించు తీర్పులను విచ్ఛిన్నం చేయు ప్రార్థన**

"పరలోకమందున్న తండ్రి, ఇతరులలో తప్పుబట్టి మరియు వారికి వ్యతిరేకంగా ఖండిస్తూ తీర్పులను చేసినందుకు నేను దోషినని అంగీకరిస్తున్నాను. నేను ప్రత్యేకంగా ఒప్పుకుంటున్నాను... (ఇప్పుడు మీ **ప్రత్యేక** తీర్పులను, గట్టిగా, దేవుని ఎదుట ఒప్పుకొనుము. ప్రతి ఒక్కరి గురించి వివరంగా చెప్పుతూ దేవునియెదుట నిజాయితీగా ఉండండి). నేను ఈ పాపాన్ని తిరస్కరించి పశ్చాత్తాపం చెందుతున్నాను. నేను ఈ పాపము నుండి దూరంగా తిరుగుతూ నీ వైపుకు మరలుతున్నాను. దయచేసి నన్ను క్షమించండి.

" యేసు అధికారముగల నామములో, నేను ఈ తీర్పులను (వాటిని పేర్కొనుము) మరియు నేను చేసిన ప్రతిజ్ఞలను (వాటిని పేర్కొనుము) విచ్ఛిన్నం చేస్తున్నాను. నేను ఖండిస్తూ చేసిన నా అపరాధ తీర్పుల పరిణామాలను మరియు ప్రతిజ్ఞలను ఇప్పుడే నన్ను లేదా ఎవరినైనా ప్రభావితం చేయకుండా నిలిపివేయండి. పరలోకమందున్న తండ్రి, దయచేసి నన్ను క్షమించండి. దయచేసి యేసు రక్తముతో నన్ను శుభ్రపరచుము మరియు నన్ను చెడునుండి రక్షించుము. ప్రభువైన యేసు, దయచేసి నా హృదయము లోనికి వచ్చి పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపండి. నన్ను మార్చండి మరియు నన్ను పవిత్రంగా చేయండి.

"నేను దీవిస్తున్నాను (వ్యక్తి (లు) పేరు), యేసు నామంలో నేను ప్రార్థన చేస్తున్నాను. ఆమెన్."

# ప్రతికూల మాటల నుండి స్వేచ్ఛ



*"జీవమరణములు నాలుక వశము దానియందు ప్రీతిపడువారు దాని ఫలము తిందురు." (సామెతలు 18:21)*

*"ఇంపైన మాటలు తేనెపట్టువంటివి అవి ప్రాణమునకు మధురమైనవి యెముకలకు ఆరోగ్య కరమైనవి." (సామెతలు 16:24)*

*"నీ మాటలనుబట్టి నీతి మంతుడవని తీర్పునొందుదువు, నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పునొందుదువు." (మత్తయి 12:37)*

*"యేసు ఒక్కడి దగ్గరనే నిత్యజీవాన్నిచ్చే మాటలు ఉన్నాయి." (యోహాను 6:68)*

*"దీనితో (నాలుక) తండ్రియైన ప్రభువును స్తుతింతుము, దీనితోనే దేవుని పోలికెగా పుట్టిన మనుష్యులను శపింతుము." (యాకోబు 3:9)*

మాటలు శక్తివంతమైనవి. దేవుడు ఇలా అన్నాడు: *"వెలుగు కలుగునుగాక..."* మరియు విశ్వం ఉనికిలోకి వచ్చింది (ఆదికాండము 1:3ff). మనము మాట్లాడే మాటలు కూడా శక్తివంతమైనవి! అవి జీవం లేదా మరణం, ఆరోగ్యం లేదా అనారోగ్యం యొక్క శక్తిని కలిగి ఉంటాయి. ఆశ్చర్యం, మరియు జడిపించునవి కుడా, మనము చెప్పే ప్రతి **విషయానికి** అర్ధమున్నది.

సాతాను సహోదరులమీద నేరము మోపువాడని పేర్కొనబడ్డాడు. ప్రకటన 12:10 లో సాతాను మనలను నిందిస్తూ దేవుని ముందు నిలబడగలిగాడు అని మనకు చెప్తుంది. సాతాను పరలోకమునుండి త్రోయవేయబడినట్లు యేసు చూసాడు (లూకా 10:18; యెషయా 14:12-15; యెహెజ్కేలు 28:12-18). దేవుడు, తన తిరుగుబాటు కారణంగా సాతానును అతని సమక్షంలో నుండి బహిష్కరించాడు. దేవుడిలా ఉండాలన్న కోరిక, అతని తిరుగుబాటు, అది అతన్ని పరలోకము నుండి

బయటకు పారవేయబడుటకు కారణముగా మారింది. తను దేవుని ప్రజలకు వ్యతిరేకంగా ఆరోపణలు చేయడం కొనసాగుతుంది. మనము ఆయన సన్నిధిలోనికి వచ్చినప్పుడు క్రైస్తవ సహోదర సహోదరీలకు వ్యతిరేకంగా ఆరోపణలు చేస్తున్నప్పుడు దేవుడు దుఃఖిస్తాడు (1 దినవృత్తాంతములు 16:22). దేవుడు దీనిని సాతాను నుండి సహించలేదు కాబట్టి మన నుండి కూడా దీనిని సహించడు. మనం మనగురించి మరియు ఇతర వ్యక్తుల గురించి ప్రతికూలంగా మాట్లాడటం మానివేయాలి, బదులుగా మన ప్రతి ఒక్కరిలో క్రీస్తు ఉంటాడని గుర్తించాలి.

**సాక్ష్యం**
**నా మాటలు మరణాన్ని తెచ్చిపెట్టాయి**

"చాలా సంవత్సరాలుగా నేను నా వికలాంగ సహోదరుడికి ప్రధాన బాధ్యతలు వహించాను. కొన్నిసార్లు ఇది చాలా కష్టంగా ఉండినది. ఒకరోజు నేను అతనిపై చాలా విసుకు మరియు కోపంతో అన్నాను, 'నీవు ఎందుకు రోడ్డు మీదకి వెళ్ళి చనిపోవు?' ఐదు వారాల తరువాత అతన్ని ఒక కారు ఢీకొనగా తాను రోడ్డు మీద చనిపోయినప్పుడు, మరి ఇది నాకు ఎంతో బాధ కలిగించింది. నా మాటలు తన జీవితం మీద శాపంలా మారాయి."

కొన్నిసార్లు మనం ఏమి చేస్తున్నామో గ్రహించకుండానే అపవాదిని పొగుడుతుంటాము. ఒక కాపరి తన అనుభవం గురించి ఇలా వ్రాసాడు. దేవుడు ఆయనతో ఇలా అన్నాడు: *"నీ సంఘ సేవలో అపవాదికి ఎందుకు ప్రధాన స్థానాన్ని ఇస్తున్నావు? నా యెదుట ఎందుకు నీవు వానిని, వాని దెయ్యములను పూజించుచున్నావు?"* 'ఓ ప్రభువా' 'నేను ఎప్పుడు అలా చేయలేదు, మా సేవ అంతటిలో ఎల్లప్పుడూ నేను నిన్నే మొదట పెట్టాను!' *"కాదు" అన్నాడు దేవుడు.* మొదట మీరు *దయ్యాలను బంధిచి, వాటితో మాట్లాడి, వాటిని బహిష్కరిస్తారు, మరి అవి దీనిని ఆరాధనగ బావిస్తాయి.* మీ *నుండి ఈ ఆరాధనను పొందడానికి* దయ్యాలు చుట్టూ మైళ్ళ *నుండి వస్తాయి.* నన్ను *స్తుతించండి దెయ్యాల సంగతి నేను* చూసుకుంటాను*"*. ('మనమందరము స్తుతిద్దాం' జడ్సన్ కార్న్వాల్కా)

ఇది ఆ కాపరికి ఒక భయంకరమైన కనువిప్పుగా వుండినది మరియు ఇది మనకు ఒక హెచ్చరిక కూడా. మనము 'యేసుపై మన దృష్టిని నిలుపుటకు' ఇది

ఒక పాఠము, దేవుడు చేస్తున్నదానిపై మన దృష్టిని కేంద్రీకరించి, ఎల్లప్పుడు ఆయనను స్తుతిస్తూ ఉండండి మరియు శత్రువు సంగతి దేవుడు చూసుకుంటాడు (యూదా 9). అదే సూత్రం ప్రార్థనలో వర్తిస్తుంది.

*"మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్య మైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యాన ముంచుకొనుడి." (ఫిలిప్పీయులు 4:8)*

అన్ని పరిస్థితులలో దేవుణ్ణి స్తుతించుట విజయవంతమైన క్రైస్తవ జీవితానికి మూలమై ఉన్నది. దాని ప్రభావము దేవుని గూర్చిన మన అవగాహనను పెంచి, ఆయన ఎంత ఆశ్చర్యకరుడో, ఆయన ఇప్పటికే మనకు ఎంత చేసియున్నాడో మరియు అతనికి ఏమియు అసాధ్యము కాదని గుర్తింపచేయును. స్తుతి అపవాదిని ఓడిస్తుంది. ఇది ఆధ్యాత్మిక పోరాటంలో అత్యంత శక్తివంతమైన విధానము (కీర్తనలు 149:6-9).

"నాకు ఒక కల వచ్చింది అందులో నేను మూడు సార్లు 'హల్లెలుయ' అని చెప్పాను, తర్వాత దెయ్యం తన వెనుకవైపు పరుండి కదలలేక ఉండుట చూసాను. నేను నిద్రలేచినప్పుడు నా కల గురించి ఆలోచించాను మరియు నేను కష్టమైన పరిస్థితులలో ఉన్నపటికిని మూడుసార్లు హల్లెలూయ అని సులభంగా చెప్పగలిగానని గ్రహించాను."

మన మనస్సులకు, మన మాటలకు సృజనాత్మక సామర్థ్యం ఉంది; మన మనస్సులో మనం చూసేది నిజమవుతుంది.

ప్రతికూల మాటలు మరియు ఆలోచనలు మనలను అణచివేయుటకు అపవాదికి అవకాశమిస్తుంది అలాగే మనము ఎవరిగూర్చి ప్రతికూలంగా మాట్లాడుతామో లేదా ఆలోచిస్తామో వారిని కూడా అణచివేయుటకు అవకాశ మిస్తుంది. మనం ఎంత ఎక్కువగా మంచి విషయాల గూర్చి ఆలోచిస్తామో, మన ధ్యానాన్ని అంత ఎక్కువగా వాటివైపు పురికొల్పుతాయి. కరోల్ మరియు జాన్ ఆర్నాట్ వారి పుస్తకం 'కృప మరియు

క్షమించుటలో', తన సొంత జీవితాన్ని అధ్యయనం చేసిన ఒక పాస్టర్ గురించి ప్రస్తావించారు మరియు తన రోజువారీ ఆలోచనలలో కనీసం 80% ప్రతికూల, అపాయకరమైన మరియు విమర్శనాత్మమైనవని కనుగొన్నారు. కేవలం 20% మాత్రమే ప్రబావితమైనవి. ఆ తర్వాత ఇదే చాలామంది విషయములో కూడ నిజమని తను గ్రహించాడు. మనం మనగూర్చిగాని ఇతరులగూర్చి గాని లేదా పరిస్థితులగూర్చి గాని ప్రతికూల విషయాలను చెపుతున్నప్పుడు, మనం సాతాను పనిని వానికి చేస్తున్నాము. (ప్రకటన 12:9-11).

*"నేను మీతో చెప్పునదేమనగా తన సహోదరునిమీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పు వాడు మహా సభకు లోనగును; ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును." (మత్తయి 5:22)*

**మీరు ప్రతికూల మాటలు మాట్లాడినట్లయితే ఉపయోగించాల్సిన ప్రార్థన మార్గదర్శిని:**

- ప్రతికూల మాటలు పలికినందుకు పశ్చాత్తాపపడి మిమ్ముకు మార్చమని దేవుని అడగండి.
- యేసు నామంలో, మీ గురించి లేదా ఇతరులపై మీరు మాట్లాడిన ప్రతి ప్రతికూల, విమర్శనాత్మక మాటల్ని విసర్జించి విచ్ఛిన్నం చేయండి.
- దానికి బదులుగా ఆశీర్వచనం పలకండి.
- యేసును మీ హృదయములోనికి తిరిగి రమ్మని ఆహ్వానించి మిమ్మును పూర్తిగా పరిశుద్ధాత్మతో నింపమని అడగండి.

మన మనస్సులకు శిక్షణ ఇవ్వడానికి మరియు మన వైఖరులు మరియు ప్రసంగాలను సానుకూలమని నిర్ధారించడానికి మన భాషలను మనం అభ్యసించుకోవాలి. మనుషులను నిందించుటకు బదులుగా మనం ఒకరినొకరు ఆశీర్వదించాలి, గౌరవించాలి, ప్రోత్సహించాలి మరియు విశ్వాసంతో నిర్మించుకోవాలి; మన్నించాలి కానీ నిందమోపకూడదు. మన ప్రార్థనలో అలాగే మన దైనందిన జీవితాల్లో మరియు సంభాషణలో ఇది మన విధానమై ఉండాలి.

ఇప్పుడే మనల్ని శుద్ధి చేయమని కోరుకునే ప్రత్యేకమైన

సంఘటనలేమైనా ఉన్నట్లయితే చూపించమని మనము ప్రభువును అడగవచ్చు.

క్రింది ప్రార్థనను బిగ్గరగా ప్రార్థించవచ్చు.

**నేను మాట్లాడిన ప్రతికూల మాటల విషయమై పశ్చాత్తాప ప్రార్థన**



"తండ్రియైన దేవా, నేను నా సహోదరులను నిందిస్తూ ఉండినానని ఒప్పుకొనుచున్నను. తీర్పు తీర్చి విమర్శించడం ద్వారా నన్ను మరియు నా తోటి క్రైస్తవులను నేను అగౌరవపరిచాను. వారికి విరోదంగా ప్రార్థిస్తూ, వారి గురించి నీకు మొర పెట్టాను. దయచేసి నన్ను క్షమించండి. (ప్రత్యేకమైన మాటలు మరియు సంఘటనలు కోసం మిమ్ముని క్షమించమని దేవుని అడగండి ...). నేను పశ్చాత్తాపపడుచున్నాను. నేను మారాలనుకుంటున్నాను, దయచేసి నన్ను మార్చండి. నేను శపించకుండా ఆశీర్వదించునట్లు నాకు సహాయం చేయండి, తద్వారా నేను నాశనకరమైన మాటలు కాదుగాని జీవింపచేసే మాటలు మాట్లాడుతాను.

"యేసు అధికారముగల నామములో నేను నాకును, ఇతరులకును వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతికూల ఆలోచనలు మరియు మాటలు నేను విచ్ఛిన్నం చేస్తున్నాను. పరలోకమందున్న తండ్రి, దయచేసి యేసు యొక్క రక్తములో ఈ ప్రతికూల మాటలు మరియు వాటి పరిణామాలను కడగండి మరియు చెడునుండి మమ్మును రక్షించుము. దయచేసి నా హృదయంలోకి వచ్చి పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపండి. యేసు నామమున. ఆమెన్."

తల్లిదండ్రులు తరచూ తమ పిల్లలకు హాని కలిగించే విషయాలను చెబుతారు. ఉదాహరణకు, 'మీరు పుట్టకుండాఉంటే బాగుండేది' లేదా 'మీరు సోమరివాళ్ళు, మీ జీవితం ఎందుకు పనికి రాకుండా పోతుంది'.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు యజమానులు మనపై అధికారం గలిగి ఉన్న వ్యక్తులు తరచుగా వారి ప్రతికూల మాటలు, ముఖ్యంగా, మనము యువకులైనప్పుడు మనల్ని తీవ్రంగా గాయపరుస్తాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను పెంపుడు జంతువుల పేర్లు పెట్టి పిలవటం కూడా వారి పిల్లల జీవితంపై శాపంలా ఉండవచ్చు. ఉపాధ్యాయులు కూడా వ్యతిరేకమైన మాటల ద్వారా మనల్ని గాయపరచి ఉండవచ్చు.

మనల్ని ఖండించి మనపై ప్రతికూల మాటలు పలికిన వాళ్ళందరినీ క్షమించాలి. మన జీవితాల్లో శాపాలుగా మారిన ప్రతి ప్రతికూల మాటలను యేసు నామమున విచ్ఛిన్నం చేయాలి మరియు వాటియొక్క పరిణామాల నుండి మనల్ని శుద్ధి చేయమని దేవుని అడగాలి.

**సాక్ష్యం**

**యేసు ఒక సంబంధాన్ని పునరుద్ధరించాడు**

"కొన్ని సంవత్సరాలుగా దీర్ఘకాలిక అలసటతో అనారోగ్యంతో ఉన్న ఒక వ్యక్తితో మేము ప్రార్థించినాము. ఎవరైనా అతనిపై ప్రతికూల మాటలు మాట్లాడినారా అని మేము అడిగినప్పుడు, తను జ్ఞాపకం చేసుకొని, తన తండ్రి: 'నీ జీవితంలో ఎన్నడూ పైకి రావు అన్నట్లు' గుర్తుతెచ్చుకున్నాడు. ఈ మాటలు తన జీవితములో శాపంలా మారాయి. ఆ మనిషి తన తండ్రిని క్షమించి అతనిని దీవించాడు. మూడు రోజుల తర్వాత ఆ మనిషి యొక్క తండ్రి యేసు గురించి ఒక దర్శనాన్ని చూచాడు మరియు అతనికి ఆయనతో సంబంధం లేదని గ్రహించాడు. అతను పశ్చాత్తాపపడి యేసును తన హృదయములోనికి ఆహ్వానించాడు, తాను 'తిరిగి జన్మించాడు' మరియు వారి సంబంధం కుదుటుపడింది."

కొన్నిసార్లు మనలను గాయపరిచేది మనతో మాట్లాడిన ప్రతికూల మాటలు కాదు.

ఏ మాటలు మాట్లాడకుండా, మౌనం లేదా ప్రోత్సాహం లేకపోవటం వలన గాయపడవచ్చు. ఉదాహరణకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా భార్య లేక భర్త మీతో మాట్లాడకుండా మీతో నిశ్శబ్దంగా వ్యవహరించి నట్లైతే, మీకు

విలువలేదని అనిపించవచ్చు, మీతో మాట్లాడటకు అర్హులు కాదని మరియు మీరు ఒక వ్యక్తిగా విలువ లేనివారని భావిస్తారు.

మనం ప్రోత్సాహాన్ని పొందనప్పుడు అది తీవ్రంగా గాయ పర్చ గలదు. ఉదాహరణకు, ఒక బిడ్డ పరీక్ష ఫలితం సగటు 92% అయితే వారి తండ్రి నుండి ప్రతిస్పందన:

'మీ సోదరునికి 96% వచ్చింది,' లేదా బహుశా మీ తండ్రి నుండి మీ అద్భుతమైన పరీక్ష ఫలితానికి ఏ వ్యాఖ్యను లేదు. అది మీరు ముఖ్యులు కాదని, మీయందు తనకు ఆసక్తి లేదని మీకు అనిపించవచ్చు. ఇది చాలా బాధ కలిగించ వచ్చు. ముఖ్యమైన దేమనగా ఆ వ్యక్తిని క్షమించడమే, లేదా మీరు వారిని క్షమించుటకు సహాయం చేయమని దేవుని అడుగండి.

కొన్నిసార్లు మనలను మనం తప్పుగా విమర్శించుకుంటాము (లూకా 18:9–14 లోని పరిసయ్యున్ని లాగే). కొన్నిసార్లు మన గురించి మన స్వంత మాటలు లేదా ఆలోచనలు చాలా ప్రతికూలంగా ఉంటాయి. ఉదాహరణకు 'నేను నిరుపయోగిని' లేదా 'నేను చనిపోతే బాగుండేది'. ఈ ఆలోచనలు లేదా మాటలు మన జీవితాలపై శాపంగా పనిచేస్తాయి మరియు నిరాశ లేదా ఆత్మహత్య ఆలోచనలు వంటివి అనారోగ్యానికి గురిచేస్తాయి. స్వీయతీర్పులు అంటే మనల్ని మనం తక్కువగా అంచనా వేసికోవడము లేదా మనల్ని మనము ఎక్కువగా అంచనా

**ఎవరైనా మీపై ప్రతికూల మాటలు మాట్లాడినట్లయితే వాడవలసిన ప్రార్థన గైడ్:**

- మిమ్మల్ని గూర్చి చెడుగా చెప్పుట ద్వారా కలిగిన గాయము నిమిత్తము ఆ వ్యక్తి (ల) ను మీరు క్షమించాలి.
- మీరు చేసిన పాపపు ప్రతిస్పందన విషయమై పశ్చాత్తాపం చెందాలి.
- యేసు నామమున, మీపై పలుకబడ్డ ప్రతి ప్రతికూల మాట యొక్క శక్తిని విచ్ఛిన్నం చేయాలి.
- మిమ్మల్ని శపించువారిని ఆశీర్వదించండి.
- నీ హృదయములోనికి తిరిగి రావాలని యేసును ఆహ్వానించి, పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపమని అడగండి.

వేసికోవడము (అహంకారం) లాంటి విషయాల నిమిత్తము పశ్చాత్తాపం చెందాలి మరియు యేసు యొక్క అధికారంలో వాటి ప్రతికూల ప్రభావాల నుండి మనల్ని మనం విడిపించుకోగలము.

ఈ ప్రార్థన బిగ్గరగా, హృదయ పూర్వకంగా చేయవచ్చు.



**ఎవరైనా నాపై ప్రతికూల మాటలు మాట్లాడినట్లయితే వాటి ప్రభావమునుండి విడుదల పొందుటకు చేయు ప్రార్థన**

"ప్రియమైన పరలోకపు తండ్రి, ప్రతికూల మాటలు నాకు వ్యతిరేకంగా మాట్లాడబడ్డయని యేసు నామమున నేను అంగీకరిస్తున్నాను (నీకు వ్యతిరేకంగా మాట్లాడబడిన ప్రత్యేకమైన మాటలు గురించి దేవునికి చెప్పండి...). నేను క్షమించాను ... (సానుకూలమైనవి మాట్లాడవలసినవి మాట్లాడకుండా వ్యతిరేకంగా మాట్లాడిన వారి పేర్లు చెప్పండి). తండ్రీ, పాపానికి బాధ్యుడనైన నన్ను దయచేసి క్షమించండి (మీ పాపపు చర్యల గురించి దేవునికి చెప్పండి ...).

"వ్యతిరేకమైన మాటలద్వారా నా జీవితములో ఉన్న శాపాలు యేసు అధికారముగల నామములో తొలగి విచ్చిన్నమవునుగాక. తండ్రీ, వాటి పర్యవసానాల నుండి నన్ను విడుదల చేయమని అడుగుచున్నాను. దయచేసి యేసు రక్తంతో నన్ను కడిగి పవిత్రపరచండి మరియు చెడు నుండి నన్ను విడిపించండి. నేను ఆశీర్వదించుచున్నాను (వ్యక్తి పేరు). దయచేసి నా హృదయములోనికి వచ్చి పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపండి. యేసు నామములో. ఆమెన్."

అనుబంధంలో, క్రీస్తులో మనము ఎవరమో దాని గురించి కొన్ని లేఖనాల జాబితా ఉంది. ఈ లేఖనాలను ధ్యానించడానికి మరియు మన కోసం మరియు ఇతర విశ్వాసుల కోసం ప్రార్థించడానికి, ఇది మన విశ్వాసాన్ని పెంచుతుంది.

**సాక్ష్యం**

**నా స్నేహితురాలికి సహాయము చేయడానికి యేసు నన్ను వాడుకున్నాడు**

"నేను ఈ ప్రార్థనలను నా స్నేహితురాలికి ఉపయోగించుకున్నాను. ఆమె జీవితంలో సమస్యాత్మకమైన పరిస్థితుల ద్వారా ప్రార్థిస్తున్నప్పుడు ఆమె ముఖం ప్రకాశవంతంగా మారటం నేను చూసాను. నేను ఆమెతో చెప్పలేదు కాని ఒక పెద్ద భారం తీసివేయబడినట్లు తాను గ్రహించినట్లు ఆమె చెప్పింది.

# డబ్బు సమస్యలు నుండి విడుదల



*"ధనవంతులగుటకు అపేక్షించు వారు శోధనలోను, ఉరిలోను, అవివేక యుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును. ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానాబాధలతో తమ్ముకను తామే పొడుచు కొనిరి. దైవజనుడా, నీవైతే వీటివి విసర్జించి, నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వికమును సంపా దించుకొనుటకు ప్రయాసపడుము." (1 తిమోతి 6:9-10)*

యేసు ఉపమానాలలో తరచూ డబ్బు మరియు ఆస్తుల గురించి మాట్లాడాడు. డబ్బు పట్ల మనిషి యొక్క వైఖరి అతనికి తెలుసు, కాని దానిపై ఆయన దృక్పథాన్ని మనం తెలుసుకోవాలని ఆయన కోరుకుంటాడు. మనందరికీ మనుగడ కోసం డబ్బు కావాలి కాని డబ్బు ప్రేమ వినాశనానికి దారితీస్తుంది.మనము దేవుణ్ణి నమ్మినప్పుడు, మనకు అవసరమైన ప్రతిదాన్ని ఆయన మనకిస్తాడు మరియు మనకున్న దాని అంతటితో ఆయనను ప్రేమించాలని ఆయన కోరుతున్నాడు. మారవలసిన వ్యక్తి యొక్క చివరి భాగం వారి జేబు అని కొందరు అంటున్నారు! డబ్బు కంటే దేవుణ్ణి విశ్వసించడం మనం నేర్చుకునే చివరి విషయం కావచ్చు.

దీని గురించి సరిఅయిన ఆలోచన లేనందున మనము అనేక లేఖనాలను పట్టించుకోము ఎందుకంటే మనలో లోతైన లోక ఆలోచనలు పాతుకున్నాయి. మనము దేవుని కంటే శ్రేయస్సును వెంబడించునప్పుడు, ఇది ఎల్లప్పుడూ మనకు సమస్యలు తెస్తుంది. డబ్బు, చాలా డబ్బు కలిగియుండుటలో కూడా తప్పేమియు లేదు, దేవుని ఉద్దేశ్యం మన పట్ల ఏమనగా దాతృత్వము గలిగి

ఉండుటయే, అవసరములో ఉన్నవారికి సహాయపడట మరియు దేవుని రాజ్య విస్తరణలో ఉపయోగించుకోవడమే. (మత్తయి 25:34-46; లూకా 12:33-34; యాకోబు 5:1-6).

దశమభాగము అబ్రాహాముచే స్థాపింపబడ్డ మూలసూత్రము (ఆదికాండము 14:20), యాకోబు దాని కొనసాగించాడు (ఆదికాండము 28:22) మరియు మోషే ద్వారా ధర్మశాస్త్రంలో చేర్చబడినది (లేవీయకాండము 27:30-32). పాత నిబంధనలో, ప్రజలు మొదటి 10% పంటలు, లేదా వారు పండించిన ఫలములు సంపాదించిన డబ్బు మరియు వారు పొందిన ప్రతిదీ దేవునికి సమర్పించారు. దశమభాగము పవిత్రమైనది మరియు దేవునికి చెందినది. దశమభాగము కనీసం 10% చెల్లించుటే.

మనము దేవుని దయ యొక్క సువార్త ద్వారా చాలా దీవెనలు పొందుకున్నాము కావున మనము ఎప్పుడూ 10% కంటే తక్కువ ఇవ్వాలని కలలు కనకూడదు.

(డన్కన్ వాట్కిన్సన్, IRNET, 2014)

"యేసు, *"కైసరువి కైసరునకును, దేవునివి దేవునికిని చెల్లించుడని వారితో చెప్పెను." (మత్తయి 22:21; మార్కు 12:17; లూకా 20:25)*

ఒక బోధకుడు ఇలా అన్నాడు: 'దశమభాగము ఈ భూమ్మీద జీవించి గాలినిపీల్చుకొనేందుకు మనము చెల్లించు ఇంటి అద్దె!' ఈ 10% కంటే మనము దేవునికి చెల్లించునవి ఏవైనను అవి కానుకలు. దేవుడు ఈ అర్పణలనుఆశీర్వదిస్తాడు, మరియు దశమభాగములు,అర్పణలను అర్పించు వారికి సమృద్ధిగా ఉంటుంది. ఈ గ్రంథకర్తల అనుభవంలో, దాదాపుగా వారు కలసిన క్రైస్తవులందరు ఎవరైతే ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నట్టుగా చెప్పినారో, వారు పన్ను చెల్లించే ముందు కనీసము 10% దశమభాగము చెల్లించనటువంటివారే. ఆర్థిక సంక్షోభంలో ఉన్న క్రైస్తవ సేవ సంస్థలు, వారి సేవ సంస్థల యొక్క 10% లాభాన్ని దశమభాగముగ తమ సొంత సంబంధము కాని సేవ సంస్థలకు ఇవ్వనందు చేతనే సమస్యలు ఎదుర్కొంటున్నారు. లోకపు

ఆలోచన ఏమనగా మేమివ్వలేము కాబట్టి మేము దశమభాగము చెల్లించము. కానీ దేవునికి ఆయన దశమభాగాన్ని ఇవ్వకపోవడాన్నిబట్టి, తన చేతి కాపుదల మనమీది నుండి ఎత్తివేయబడుతుంది, తద్వారా మన డబ్బు అంతగా పనికిరాదు. ఉదాహరణకు, పరికరాలు విచ్ఛిన్నమవుతాయి, ఆహారం చెడిపోతుంది మరియు అప్పులు పెరుగుతాయి. సహజమైన వాటితో జీవించడానికి మనకు నిజంగా తగినంత డబ్బు లేకపోయినా, మనం మొదట ఆయనకు తిరిగి ఇస్తే సరిపోతుందని దేవుడు చెప్పాడు.

**దశమభాగాన్ని ఎలా గణించుట**

మీ మొత్తం ఆదాయం రావడానికి ఈ వారం/నెలలో మీ మొత్తం ఆదాయాన్ని జోడించండి, Rs 5,000 అని అనుకోనండి

[మీరు ఒక వ్యాపారి అయితే, ఈ వారం/నెల మొత్తం లాభం తీసికొనండి]

మొత్తం ఆదాయాన్ని తీసుకోండి మరియు 10 ద్వారా విభజించండి

Rs 5,000/10 = Rs 500

ఈ ఉదాహరణలో, దశమభాగము Rs 500

మీరు హాజరయ్యే స్థానిక చర్చికి మీ దశమభాగాన్ని చెల్లించవలసి ఉంటుంది.

*"అయితే మీరు నా యొద్ద పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి. ఈ జనులందరును నాయొద్ద దొంగిలుచునే యున్నారు, మీరు శాపగ్రస్తులై యున్నారు. నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు..." (మలాకీ 3:8-12)*

బైబిలులో ఈ ఒక్క వచనంలో మాత్రమే దేవుడు అతనిని పరీక్షించడానికి మనల్ని ఆహ్వానిస్తున్నాడు.

['నిధి' అనగా మనము హాజరయ్యే మందిరము; మనము ఆధ్యాత్మికంగా పోషింపబడుచున్న స్థలము (ద్వితీయోపదేశకాండము 14:22-23).]

దయచేసి మనం 'సువార్త శ్రేయస్సును' ప్రోత్సహించడమే కాదు, దేవుని వాక్యానికి విధేయత చూపడం అని గమనించండి. మనము దేవుని ముందు నిజాయితీగా ఉండాలి. మనము దశమభాగము ఇయ్యకుండినట్లైతే, మనం దాని విషయమై పశ్చాత్తాపం చెంది, ఆయన్ని దొంగిలినందుకు మన్నించమని దేవుని అడుగాలి. ఆ తరువాత మనము హాజరవుతున్న మందిరానికి మన 10% మొత్తం (స్థూల) ఆదాయము (పన్ను లేదా ఇతర మినహాయింపుల ముందు) ఇవ్వాలి.



**దశమభాగము చెల్లించనందుకు చేయవలసిన పశ్చాత్తాప ప్రార్థ**[6]

పరలోకమందున్న ప్రియమైన తండ్రి, నేను కలిగి ఉన్నదంతయు నీ ఎలన కలిగినది. నీవు నాకు ఇచ్చిన దాని అంతటికై నీకు కృతజ్ఞతలు చెల్లించుకుంటున్నాను. దశమభాగము పవిత్రమైనదనియు మరియు అది నీది అని ఇప్పుడు నేను అర్థం చేసుకున్నాను. నేను నీ దశమభాగాన్ని నీకు తిరిగి చెల్లించలేదని ఒప్పుకుంటున్నాను (మలాకీ 3). వాస్తవంగా నీకు చెందిన దశమభాగాన్ని అట్టిపెట్టుకున్నందుకు పశ్చాత్తాపపడి నన్ను క్షమించమని కోరుతున్నాను. యేసు నామంలో ఉన్న అధికారాన్ని బట్టి నా మీద ఉన్న ప్రతి శాపాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాను. ఇప్పటి నుండి నేను నా మొత్తం ఆదాయంపై దశమభాగాన్ని చెల్లిస్తానని ఒప్పందం చేస్తున్నాను, దయచేసి దీనిని చేయటానికి సహాయం చెయ్యండి. నా గతం నుండి నేను చెల్లించని దశమభాగాల విషయమై నీ కృపచేత నన్ను నేను ఇప్పుడు విడుదల చేసుకుంటున్నాను. తండ్రి నీకు ధన్యవాదాలు. దయచేసి నన్ను ప్రతి విషయములో ఆశీర్వదించి ఇతరులకు మరియు నీ రాజ్య ప్రయోజనాల కోసం ఇది మొదలుకొని దయచేసి ఆర్థికంగా ఆశీర్వాదించుమని కోరుతున్నాను. యేసు నామంలో. ఆమెన్."

[6] క్లివ్ పిక్: ది రివిలేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ రెన్యువల్, 1998, న్యూ వైన్ మినిస్ట్రీస్.

అదేవిధంగా, మన ఆర్థిక వ్యవహారాలన్నిటిలో నిజాయితీగా ఉండాలని, ఇతరులకు అచ్చి ఉన్న దానిని చెల్లించి మరియు లంచాలు చెల్లించకూడదని దేవుడు కోరుతున్నాడు.

లోకము దశమభాగము విషయమై కలిగిఉన్న ఆలోచనకంటే క్రొత్త నిబంధన మాదిరి మరింత సవాలుగా ఉంది. యేసు జనసమూహాలకు మిమ్మును అడుగు వారికి ఇమ్మని (మత్తయి 5:42; లూకా 6:30) మరియు *"తమ ఆస్తిని అమ్మి అవసరమైనవారికి ఇవ్వాలని"* (లూకా 12:33) చెప్పాడు. అతను ఒక ధనికుడైన యువకుడితో, తనకున్న ఆస్తి అంతటిని అమ్మి బీదలకిమ్మని చెప్పాడు. (మార్కు 10:21; లూకా 18:22).

మీరు దేవునికి ఉత్తమమైనది ఇవ్వండి. నీవు దేవునికి ఇచ్చినదానిని విస్తరింపజేసి తిరిగి దానిని నీకు ఇస్తాడు, అది ప్రేమ, విశ్వాసం, ధనం లేదా ఇతర మంచి విషయము, ఏదైనా కావచ్చు. ఆయన మీకు ఇప్పుడే ఒక అద్భుతాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నారు.
(ఓరల్ రోబెర్ట్స్, మిరకిల్స్ అఫ్ సీడ్ ఫెయిత్, 1982)

ఆదిమ సంఘ సమాజం వారికున్నదంతయు పంచుకున్నారు కాబట్టి వారికెవ్వరికి కొదువ లేకుండినది (అపొస్తలుల కార్యములు 2:45). లేఖనాలు కూడా మనల్ని ఇట్టి స్వభావాన్ని కలిగి ఉండాలని ప్రోత్సహిస్తాయి (2 కొరింథీయులకు 8:11-15 మరియు 9:7-15; 1 యోహాను 3:17). మనం దశమభాగము చెల్లించడము నేర్చుకున్నప్పుడు, ఇతరులకు మరింత ఉదారంగా ఉండటం గురించి దేవుడు మనలను సవాలు చేస్తాడు.

"సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును. సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించు కొనిన ప్రకారము ఇయ్య వలెను; దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును. మరియు అన్నిటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధిగలవారై

ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు దేవుడు మీయెడల సమస్త విధములైన కృపను విస్తరింపచేయగలడు." (2 కొరింథీయులు 9:6-8)

చాలామంది క్రైస్తవులు అప్పులు కలిగి ఉన్నారు మరియు దీనిని సాధారణ జీవితంలో భాగంగా భావిస్తారు, కానీ ఇది లోకపరమైన ఆలోచన. ముఖ్యంగా ఊహించని ఖర్చులు లేదా ఉద్యోగ నష్టం కారణంగా ప్రజలు అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితులు ఉన్నాయి. అప్పులు చేయవద్దని బైబిలు చెబుతుంది: "ఏమియు ఎవనికిని అచ్చియుండవద్దు" (రోమీయులు 13:8) లేదా మనము దేవుని సేవకుడిగాకాక అప్పిచ్చినవానికి దాసులుగా మారవచ్చు (సామెతలు 22:7). అప్పు నిరాశకు దారితీస్తుంది. చాలా ఆత్మహత్యలు అప్పుకు సంబందించినవి. మనకు అవసరమైనదాన్ని ఇవ్వడానికి దేవుని నమ్ముకొని, మనకు ఇచ్చిన వనరుల విషయమై మనము మంచి గృహనిర్వాహకులుగా ఉండటం నేర్చుకోవాలి, (ఫిలిప్పీయులకు 4:6). దురాశ మరియు డబ్బుపై ప్రేమ వల్ల మరియు ఆస్తులనుబట్టి కలిగే రుణాలు మనకు ఉంటే, మనం పశ్చాత్తాపపడి మనల్ని క్షమించమని దేవుని అడగాలి. అప్పుడు ఉద్దేశపూర్వకంగా అట్టి రుణాలను చెల్లించుటకై దేవుని సహాయాన్ని అడిగి వాటిని త్వరగా చెల్లించడానికి ప్రయత్నించండి.

**సాక్ష్యం**
**ఆశీర్వాదానికి కారణంగా మారుట**

"మొత్తం దశమభాగం పవిత్రమని అది ప్రత్యేకంగా దేవునికి చెందినదని మరియు అది స్థానిక సంఘానికి ఇవ్వాలని 14 సంవత్సరాల క్రితం నేను తెలుసుకున్నాను. నేను పశ్చాత్తాపపడి దశమభాగాన్ని సరిగా ఇవ్వడము ప్రారంభించాను. ఆ సమయంలో నేను తీవ్ర అప్పుల్లో ఉన్నాను మరియు నా వివాహం చిన్నా భిన్నముగా ఉండినది. ఇప్పుడు నా వివాహం బలంగా ఉంది మరియు మేము ఇక రుణమేమీయు లేక ఉన్నాము. మేము ఇతరలకు అనేక అప్పులోనుండి బైటికి రాడానికి సహాయపడి వారికి దేవుడు నిర్ణయించిన స్థానములోకి వచ్చుటకు సహాయం చేయగలిగాము."

"మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు". (మత్తయి 6:24)

అప్పులు లేకుండా ఉండటానికి మనము మన ఖర్చులను తక్కువగా ఉంచుకోవాలి, మనకు నిజంగా ఏమి అవసరమో కేవలం వాటిని మాత్రమే కొనుగోలు చేయాలి కానీ మనకు కావాల్సినదంత కాదు. మనము కొనుగోలు చేయగలిగిన దానికంటే ఎక్కువగా కొనుగోలు చేయకూడదు. "నీ పొరుగు వానిదగు దేనినైనను ఆశింప కూడదు" (నిర్గమకాండము 20:17). మనకు ఉన్నదానికంటే నిజముగా ఎక్కువ ఖరీదైనది కావాల్సి వస్తే దానికి తగినంత నిధులు కలిగి ఉన్నంతవరకు ప్రతిరోజు లేదా ప్రతిసారీ డబ్బును పక్కనపెట్టి ఆ కొనుగోలు కోసం ఆదా చేసుకోవాలి.


"కాబట్టి మీరు అన్నిటికంటే ఎక్కువగా దేవుని రాజ్యమును వెదకుడి; యదార్థంగా జీవించుడి, అప్పుడు మీకు కావలసినవన్నియూ దేవుడనుగ్రహిస్తాడు" అని బైబిలు మనతో చెప్తుంది. (మత్తయి 6:19-34 ముఖ్యంగా 6:33). మనలో మార్పు రావాల్సిఉంది, ఎందుకంటే మనలో చాలామంది ఈ విషయాలలో లోకరీతిగా ఆలోచిస్తున్నారు కాబట్టి. కానీ దేవుడు ఇచ్చిన వాగ్దానాన్ని ఆధారము చేసికొని విధేయత మరియు విశ్వాసముతో బయటికి వెళ్ళినప్పుడు, ఆయన మనతో ఉండి మనల్ని చూసుకుంటాడు మరియు ఆయనలో మనకు అవసరమైనవన్నియూ కలిగి ఉంటాము. (కీర్తన 23:1).

> దేవుని పని దేవుని మార్గంలో చేసినట్లైతే దేవుని వనరులు మనకు తక్కువ కావు.
>
> (హడ్సన్ టేలర్)

క్రొత్త నిబంధన సువార్త వ్యాప్తి చెందడానికి దాతృత్వముగా దోహదపడమని మనకు చెబుతుంది. మనలో చాలామంది దీనిని చేయరు ఎందుకంటే భవిష్యత్తులో మనకు తగినంత డబ్బు ఉండదేమో అని మనము భయపడుతాము.

దేవుని దృక్పథం ఏమిటంటే మనము చాలా తక్కువ ఇవ్వడానికి భయపడాలి (యాకోబు 5:1-6; 3 యోహాను 5-8).

# దైవిక స్వాస్థ్యమును తిరిగి పొందుకొనుట



చాల మంది వారి తల్లి తండ్రులు లాగా కానీ లేదా ఎవరో ఒక బంధువువలె కనిపిస్తారు. శారీర పోలికలు మరియు ఆత్మీయ లక్షణాలు వంశ పారంపర్యంగా వస్తాయి. మనము ఎన్నో పద్ధతులు మరియు లక్షణాలు మన తల్లితండ్రుల నుండి నేర్చుకుంటాము మరియు పొందుకుంటాము. దేవుడు దీనిని మంచి కోసం ఉద్దేశించాడు కాని చెడు లక్షణాలు అదే విధంగా సంక్రమించాయి. భాషలు నేర్చుకోవడాలు లేదా సహాయం చేసే తత్త్వం వంటి సామర్థ్యాలు కుటుంబాలలో కనిపిస్తాయి. కానీ, నిర్దిష్ట సమస్యలు లేదా పాపాలకు సంబంధించిన ధోరణులు (ఉదా: లైంగిక పాపం, ఆర్థిక నాశనము, మద్యపానం మరియు కొన్ని అనారోగ్యాలు) తరచుగా వంశ పారంపర్యంగా వస్తాయి మరియు వారసత్వంగా లేదా 'తరతరాలుగా' ఉండవచ్చు.

అన్ని పాపములు తరాలుగా వస్తుంది అని అనవచ్చు, ఎందుకనగా ఆదాము హవ్వలతో మొదలై అనేక తరములనుండి మనందరికీ వచ్చింది. మన పూర్వికులు ఒప్పుకొనని పాపము (తరాల పాపము) వారి వారసులను ప్రభావితం చేసి వారు అదే విధమైనటువంటి పాపములో పడేలా చేయవచ్చు.

దేవుని ధర్మశాస్త్రాన్ని అతిక్రమించినపుడు మరియు పాపం సంభవించినప్పుడు, ఆ వ్యక్తిపై శాపం పడవచ్చు, అది వారి వారసులతో సహా వారి బంధువులపై కూడా పడవచ్చు.

పాపం (విగ్రహారాధన) చేసినవారికి 3-4 తరాలవరకు ప్రతికూల పర్యవసానాలు (శాపం) మరియు విధేయత కలిగినవారికి 1000 తరాలవరకు శ్రేష్ఠమైన దీవెనలు

ఉంటాయని పది ఆజ్ఞలు చెబుతున్నాయి (నిర్గమకాండము 20:4-6). లైంగిక పాపం 10 తరాల వరకు ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది (ద్వితీయోపదేశకాండము 23:2).

దేవుడు మంచివాడు, వాత్సల్యముకలవాడు మరియు ప్రేమామయుడు. పాపం వలన మనం ఆయననుండి విడిపోవాలని ఆయన కోరుకోడు. మన పాపం లేదా మన యొక్క శాపాలు లేదా ప్రతికూల పరిణామాల క్రింద మనం బాధపడటం ఆయన ఇష్టపడడు  కానీ మనకు మనమే సహాయము చేసుకోలేకున్నాము అందుకనే ఆయనే సమాధానం అనుగ్రహించాడు, యేసే ఆ సమాధానం.

బైబిల్లో దేవుడు చెప్పునదేమనగా, *"రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదు."* (హెబ్రీయులకు 9:22). పాపము అదృశ్యం కాదు (నెహెమ్యా 1:6-7). మన మంచితనము ద్వారా లేదా దానిని మరిచిపోవుట ద్వారా పాపాన్ని వదిలించుకోలేము.  ఒకే ఒక మార్గమేమనగా, మన పాపాలను ఆయన మీద వేసుకున్న యేసుపై విశ్వసించి మరియు నమ్ముటద్వారా అది సాధ్యమగును. ఆయన రక్తాన్ని చిందించుట ద్వారా మనకు రావలసిన శిక్షను తాను తీసుకొని మన పాపము కొరకు వెల చెల్లించాడు.

మన పాపములను ఒప్పుకొని, మనల్ని క్షమించమని యేసును అడగకపోతే మన పాపము మనలోనే ఉండును. అడిగినయెడల యేసు మనలను క్షమిస్తాడు మరియు ఆయన రక్తం పాపాన్ని పూర్తిగా కడుగుతుంది (విమోచనము). ప్రతికూల కుటుంబ లక్షణాలు మరియు పాపాల నుండి **మన విమోచన** మన తల్లిదండ్రులు మరియు విస్తృత కుటుంబ సభ్యులను క్షమించుట మీద ఆధారపడి ఉంటుంది.  మన ప్రతికూల సమస్యలు లేదా పాపముల నుండి మన సంతానం యొక్క విమోచన **మన పాప పశ్చాత్తాపం** మీద ఆధారపడి ఉంటుంది.

*"మనస్సు త్రిప్పుకొని మీ అక్రమములు మీకు శిక్షాకారణములు కాకుండునట్లు వాటినన్నిటిని విడిచిపెట్టుడి."* (యెహెజ్కేలు 18:30-32)

మనము తిరిగి జన్మించినప్పుడు, మన పాపమంతా తొలగింపబడి; మనము విమోచింపబడ్డాము (నీతిమంతులంగా తీర్చబడ్డాము), మనకు దేవుని

కుటుంబములో చోటు ఇవ్వబడినది. కానీ మన పాప పర్యవసానాలు ఖచ్చితంగా తీసివేయబడలేదు. ఉదాహరణకు, మనము డబ్బును దొంగిలించి, పశ్చాత్తాపపడితే దేవుడు మనల్ని క్షమిస్తాడు, కాని మనం దొంగిలించిన వ్యక్తులకు డబ్బు చెల్లించాల్సి వున్నది. చట్టపరమైన పరిణామాలు కూడా ఉండవచ్చు. యేసు నా పాపపు రుణాన్ని తీసుకున్నాడు కానీ నేను దొంగిలించిన దాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉంది. మనం దొంగిలించిన వ్యక్తికి మరియు వారి కుటుంబం, పిల్లలు మరియు మనవరాళ్లకు పరిణామాలు ఉన్నాయి; మనకు, మన పిల్లలకు మరియు మునుమనవళ్లకును పరిణామాలు ఉన్నాయి; పోలీసులకు, సమాజానికి మరియు మరెన్నో పరిణామాలు పర్యవసానంగా ఉన్నాయి. మన పాపం ఒక వ్యక్తిగత వ్యవహారం మాత్రమే కాదు.

బైబిల్ లోని 2 సమూయేలు 11 లో మరియు తరువాతి పుస్తకంలో చాలా విచారకరమైన ఒక ఉదాహరణ వివరించబడింది. రాజైన దావీదు హిత్తీయుడైన ఊరియా భార్యయైన, బత్షెబను ఆశించి, ఆమెతో వ్యభిచరించాడు. ఆమె గర్భవతి అయినప్పుడు దావీదు ఉరియాను పిలిపించి తన భార్యతో శయనించమని చెప్పి, తన పాపమును కప్పిపెట్టుకొనుటకు ప్రయత్నించాడు. తను ఊరియాను మోసగించలేకపోయినప్పుడు, దావీదు రాజు యుద్ధరంగములో తను చంపబడటానికి ఏర్పాట్లు చేశాడు. ఈ పరిణామాలు ఏమిటంటే, బిడ్డ బ్రతుకుటకై దావీదు పశ్చాత్తాపపడి, ఉపవాసం పాటించి మరియు ప్రార్ధించినా ఈ వ్యభిచార చర్యలో పుట్టిన బిడ్డ చనిపోయింది. కానీ దావీదుయొక్క పిల్లలు, మనుమలు మరియు అతని కుటుంబం యొక్క తరువాతి తరాలు లైంగిక పాపం మరియు హత్యల ద్వారా ప్రభావితమయ్యాయి. దావీదు యొక్క వ్యభిచారం మరియు హత్యలను దేవుడు క్షమించెను, కాని దావీదు వారసులలో తన పాప పరిణామాలు కొనసాగాయి.


ఒకసారి మనము పాపము చేసినప్పుడు, మనము మళ్ళీ అదే విధముగా పాపము చేయగల అవకాశము పెరుగుతుంది. అదేవిధంగా, మన తల్లిదండ్రులు/పూర్వీకులు చేసిన పాపాలు కూడా మనకు ఒక "ద్వారాన్ని తెరచి" అదేవిధంగా పాపం చేయటానికి మనకు మరింత అవకాశం కల్పిస్తుంది. ఈ ప్రత్యేకమైన పాపాలను (మన మరియు మన పూర్వీకులు) ఒప్పుకోవడం,

పాలుపంచుకొన్నవారిని క్షమించడం మరియు పర్యవసానాల నుండి మనల్ని పవిత్రపరచమని దేవుడిని కోరడం ద్వారా పాపం పరిష్కరించబడుతుంది. అప్పుడు మనం ఆ ప్రత్యేకమైన పాపానికి 'ద్వారం మూయబడాలని' మనకు మరియు మన కుటుంబాలకు ఆ విధంగా పాపం చేసే ధోరణిని తొలగించమని దేవుణ్ణి అడగవచ్చు. ఒకవేళా ఏదైనా శాపం పనిచేస్తుంటే, మనము యేసు అధికారం గల నామంలో ఆ శాపాన్నివిచ్ఛిన్నం చేయాలి, మరియు యేసు రక్తంలో దాని ప్రభావాలను కడిగివేయమని దేవుడిని కోరాలి.

*"యేసు వ్యక్తిగతంగా తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసి కొనెను. అందు చేత మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించితిమి. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి." (1 పేతురు 2:24; యెషయా 53:5-6)*

*"ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసమువలన మనకు లభించునట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తుయేసుద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపమునుండి విమో చించెను; ఇందునుగూర్చిమ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది." (గలతీయులు 3:13)*

మనలో చాలామందికి, మన పాపభరితమైన ప్రవర్తన మరియు శాపములు మనము తిరిగి జన్మించిన వెంటనే తొలగింపబడ్డాయి, కానీ కొన్ని వదలక బాధిస్తుంటాయి. ద్వితీయోపదేశకాండము 27 మరియు 28 లో, విధేయత కొరకు అనేక ఆశీర్వాదాలు మరియు ధర్మశాస్త్ర ఉల్లంఘునకు శాపాలు ఇవ్వబడ్డాయి. మనము ఆయనతో సహవాసములో ఉండాలని మరియు తన ఆశీర్వాదములన్నింటినీ పొందాలని దేవుడు కోరుతున్నాడు. పరిశుద్ధ గ్రంథము వాగ్దానం చేసిన రీతిగా తనకు విధేయులైన వారిని ఆశీర్వదిస్తానని చెప్పినట్లు మనలో చాలామంది మన జీవితాలను పూర్తి ఆశీర్వాదాలతో జీవించలేకపోతున్నామంటే మనము ఏదో శాపము క్రింద నివసిస్తున్నట్లు భావించాలి.




మన స్వంత కుటుంబాలను ప్రార్థనాపూర్వకంగా అధ్యయనం చేయడానికి కొంత సమయం గడుపుటకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది ('అనుబంధంలో మీ కుటుంబ చరిత్ర పట్టిక' చూడండి).

• మన తల్లిదండ్రులు, తాత ముత్తాతలలో, **దైవభక్తిగల** లక్షణాలు ఏమిటి? మన తోబుట్టువులలో ఎవరు ఈ దైవిక లక్షణాలను వారసత్వంగా పొందారు?

• మన పూర్వీకుల్లో **భక్తిహీనమైన** లక్షణాలు ఏమి మనకు కనిపిస్తాయి? మన తోబుట్టువులలో ఎవరీ భక్తిహీనమైన లక్షణాలు వారసత్వంగా పొందారు? ఉదాహరణకు, లైంగిక పాపం, తెగిన సంబంధాలు, ఉద్రిక్తపు కోపాలు, విమర్శ, ఆగ్రహం, చెడుతనము, మద్యపానం. మన కుటుంబంలో అనేకులను ప్రభావితంచేసే తీవ్రమైన అనారోగ్యాలు ఏమైనా వున్నాయా?

మనము ఒక శాపం క్రింద ఉన్నామని ఎలా చెప్పగలము? బైబిలు బోధకుడు, డెరెక్ ప్రిన్స్, ఏదైనా ఒక వ్యక్తి లేదా కుటుంబం శాపములో జీవిస్తున్నారని సూచించడానికి ఏడు వేర్వేరు బాధలను పేర్కొన్నాడు. ఇవి:

1. మానసిక మరియు భావోద్వేగ వైఫల్యాల చరిత్ర.
2. పునరావృతమయ్యే లేదా దీర్ఘకాలిక అనారోగ్యాలు - ముఖ్యంగా అవి వంశపారంపర్యంగా ఉంటే. 'వంశపారంపర్యంగా' తరాల వారీగా వచ్చే శాపాన్ని సూచిస్తుంది.
3. పునరావృతమయ్యే గర్భస్రావాలు లేదా సంబంధిత స్త్రీ సమస్యలు.
4. వివాహ భాగస్వామ్యాలు విడిపోయే చరిత్ర మరియు కుటుంబ విభేదాల చరిత్ర.
5. నిరంతర ఆర్థిక లోపం, ముఖ్యంగా ఆదాయం తగినంతగా కనిపించకపోవడము.
6. ప్రమాదానికి గురయ్యే అవకాశం.
7. కుటుంబంలో ఆత్మహత్యలు లేదా అసహజ మరణం (అకాల మరణంతో సహా) చరిత్ర.

శుభవార్త ఏమిటంటే యేసు ప్రతి పాపానికి మరియు ప్రతి శాపానికి సమాధానం. ఒక వ్యక్తి చేసిన పాపం వల్ల లేదా పూర్వీకుల పాపం వల్ల శాపం వచ్చిందా లేదా వేరొకరు ఉద్దేశపూర్వకంగా మంత్రవిద్య ద్వారా లేదా తెలియకుండానే ప్రతికూల పదాల ద్వారా శాపం పెట్టినా, యేసు ప్రతి పాపానికి మరియు ప్రతి శాపానికి సమాధానం. యేసు రక్తానికి ప్రతి పాపమును పవిత్రపరచే శక్తి ఉంది; యేసు అధికారం గల నామం ప్రతి శాపమును విచ్ఛిన్నం చేయగల శక్తిని కలిగి ఉంది.

మీరు మరియు / లేదా మీ కుటుంబం ఒక శాపం కింద జీవిస్తున్నారని మీరు అనుకుంటే, బహుశా మీరు వివరంగా మీ పాపాలను ఒప్పుకొని లేదా పశ్చాత్తాప పడాలని మరియు పూర్తిగా క్షమించాలని దేవుడు కోరుతున్నాడు.

మీ కుటుంబంలో ఒకవేళ శాపం ఉన్నట్లు గుర్తించడంలో మీకు సహాయపడటానికి, అనుబంధంలో కుటుంబ చరిత్ర పట్టిక యొక్క ఒక మంచి ఉదాహరణ ఉంది. మీ స్వంత కుటుంబ చరిత్ర పట్టికను సిద్ధం చేయడానికి మరియు వివరంగా చూడడానికి దీనిని ఉపయోగించుకోవచ్చు. ఈ పట్టిక మీ స్వంత కుటుంబంలో ఏ ఆశీర్వాదాలు మరియు ఏ పాపాలు మరియు బాధలు సంభవించాయో

గుర్తించడానికి మీకు సహాయపడ్తుంది. ఇది కుటుంబములో పాపపు పద్ధతులను, వేరులను మరియు బాధలను గుర్తించటకు, మరియు ఒప్పుకొని, పశ్చాత్తాప పడవలసిన ఇతర సమస్యల విషయమై మీకు సహాయం చేస్తుంది అందువల్ల మీరు క్షమాపణ పొందుకొని విడుదల పొందుకోవచ్చు. మన కుటుంబాలలో శాపాలకు కారణం మరియు దాని ప్రభావము గురించి మరింత సమాచారం ఉన్నట్లయితే, మరింత సమర్థవంతంగా ప్రార్థనలు ద్వారా మనము వాటిని విచ్ఛిన్నం చేసి తొలగించవచ్చు.

నాలుగు తరాల నుండి ఏ కుటుంబం విగ్రహారాధన నుండి విముక్తి పొందింది? మనమందరం విగ్రహారాదికులుగా దోషము కలిగి ఉన్నాము - ఏదో ఒక

**సాక్షం**

**తరాలుగా ఉన్న శాపాలపై యేసు శక్తియొక్క ప్రభావము నా కుటుంబాన్ని రక్షణలోనికి నడిపింది**

"నా తండ్రి అనేక వ్యభిచార సంబంధాలను కలిగి ఉండుటనుబట్టి ఇది నా తల్లిని మద్యపానిగా మార్చింది. నా తల్లిదండ్రులు మరియు తాత అమ్మమ్మలు మంత్రవిద్యలో పాల్గొనే వారు. నా సోదరులు మరియు సోదరీమణులు మరియు వారి పిల్లల జీవితంలో కూడా అదే బాధాకరమైన విధానాలను అనుసరిస్తున్నారు. ఒకరోజు, నా తండ్రికి ఈ విషయాన్ని వివరించడానికి నాకు అవకాశం కలిగింది, తరాల పాపాలు అన్ని పిల్లలను మరియు మనవళ్లను ఎలా ప్రభావితం చేస్తాయో తానూ చూడగలిగాడు. తనకు ఒక రక్షకుని అవసరం ఉన్నట్లు తను చూడగలిగారు - తన మొత్తం కుటుంబాన్ని ప్రభావితం చేస్తున్న శాపాలను విచ్ఛిన్నం చేయుటకు యేసు అవసరమై వుండినాడు. తానూ ఒప్పింపబడ్డాడు మరియు దోషి అని గ్రహించాడు. తన మోకాళ్ళపై పడి తనని క్షమించమని యేసుని అడిగి, మా కుటుంబం నుండి శాపమును తీసివేయుటకు యేసుని అడిగాడు. మందిరములో నా తండ్రి తన చేతులను ఎత్తి యేసుని ఆరాధించుట చూడడానికి అద్భుతంగా ఉండినది! అది ఒక సంవత్సరం క్రితం జరిగింది. అప్పటినుండి నా సహోదరి, కుటుంబములో 'క్రీస్తుకు ఎంతో వ్యతిరేకముగా' ఉండిన ఆమె కూడా యేసునందు విశ్వాసంలోకి వచ్చినది!"

సమయములో మన జీవితాల్లో ఇతర విషయాలను దేవునికంటే ముందు పెడుతూ ఉంటాము (1 యోహాను 5:21). ఎవరు తమ స్వశక్తి ద్వారా మంచిగా ఉండుటకు ప్రయత్నించలేదు? మన పాపాలను మనము ఒప్పుకొని, క్షమించమని దేవుని అడుగుతాము అప్పుడు మనము క్షమింపబడ్డట్లు నిర్ధారణ కలిగి ఉంటాము. అప్పుడు మన పరిణామాలు మరియు శాపములనుండి మనలను పరిశుద్ధ పరచమని దేవుని అడుగవచ్చు, అప్పుడు ఆయన దానిని చేస్తాడు (1 యోహాను 1:9). బదులుగా, దేవుడు మనకు వెయ్యి తరాల వరకు కూడా స్వేచ్ఛ మరియు దీవెనలు ఇస్తాడు (నిర్గమకాండము 20:6).

**మీ జీవితాన్ని ప్రభావితం చేసే తరాల పాపాలు లేదా ప్రతికూల** విధానాలు **ఉంటే, ఇది ప్రార్థన మార్గదర్శిని:**

- మీ జీవితానికై మరియు మీ కుటుంబము నుండి మీరు వారసత్వంగా పొందుకున్న మంచి యీవులన్నిటికై దేవునికి వందనాలు చెల్లించండి.
- మీ బంధువులు, పూర్వీకులు మరియు మీ ప్రతికూల విధానాలను లేదా ప్రవర్తనను ఒప్పుకొనండి.
- తల్లిదండ్రులు, బంధువులు మరియు పూర్వీకుల పాపాలను క్షమించండి
- మీ స్వంత పాపము విషయమై పశ్చాత్తాపం చెందండి.
- యేసు నామమున, నిన్నేగాని నీ బందువులనేగాని పాపము చేయు ధోరణి నుండి తప్పించుమని దేవునికి ప్రార్థించండి.
- యేసు నామమున మీ మీదను మరియు / లేదా మీ కుటుంబము మీదను ఏమైన శాపం ఉన్నట్లయితే దానిని విచ్ఛిన్నము చేసి వాటి ప్రభావాలు తొలగించుమని దేవుని అడగండి.
- మీ కుటుంబ సభ్యులను ఆశీర్వదించు మరియు దేవుని ఆశీర్వాదాలను కూడా విడుదలచేయమని అడగండి.
- నీ హృదయములోనికి (తిరిగి) రమ్మని యేసును ఆహ్వానించి, పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపుమని అడగండి. మీ కుటుంబ సభ్యుల కొరకును దీన్ని చేయమని ఆయనను అడగండి.

మీరు సిద్ధంగా ఉన్నప్పుడు, బిగ్గరగా, ఈ విధంగా ప్రార్థన చేయవచ్చు.

తల్లిదండ్రులు మరియు పెద్ద కుటుంబం యొక్క క్షమాపణ ప్రార్థన



"ప్రియమైన పరలోకపు తండ్రి, నా పిత్రార్జితము కోసం నీకు ధన్యవాదాలు. నా కుటుంబం/సమాజం నుండి పొందుకున్న అనేక మంచి విషయాలను బట్టి సంతోషించుచున్నాను (వాటిని పేర్కొనుము...). నా కుటుంబం / సమాజంలో కూడా ప్రతికూల విధానాలు సంభవిస్తాయని నేను గుర్తించాను.. వారు అనుకున్న, చెప్పిన మరియు చేసిన పాపాలకు మరియు చెడ్డ పనులను క్షమించాలని అనుకుంటున్నాను (మీరు క్షమించు మీ పితరులను మరియు మీ కుటుంబం/సమాజంలో వారి పేర్లను ఒక వేళా మీకు తెలసినట్లైతే పేర్కొనండి) (మీరు క్షమిస్తున్న **నిర్దిష్ట** పాపాలను పేర్కొనండి, ఉదా. దుర్వినియోగం, తిరస్కారం, విమర్శ). దయచేసి వారిని, నన్ను మరియు నా కుటుంబాన్ని/సమాజాన్ని, తెలిసి తెలియక చేసిన ఈ పాపాలను క్షమించండి.

"దయచేసి నన్ను మరియు నా కుటుంబం/సమాజానంతటిని యేసు రక్తముతో కడిగి ఇప్పటి నుండి సంభవిస్తున్న ప్రతికూల విధానాలన్నిటిని (ప్రతికూల (లు) పేర్కొనుము...) ఆపివేయుమని వేడుకుంటున్నాను. యేసు క్రీస్తు యొక్క అధికారం గల నామములో నన్ను మరియు నా కుటుంబం/సమాజమంతటిని ప్రభావితం చేస్తున్న ప్రతి తరాల శాపాన్ని విచ్చిన్నం చేస్తూ, పరలోకమందున్న నా తండ్రి మమ్ములను చెడునుండి తప్పించుమని నిన్ను అడుగుచున్నాను. దయచేసి నా నుండి మరియు నా కుటుంబం మరియు సమాజం నుండి ఈ పాపాలకు మరియు శాపాలకు సంబంధించిన అన్ని పరిణామాలను తొలగించండి.

"నన్ను మరియు నా కుటుంబాన్ని/సమాజాన్ని నేను ఆశీర్వదిస్తున్నాను. దయచేసి నా కుటుంబాన్ని ఆశీర్వదించుమని నిన్ను అడుగుచున్నాను తండ్రి. నన్ను మరియు నా కుటుంబం/సమాజాన్ని క్షమించినందుకు నీకు ధన్యవాదాలు. దయచేసి నా హృదయములోనికి వచ్చి, పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపుమని అడుగుచున్నాను. యేసు నామంలో. ఆమెన్."

గుర్తుపెట్టుకోండి, మనము ఈ పాపాత్మకమైన ప్రవర్తనలు మళ్ళీ చేస్తే, ముందుగా క్షమింపబడినప్పటికిని, మనము తిరిగి శాపానికి గురౌవుతాము. మనము తిరిగి మన పాపములను ఒప్పుకొని, దాని నుండి దూరంగా తొలగి, దేవుని వైపు తిరిగి మనల్ని క్షమించి మార్చమని ఆయనను అడగాలి.

మునుపటి తరాలను క్షమించమని చేసే ప్రార్ధనను మనము ప్రాతినిధ్యం వహించే ఏ సమూహానికైనా మనము విస్తరింపగలము. ఉదాహరణకు, ఒక స్త్రీ ఇతర మహిళల తరపున పాపాలను ఒప్పుకోవచ్చు; ఒక సంఘ సభ్యుడు ఆ సంఘము మరియు విస్తృత సంఘము తరపున పాపాలను ఒప్పుకోవచ్చు. ఒక సమాజం యొక్క ఒక వ్యక్తి మొత్తం సమాజం తరపున వారి పాపాలను ఒప్పుకోవచ్చు. అప్పుడు వారు ఈ సమూహాల/ప్రజల పాపాలను క్షమించమని దేవుని అడుగవచ్చు. ఈ విధంగా అది **విజ్ఞాపన** ప్రార్ధన అవుతుంది. ఇది మోషే, దానియేలు, నెహెమ్యా మరియు ఇతరులు, అలాగే యేసుకూడా ఏర్పాటుచేసిన విజ్ఞాపన ప్రార్ధన నమూనా.

యోహాను 20:23 లో యేసు ప్రభువు ఇలా అన్నాడు: *"మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును; ఎవరి పాపములు మీరు నిలిచియుండ నిత్తురో అవి నిలిచియుండునని వారితో చెప్పెను."* అలాంటి ప్రార్ధన శక్తివంతమై, ప్రభావ వంతంగా ఉంటుంది మరియు చాలా ఫలవంతంగా ఉంటుంది. తరచుగా మనము ప్రజలను, స్థలాలను, సమాజాలను మరియు దేశాలను విమర్శిస్తాము. దానికి బదులుగా మనం క్షమించి దీవెనలను పలికి ప్రార్ధించినట్లైతే, దేవుడు నగరాలను, పట్టణాలను మరియు దేశాలను మారుస్తాడు.

అనుబంధంలో విపులమైన 'తరాల ఆశీర్వాదాల విడుదల ప్రార్ధన' శాపంతో ముడిపడి ఉన్న పాపాల నుండి, లేఖనాలప్రకారం అభివృద్ధి చేయబడింది. దయచేసి దీనిని నెమ్మదిగా మరియు జాగ్రత్తగా చదువండి, మరియు మీరు లేదా మీ విశాలమైన కుటుంబ సభ్యులలో ఏ ఒకరైన ఈ ప్రార్ధనలో పేర్కొన్న పాపాలు ఏమైనా చేసి ఉండవచ్చు అని మీరు అనుకుంటే, మీరు ఈ ప్రార్ధన చేయవలెనని మేము సూచిస్తున్నాము. మీరు లేదా మీ పూర్వీకులు బహుశా అలాంటి పనులు చేయలేదు అనుకుంటే - మళ్ళీ ఆలోచించండి! ప్రజలు ఈ పాపాలను చేసారని లేఖనాలలో ఉన్నాయి. మీరు ఈ ప్రార్ధనను, '**ఒక వేళ**' అని ప్రార్ధించవచ్చు,

ఎందుకనగా మన పూర్వీకులు చేసిన పనుల గురించి మనకు పూర్తిగా తెలియదు కాబట్టి. ఈ ప్రార్థనను ద్వితీయోపదేశకాండము 27 నుండి మరియమ్మ తమ్పి[7] ద్వారా పొందుపర్చబడినది చేయబడినది. మీ హృదయం నుండి ప్రార్థన చేసిన తరువాత, మీ జీవితంపై ఏదైనా శాపం ఉంటే అది ఇప్పుడు విచ్ఛిన్నమైపోయింది! మీరు స్వేచ్ఛగా దేవుడు మీ మీద కుమ్మరించాలనుకున్న ఆశీర్వాదాలన్నిటిని ఆయన ప్రశస్తమైన బిడ్డగా మీరు పొందుకోవచ్చు.

**సాక్ష్యం**

**యేసు నా నుండి ఒక పురాతన శాపాన్ని తొలగించాడు**

"నా తల్లిదండ్రులు 'తిరిగి జన్మించిన' క్రైస్తవులైనప్పటికిని చాలా భక్తిహీనపు విధానాలు నా కుటుంబ వరుసలో ఉండినవి. తెలియకుండా, నేను నా తల్లిదండ్రులు, తాతముత్తాతల చేసిన పాపాలలో పడ్డాను! నన్ను నేను అసహ్యించుకున్నాను, చిన్నతనంలోనే ఆత్మహత్యకు ప్రయత్నించాను. నా చిన్నతనం నుండి నాకు, నా సహోదరి మధ్య మంచి సంబంధము లేదు,. నా యవ్వన కాలంలోనే 'తిరిగి జన్మించాను' మరియు పరిశుద్ధాత్మలో బాప్తీస్మం పొందాను. ఆత్మహత్య ఆలోచనలు పోయినాయి కానీ నన్ను నేను ద్వేషించుకుని నా మీద నేను ప్రతికూల మాటలు పలికాను. కొన్ని సంవత్సరాల తర్వాత నిరాశతో నేను ప్రార్థన పరిచర్యకు వెళ్ళాను. శతాబ్దాల పూర్వం, నా తండ్రి సమాజం మరియు నా తల్లి సమాజం మధ్య ఉండిన విపరీతమైన ద్వేషాన్ని బట్టి నా సోదరి మరియు నా మధ్య ద్వేషం ఉద్భవించినది. నేను వారి పాపాలను ఒప్పుకున్నాను మరియు ఈ వివాదానికి రెండు వైపుల వారిని క్షమించాను. నేను వారిని క్షమించమని దేవుణ్ణి అడిగాను. సేవకులు యేసు నామములో నా మీద ఉన్న శాపాన్ని తొలగించారు. నాలో ఉప్పొంగిపోయే శాంతిని అనుభవించాను. (ఈ విదంగా నేను ఎప్పుడూ అనుభవింపలేదు). నాలో పోరాటం ఆగిపోయింది. అంతర్గత శాంతి నా హృదయములో ఉండినది. నా సోదరి పట్ల నాకున్న ద్వేషం పోయింది."

[7] మరియమ్మ థాంపీ: యుద్ధ ఆయుధాల కన్నా మేలైనది, 2009, అడ్వాంటేజ్ ఇన్స్పిరేషనల్.

# బాప్తీస్మాలు

## నీటి బాప్తిస్మము

ఒకరు *"తిరిగి జన్మించిన తరువాత"* (యోహాను 3:3-7) మరియు యేసు క్రీస్తును వారి ప్రభువు మరియు రక్షకుడిగా అంగీకరించిన తరువాత, యేసు మాదిరిగానే మనం కూడా బాప్తిస్మం తీసుకోవాలి అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది : *"నీతి యావత్తు ఈలాగు నెర వేర్చుట మనకు తగియున్నది."* (మత్తయి 3:15). యోహాను బాప్తీస్మం ఒప్పుకోలు మరియు పశ్చాత్తాపం యొక్క బాప్తిస్మము, ఆ వ్యక్తి వారి పాపాల నిమిత్తము పశ్చాత్తాప పడి దేవుని వైపుకు తిరిగెనని చూపిస్తుంది. యేసు 100% మానవుడు మరియు 100% దేవుడు మరియు ఆయన ఎప్పుడూ పాపము చేయలేదు (2 కొరింథీయులు 5:21; 1 పేతురు 1:19, 2:22). కానీ ఆయన మనతోనూ మన పాపాన్ని గుర్తించడానికి యోహానుచే బాప్తిస్మము పొందుటకు బలవంతం చేసాడు.

> నీటి బాప్తిస్మము అనేది యేసుక్రీస్తులో అంతర్గత విశ్వాసం యొక్క బాహ్య వ్యక్తీకరణ.

బాప్తిస్మము అనగా 'నీటిలో ముంచబడుట'. ఒక క్రైస్తవుడు నీటిలో బాప్తిస్మము పొందుట అనగా తాను క్రీస్తు మరణం, భూస్థాపన మరియు పునరుత్థానములో ఏకమై ఉండుట. నీటిలోనికి వెళ్ళడం మన పాత పాపాత్మకమైన జీవితం యొక్క మరణం మరియు భూస్థాపనను సూచిస్తుంది; నీటి నుండి బయటికి రావడము యేసుక్రీస్తును వెంబడించుట ద్వారా వచ్చిన నూతన జీవితాన్ని, అనగా, పునరుత్థానమును సూచిస్తుంది[8] (రోమీయులు 6:1-7; 1 కొరింథీయులకు 15:3-4; కొలొస్సయులు 2:12). బాప్తిస్మము అనేది క్రీస్తు శరీరములోనికి, అనగా ఆయన సంఘములోనికి, ఇష్టపూర్వకంగా ప్రవేశించుటకు బాహ్య చిహ్నంగా చెప్పవచ్చు.

---

[8] రెవ్ డెరెక్ ప్రిన్స్, ఫౌండషన్స్ ఫర్ క్రిస్టియన్ లివింగ్, డెరెక్ ప్రిన్స్ మినిస్ట్రీస్, 2004. అనుమతితో.

**సాక్ష్యం**
**రెండు మార్లు బాప్తిస్మము!**
"నేను బాప్తిస్మము ఇచ్చిన ఒక వ్యక్తి బాషలలో మాట్లాడుతూ నీటినుండి బయటికి వచ్చాడు! ఇది నీటి బాప్తిస్మము **మరియు** పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యతను నాకు ధృవీకరించింది."

విశ్వాసియొక్క జీవితంలో నీటి బాప్తిస్మము గొప్ప ప్రాముఖ్యత కలిగి ఉన్నట్లు యేసు మాటలు మరియు అపొస్తలుల ఉపదేశము నుండి ఇది స్పష్టమైనది (మత్తయి 22:11; మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:37-38; గలతీయులకు 3:27). బైబిల్ అనుసారంగా ఆదిమ సంఘములో స్పష్టంగా చెప్పబడినదేమనగా, క్రీస్తును తమ ప్రభువు మరియు రక్షకుడిగా విశ్వసించినవారు సాధ్యమైనంత త్వరలో బాప్తిస్మము పొందారు (అపొస్తలుల కార్యములు 8:35-38, 9:17-18, 10:42-48, 16:27-33). యేసు తన అనుచరులు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించాడు. బాప్తిస్మము అనేది యేసుక్రీస్తుకు విధేయత చూపే రెండో మెట్టు, *"మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందుడి."* (అపొస్తలుల కార్యములు 2:38).

# పరిశుద్ధాత్మ బాప్తిస్మము

*"పరిశుద్ధాత్మతో నిండి యుండుము." (ఎఫెసీయులు 5:18)*



"బాప్తిసమిచ్చు యోహాను యిలా చెప్పాడు 'మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో మీకు బాప్తిస్మ మిచ్చుచున్నాను; అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును.' " (మత్తయి 3:11)

*"కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను." (లూకా 11:13)*

దేవుడు మనకు పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము ఇచ్చునప్పుడు మనము *'పైనుండి శక్తిని'* పొందుకుంటాము. (లూకా 24:49; అపొస్తలుల కార్యములు 1:8). ఈ బాప్తిస్మము పై నుండి వచ్చు పరిశుద్దాత్మతో పూర్తిగా నింపబడుట. ఇది దేవుని నుండి నేరుగా మనకు రావచ్చు (అపొస్తలుల కార్యములు 2:1-4, 4:31, 10:44-47) లేదా ఇది పరిశుద్దాత్మ బాప్తిస్మముతో నింపబడినవారు ఎవరి మీదనైనా చేతులు పెట్టుట ద్వారా పొందవచ్చు (అపొస్తలుల కార్యములు 8:14-19, 9:17, 19:6).

పరిశుద్ధాత్మ బాప్తిస్మము నేరుగా దేవుని నుండి లేదా మరొక విశ్వాసి చేతుల ద్వారా అయినా, ఉద్దేశమేమనగా మనము దేవుని అద్భుత శక్తిని పొందుకొని యేసు క్రీస్తు యొక్క సువార్తను అవిశ్వాసులతో సమర్ధవంతంగా పంచుకొనుటయే. అపొస్తలుల కార్యములు 2; లో పరిశుద్దాత్మ ఈ విదంగా బయలుపర్చబడింది; పరిశుద్ధాత్మ బాప్తిస్మము తర్వాత, పేతురు ధైర్యవంతుడై సువార్తను అధికారంతో మరియు గొప్ప ప్రభావంతోను బోధించుటకు అభిషేకింపబడెను.

పరిశుద్ధాత్మ మనలో నివసించేటప్పుడు, తను మన స్వభావాన్ని మెరుగుపరచి ఫలభరితంగా చేస్తాడు, అనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము (గలతీయులకు 5:22).


ఈ పరిశుద్ధాత్మ యొక్క ఫలము మనము ఇతర విశ్వాసుల జీవితములో చూడాలి మరియు ఇతరులు మనలో చూడాలి. అపొస్తలుల కార్యములలో ఈ ఫలము యొక్క మరిన్ని ఉదాహరణలు ఉన్నాయి. పరిశుద్ధాత్మ బాప్తిసము విశ్వాసులను హృదయమందు మరియు మనస్సునందు ఐక్యపరచి, ఒకరినొకరు ప్రేమించుకొని వారికున్నదంతయు పంచుకునేటట్లు చేసినది (అపొస్తలుల కార్యములు 2:42-47, 4:32-35).

కొత్తగా పెళ్ళైన జంట ఒక ఇంటిలోనికి ప్రవేశించారు, అక్కడ ఒక బాల్కనీపై తెల్లని పావురము నివసించెడిది. కొంత కాలానికి ఆ జంట మొదటిసారిగా వాదించుకొని ఒకరిపట్ల ఒకరు పగలు పెంచుకోవడము ప్రారంభించారు. అప్పుడు వారు గమనించినదేమనగా వారు వాదించినప్పుడు ఆ పావురం విడిచి వెళ్ళిపోయినది. వారు ఒకరినొకరు క్షమించుకొని, సమాధానపడి, వారి గృహము శాంతముగా ఉన్నపుడు, ఆ పావురం తిరిగి వచ్చిందని వారు గమనించారు. కొంత కాలానికి ఆ జంట వారు ఎల్లపుడు కలిసి జీవించటానికి, మరల ఆ పావురము ఎన్నటికీ వారినుండి తరలి పోకుండునట్లు సహాయం చేయమని దేవుని కోరినారు.

(ఆర్. టి. కెండాల్, సెన్సిటివిటీ టు ది హోలీ స్పిరిట్, 2001)

ఈ **ఫలము** మనలో కనిపించకపోతే, ఎందుకు ఇది మనలో కనిపించకూడదో ఆలోచించాలి. ప్రార్థన మరియు వివేచన ద్వారా మనం ఫలించకుండా అడ్డుతగిలే కారణాలు లేదా మూల సమస్యలు ఏమిటో తెలుసుకోవచ్చు .

*"మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురు." (యోహాను 13:35)*



ఈ అద్భుతమైన శక్తి మరియు ప్రేమతో పాటు, మనము పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము ద్వారా ఇతర బహుమతులు అందుకుంటాము. 1 కొరింథీయులు 12:7-11 లో ఈ విధముగా పేర్కొనబడినవి - బుద్ధి, జ్ఞానము, గొప్ప విశ్వాసము, నానావిధ భాషలును, భాషల అర్థము చెప్పు శక్తి, జ్ఞాన వాక్యములు, వివేచించు ఆత్మలను, అద్భుతములు మరియు స్వస్థత.

మనము తిరిగి జన్మించినప్పుడు పరిశుద్ధాత్మ మన హృదయాలలోకి ప్రవేశిస్తాడు. (రోమీయులు 8:9-11; 2 కోరింథీయులకు 13:5; కొలొస్సయులు 1:27). ఆ తరువాత, మనము పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మమును పొందుకుంటాము (మత్తయి 3:11). అప్పటి నుండి మనము నిరంతరంగా పరిశుద్ధాత్మతో తిరిగి నింపబడాలి. యోహాను 20:22 లో, యేసు శిష్యులపై ఊది చెప్పినదేమనగా: "పరిశుద్ధాత్మను పొందుడి". అపొస్తలుల కార్యములు 2:4 లో, విశ్వాసులందరూ అదే ప్రజలలో కొందరు, తిరిగి పరిశుదాత్మతో బాప్తిస్మము పొందారు. ఆ తర్వాత అపొస్తలుల కార్యములు 4:31 లో అదే ప్రజలు కొంతమంది పరిశుదాత్మతో నింపబడ్డారు. పరిశుద్ధాత్మతో మనము నిరంతరంగా నింపబడాలి మరియు నడిపింపబడాలి.

**సాక్ష్యం**

**యేసు నాకు పరిశుద్ధాత్మతోను మరియు అగ్నితోను బాప్తిస్మము ఇచ్చాడు**

"ఇద్దరు మిత్రులు మరియు నేను ఈ పుస్తకాన్ని చదివి మా సమస్యల విషయమై ప్రార్థించాము - పాపాలను ఒప్పుకుంటూ, పశ్చాత్తాపపడి మమ్ములను గాయపర్చిన వారిని మన్నించాము. మా అందరికి తేలికగా అనిపించింది! ఆ తరువాత, మేము పరిశుద్దాత్మను ఆహ్వానించి మమ్ములను నింపమన్నప్పుడు, మా ముగ్గురి హృదయాలలో ఒక లాంటి మంటను అనుభవించాము మరియు మేము పరిశుదాత్మతోను అగ్నితోను బాప్తిస్మము పొందామన్న నిర్ధారణకు వచ్చాము!"

మన జీవితాల్లో పరిశుద్ధాత్మను ఎక్కువగా కలిగి ఉండాలన్న లేదా పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందాలన్న మన పరలోకపు తండ్రిని మాత్రమే అడగాలి. మనము పరిశుద్ధాత్మ వరాలన్నిటిని ఇయ్యమని అలాగే యేసు కోసం ధైర్యంగా సాక్ష్యమిచ్చే సామర్థ్యాన్ని కూడా ఇవ్వమని మరియు మన తోటి క్రైస్తవులపై మరియు అవిశ్వాసుల పట్ల, మన శత్రువులపై కూడా ప్రేమ కలిగిఉండాలని ఆయనను మనం అడగాలి. మనకు వాగ్దానము చేయబడ్డ *"పరిశుద్ధాత్మ శక్తి మీ మీదికి వచ్చునంత వరకు"* (లూకా 11:13; అపొస్తలుల కార్యములు 1:8), దేవుని నిత్యము అడుగుచు బ్రతిమిలాడుచు ఉండవలెను. సాక్ష్యమివ్వడానికి శక్తిని, యేసు చేస్తున్న పనులను

చేయగల శక్తిని, ఇతరులను ప్రేమించే శక్తిని, విజయవంతమైన జీవితాన్ని జీవించడానికి శక్తిని మనము పొందుకుంటాము.

ఆధ్యాత్మిక ఎదుగుదల ఒక ప్రక్రియ. ఒక క్రైస్తవునిగా పరిపక్వతలోకి రావాలంటే, మన సజీవుడైన దేవుని దగ్గరకు మనము చేరుకోవాలి. పరిశుద్ధ గ్రంధాన్ని చదువుతూ ఆయన వాక్యాన్ని ధ్యానిస్తూ ఉండాలి; సువార్త వాస్తవాలను నమ్మి; దేవుని వాగ్దానాలకు ప్రతిస్పందింస్తూ; పశ్చాత్తాప పడుతూ, మన్నిస్తూ, యేసునకు మరల మరల ప్రతిష్టించుకొంటూ; దేవుని ప్రేమతో నింపబడుతూ, మనలోనూ మన ద్వారా పనిచేయుటకు ఆయనను ఆహ్వానిస్తూ, ఆయన పరిశుదాత్మతో నిత్యమూ నింపబడుతూ, మరియు ఆయన ఆదేశాలకు విధేయుడిగా ఉండాలి.

ప్రార్ధన పరిచర్యలో, పశ్చాత్తాపం మరియు క్షమాపణ యొక్క ప్రతి సమావేశంను ప్రార్ధనతో ముగించి, యేసును మరియు పరిశుద్ధాత్మను మన హృదయము మరియు జీవితాలలోనికి మరింత లోతుగా ఆహ్వానించవలెను. ఇది పశ్చాత్తాపం యొక్క విభాగంలో వివరించిన 'ఆధ్యాత్మిక శ్వాస' ప్రక్రియ. 'పాపము బయటికి, యేసు లోపలికి' అని దీని సారంశము. పరిశుద్ధాత్మ మన హృదయాలను, జీవితాలను నింపుతున్నందున, భక్తిహీనతకు మనలో చోటు లేదు (మత్తయి 12:43-45).

ఎవరితోనైనా ప్రార్ధిస్తున్నప్పుడు, వారు పరిశుద్ధాత్మతో నింపుమని ఆహ్వానిస్తునప్పుడు, వేచి ఉండండి, దేవుడు వారిలో చేస్తున్న దానిని గమనించి ఆయనను స్తుతించండి. ఆ తరువాత ఆ వ్యక్తిని ఆశీర్వదించండి.

ఈ ప్రార్థన ఆ ఉద్దేశ్యముతో చేయబడ్డది దీనిని బిగ్గరగా హృదయం నుండి చేయవలెను.



**ప్రతిష్టించుకోడానికి మరియు పవిత్రపరచబడడానికి చేయు ప్రార్థన**

"పరలోకమందున్న తండ్రి,నా ప్రాణాత్మ దేహములను పూర్తిగా నీకు అప్పగించుకొంటున్నాను. నేను పూర్తిగా నీ స్వంతమగునట్లుగా నీ పరిశుద్ధాత్మతో నన్ను పూర్తిగా నింపడానికి ఆహ్వానిస్తున్నాను. యేసు నామములో . ఆమెన్."

# దేవుని మాట విని విధేయత చూపుట

పాత మరియు క్రొత్త నిబంధన రెండింటిలోనూ అనేక లేఖనాలు మనం దేవుని మాట విని విధేయత చూపించవలసిన అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. యేసు కూడా అది నొక్కిచెప్పాడు. ఆయన ఈ విధంగా చెప్పిన వాటిలో ఇవి కొన్ని లేఖనాలు:

*"నా గొఱ్ఱలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును." (యోహాను 10:27)*

*"కాబట్టి యీ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధి మంతుని పోలియుండును." (మత్తయి 7:24)*

*"అందుకాయన దేవుని వాక్యము విని, దాని ప్రకారము జరిగించు వీరే నా తల్లియు నా సహోదరులునని వారితో చెప్పెను." (లూకా 8:21)*

*"ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును." (మత్తయి 7:21; లూకా 6:46-49)*

మత్తయి మరియు లూకా రెండింటిలోని మునుపటి భాగంలో యేసు చెప్పిన మాటల నుండి మనం చూడగలిగినట్లుగా, దేవుని చిత్తానికి మన విధేయత శాశ్వతమైన విలువ కలిగి ఉంటుంది. ప్రతి విశ్వాసికి దేవుడు వారితో మాట్లాడటం మరియు "ఆయన మీకు చెప్పినదంతా చేయటం" చాలా ముఖ్యం. (యోహాను 2:5)

*"వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసు క్రీస్తే. ఎవడైనను ఈ పునాదిమీద బంగారము, వెండి, వెలగల రాళ్లు, కఱ్ఱ, గడ్డి, కొయ్యకాలు మొదలైనవాటితో కట్టినయెడల, వాని వాని పని కనబడును, ఆ దినము దానిని తేటపరచును, అది అగ్నిచేత బయలు పరచబడును. మరియు వాని వాని పని యెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును. పునాదిమీద ఒకడు కట్టిన*

*పని నిలిచినయెడల వాడు జీతము పుచ్చు కొనును. ఒకని పని కాల్చివేయబడిన యెడల వానికి నష్టము కలుగును; అతడు తనమట్టుకు రక్షింపబడును గాని అగ్ని లో నుండి తప్పించుకొన్నట్టు రక్షింపబడును." (1 కొరింథీయులు 3:11-15)*

విజయవంతమైన క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి ప్రతి విశ్వాసికి దేవుని స్వరము వినుట ఎంతో అవసరమై ఉన్నది!

దేవుడు మనతో అనేక విధాలుగా మాట్లాడతాడు. మనము లేఖనాలను చదివి ధ్యానించినప్పుడు, ఆ మాటలు మనకు గుర్తుకు వచ్చి, మనపై ప్రభావం చూపుతాయి. కొన్నిసార్లు ఇది చాలా బలంగా ఉండవచ్చు మరియు మన శరీరాలను జలదరింప చేసి లేదా ఏడ్చేటట్లు చేయవచ్చు (కొన్నిసార్లు అత్యధికంగా). కొన్నిసార్లు దేవుడు దృశ్యాలు లేదా దర్శనాల ద్వారా లేదా మనము చూసే మన చుట్టూ ఉన్న విషయాల ద్వారా మనకు బయలుపరుస్తాడు. ఆయన తరచుగా ఒక *"మెల్లని స్వరంతో"* మాటలాడుటకు (1 రాజులు 19:12) ఎంచుకుంటాడు. మన మనసులో ఒక తలంపువలే వస్తుంది. తరచుగా మనకు ఒక పరిశుద్ధమును, యదార్ధమును మరియు అనుకూలమైన తలంపు ఉన్నట్లయితే, పరిశుద్ధాత్మ మనతో

**సాక్ష్యం**

**నేను యేసును కలుసుకున్నాను**

"నేను చాలా సంవత్సరాలు చాలా విచారంగా మరియు ఆత్మహత్య చేసుకోవాలనే తలంపుతో ఉండినాను. నా ఆత్మహత్య ఆలోచనలు విషయమై పశ్చాత్తాపం చెంది యేసును నా హృదయములోనికి రమ్మని కోరాను. నేను ఒక దర్శనాన్ని చూసాను అందులో యేసును నా ముందు చూశాను. ఆయన చూడడానికి చాలా పెద్దగ మరియు దయగలవానిగా కనిపించారు. ఆయన నన్ను తన చేతుల్లోకి తీసుకొని పైకెత్తి, "ఇప్పుడు నా సాక్షిగా ఉండు, గుర్తుంచుకో, నేను ఎల్లప్పుడూ నీతోనే ఉన్నాను" అన్నాడు. నేను సంతోషంతో నిండుకొని, నాకు తెలసినవారందరితో నాకేమి జరిగిందో అది అందరికీ తెలిపాను. కొన్ని సార్లు యేసు గురించి ప్రజలకు చెప్పడం కష్టతరంగా ఉండినది. అట్టి సమయాలలో ఆయన నా కోసం చేసిన పనిని మరియు ఆయన ఇంకా నాతో ఉన్నాడని నేను గుర్తుచేసుకుంటాను."

మాట్లాడతున్నట్లు. గుర్తుంచుకోండి, ఆధరణకర్త ఆదరిస్తాడు మరియు నిందితుడు నిందిస్తాడు.

దేవుడు మనతో మాట్లాడటానికి మరొక మార్గం కలదు. మనము కొంత సమయము ఆయనను ఆరాదించి ఆయనతో మన హృదయాలను సరిచేసికొనవచ్చు, అవసరమైతే పశ్చాత్తాపం చెందాలి మరియు క్షమిస్తూ ఉండాలి (కీర్తనలు 139:23-24). అప్పుడు **నిశ్శబ్దంగా** కూర్చుని ఆయన్ని ఒక ప్రశ్న అడగండి. మనలో కలిగే మొట్టమొదటి ఆలోచన, ప్రత్యేకంగా ఇంతకు ముందు అలా ఆలోచించని ఆలోచన అయినట్లయితే, దేవుడు మనతో మాట్లాడుతున్నాడు (అది ఆయన వ్రాసిన బైబిల్ వాక్యానికి అనుగుణంగా ఉంటే ).

ప్రజలు 'దేవుణ్ణి సేవించుటకై నా ఉద్యోగాన్ని మానుకున్నాను' అని చెప్పుకొనుట నేను విన్నాను. వారికి నా స్పందన, 'మీ ఉద్యోగములో మీరు దేవుణ్ణి ఎందుకు సేవించలేదు?'

(డన్కన్ వాట్కిన్సన్, IRNET, 2004)

దేవుడు మాట్లాడేటప్పుడు, ఆయన చెప్పినదానిపై మనము శ్రద్ధ వహించి మరియు ప్రతిస్పందించాలని ఆయన కోరుతున్నాడు. మనము దేవుని ఉనికిని మరియు ఆయన సాన్నిహిత్యాన్ని గుర్తు చేసే 'ఆ స్థలం' నుండి దూరంగా ఉండకూడదు. బదులుగా మనం నిశ్శబ్దంగా కూర్చుని, ఆయన మనకు ఏమి వెల్లడిస్తాడో వినడానికి కట్టుబడి ఉండాలి. మనము మరింత స్పష్టతకు ఆయనను అడగవచ్చు, ఉదాహరణకు, మనము ఏమి చేయాలని ఆయన కోరుకుంటున్నారో దాని గురించి మరికొన్ని వివరములు అడుగవచ్చు. ఆయన మనల్ని ఏమైనా చేయమని అడిగితే, మనము విధేయులమై త్వరగా మరియు సాధ్యమైనంత ఉత్తమంగా చేయవలెను. పరిశుద్ధ గ్రంధములో చూసినట్లయితే ఇతర ప్రజలకు వింతగ ఉన్నప్పటికినీ అనేకమంది ప్రజలు దీనిని చేసిరి, (ఆదికాండము 6-10 లో నోవహు). ఆయన మనలను ఏదైనా చేయమని అడిగినట్లైతే పరిశుద్ధాత్మ మనకు సహాయం చేస్తాడని నమ్మి, దానిని మనము చేయవలెను. ఆయన మనకు చెప్పిన దానిని చేస్తూవుంటే, దేవుడు తాను చేయవలసిన పనిని తను చేస్తాడు. చెరసాల నుండి అద్భుతంగా తప్పించుకునేటప్పుడు (అపొస్తలుల కార్యములు

12:7-8) పేతురు ఏమి చేయవలెనని చెప్పబడ్డాడో దాని ప్రకారము చేసాడు. (తన చెప్పులను పై అంగీని ధరించుకొని దేవదూతను వెంబడించాడు) దేవుడు దేవదూతను పంపి సంకెళ్లను విరగ గొట్టి విడిపించాడు. ఇది నిజంగా దేవుడు మాట్లాడుతున్నాడా లేదా అది మన స్వంత శరీరమా లేదా శత్రువు యొక్క సూచనలా తెలుసుకోవడానికి వివేచన అవసరమై ఉన్నది. వివేచన కోసం ఒక సులభమైన నియమం ఏమిటంటే, దాని మూలాలు వెలుగు సంబంధమైన లేదా అంధకార సంబంధమైన రాజ్యంలో ఉన్నాయా అని చూడటం. ఇది చీకటి రాజ్యంతో ఏ విధంగానూ సంబంధం కలిగి ఉంటే, దాని నుండి దూరంగా ఉండి మరియు దానితో ఏమీ చేయకూడదు.సాతాను **సూచిస్తాడు** (ఆదికాండము 3:1), దేవుడు **ఆజ్ఞాపిస్తాడు** (ఆదికాండము 1:3, 2:16-17). దేవుడు మిమ్మును ఏదైనా క్రొత్తగా లేదా ప్రాముఖ్యమైనది చేయమని చెప్పినప్పుడు, సాధారణంగా ఇద్దరు లేదా ముగ్గురు సాక్షుల ద్వారా ఆయన తన మాటను ధృవీకరిస్తాడు, (ద్వితీయోపదేశకాండము 19:15; మత్తయి 18:16). ఇతర ప్రజలు మీ యొద్దకు ఒక 'ప్రవచన వాక్యముతో' వచ్చినప్పుడు,

ఒక వృద్ధుడు తన వసారాలో కూర్చొని, గత జీవితాన్ని జ్ఞాపకము చేసుకొంటూ, తాను పొందిన దీవెనలు మరియు తాను చేసిన గొప్ప సేవనుబట్టి దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాడు. కానీ ప్రభువు తనతో మాట్లాడి, "నా కుమారుడా, ఆఫ్రికాలో మిషనరీగా ఉండాలని నేను నిన్ను పిలిచాను." అని అన్నాడు. ఆ మనిషి ఆశ్చర్యపోయాడు మరియు ఈ విదంగా వాదించాడు, 'కానీ నా కుమారునికి అన్ని ఆరోగ్య సమస్యలు కలిగి ఉండుటచేత, ఉమ్మడి కుటుంబం సభ్యుల మద్దతుతో ఇంటివద్ద ఉండవలసి వచ్చినది. దేవుడు తనతో తిరిగి అన్నాడు. "నీవు నాకు విధేయుడవై ఆఫ్రికాకు వెళ్లినట్లయితే అది నీ కుమారునికి జరిగి ఉండెడిది కాదు". ఆ వ్యక్తి తన జీవితకాలమంతా ఇతరులతో దేవుడు తన సేవకై ఎవరినైనా పిలచినట్లైతే వారు విధేయులై ఉండవలెనని ప్రోత్సహిస్తూ గడిపినాడు.

(జోన్ హంటర్, హీలింగ్ ది హోల్ మ్యాన్ హ్యాండ్బుక్, 2006)

ఇది దేవుని నుండి వచ్చినట్లైతే, దేవుడు మీతో ఇదివరకే మాట్లాడిన దానిని **ధృవీకరిస్తాడు.** ఇది నిజంగా తన స్వరం అని ధృవీకరించడానికి దేవుడు ఇతర వ్యక్తులకు మీ కోసం సందేశాలను ఇస్తాడు మరియు ఆయన మీకు చెబుతున్న సత్యాన్ని మీరు తెలుసుకోవాలని ఆయన నిజంగా కోరుకుంటాడు. కొన్నిసార్లు ప్రవచన వివరాలు స్పష్టంగ ఉండవు (1 కొరిందీయులకు 13:9). ప్రవచనం అంటే ఏమిటి మరియు దానికి ఎలా స్పందించాలో మనం ప్రార్థనపూర్వకముగా గ్రహించాలి. ఇది ఒక కార్యాచరణ లేదా చర్యను కలిగి ఉంటే, మనం విధేయులుగా ఉండాలని మరియు సాధారణంగా, వీలైనంత త్వరగా దీన్ని చేయాలని ఆయన కోరుకుంటాడు.

మన ఇష్టానికి మించి దేవుని చిత్తానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, మనము ఆయనకు లోబరచుకుంటున్నాము. ఇది ఒక పరిపాలన మార్పు: మన జీవితాలపై మన ఏలుబడి నుండి మన జీవితాలపై ఆయన ఏలుబడికు; పాపమును మరియు స్వంతమును అనుసరించుటకు బదులుగా పరిశుద్ధాత్మ యొక్క ప్రేమపూర్వక నిర్వహణలో యేసు యొక్క అనుచరులుగా మారుట. ఆయన ఎక్కడికి వెళ్లాలని కోరుకుంటాడో అక్కడికి వెళ్తాము, ఆయన ఏమి చేయాలని కోరుకుంటాడో మనము దానినే చేస్తాము, ఆయన ఏమి మాట్లాడాలని కోరుకుంటాడో దానినే మాట్లాడుతాము మరియు మనము ఏమి కావాలని కోరుకుంటాడో అదే అవుతాము. దేవునికి విధేయులమై ఆయన చిత్తానికి మన జీవితాలను సమర్పించుకున్నప్పుడు అది మన స్వంత జీవితాలలో ప్రభువు ప్రార్థన యొక్క నెరవేర్పుగా ఉన్నది - *"నీ రాజ్యం వచ్చును గాక, నీ చిత్తము నెరవేరును గాక."* అది త్యాగపూరితమైనది, కానీ మన స్వంత కోరికలు మరియు సామర్థ్యాలకు మనం 'చనిపోయినప్పుడు' మాత్రమే ఆయన మానవాతీతమైన సామర్థ్యాలలో పనిచేయడం ప్రారంభించవచ్చు.


ఇది ఒక పాట రూపములో మాటలన్నియు జత చేయబడి ఉన్నవి: 'యేసు స్వామీ, నీకు నేను నా సమస్తా మిత్తూను ...'

ఇది ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం అపొస్తలుడైన పౌలు యొక్క ప్రార్థన:

*"ఈ హేతువుచేత పరలోకమునందును, భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రినిబట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రియెదుట నేను మోకాళ్లూని. మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యముచొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరు పారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను. మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక. ఆమేన్." (ఎఫెసీయులు 3:14-21)*

అపొస్తలుడైన పౌలు తన ఆధ్యాత్మిక అభివృద్ధి గురించి ఇలా చెప్పాడు:

*"క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను."*
*(ఫిలిప్పీయులు 3:14)*



# పిలుపు

చాలామంది వారి జీవితాలపై ఉన్న యేసు పిలుపును పూర్తి చేయరు. ఎందుకనగా వారి ప్రత్యేకమైన పిలుపు మరియు సేవ ఏమిటో వారికి తెలియదు కాబట్టి, మన పిలుపు సొంత సామర్థ్యాలను ఎక్కువగా ఉపయోగించడం మరియు దేవుడు మనకు ఇచ్చిన బహుమానాలు గురించి కాదు. తాను మన ముందు ఉంచిన పని కోసం తన దైవీకమైన వరం అవసరమై ఉన్నది.

ఈ విధంగా మనము పూర్తిగా దేవుని మీద ఆధారపడవలసి ఉంటుంది, అప్పుడు ఆయన శక్తి ద్వారానే ఈ పనిని మనము నెరవేర్చగలిగినట్లు మనకు తెలియును.

> మీరు దేవుని కోసం చేసే అన్ని కార్యకలాపాలను పేర్కొని, అప్పుడు మిమ్మల్ని ఇలా ప్రశ్నించుకొనండి: 'నేను ఈ పని ఆయన చెప్పినాడని చేస్తున్నానా?' వాటిలో దేనికైనా ఒకవేళ సమాధానం 'కాదు' లేక 'ఖచ్చితంగా తెలియదు' అనిపించినట్లైతే, అప్పుడు మీరు మళ్ళీ ఆలోచించాలి'
>
> (డన్కన్ వాట్కిన్సన్, IRNET, 2004)

మొదటిగా, మన పిలుపు, అంకితభావం గలిగి యేసు యొక్క అనుచరులుగ ఉండుటయే. మనం వేరొకరి కోసం పని పనిచేసినా లేక వ్యాపారం చేసినా, మనమేమి చేసినను, పూర్తిగా యేసుకు అంకితమై యుండవలెను. యేసును ప్రార్థించటానికి, యేసును స్తుతించుటానికి, యేసుకు సాక్షులుగా జీవించటానికి మరియు యేసు ప్రభువుకు ప్రతిష్టించుకొనుటకై మనలను మనము అంకితము చేసుకొనవలెను. సి హెచ్ స్పర్జన్ పలికినదేమనగా – "మనలను మన గురి నుండి దృష్టిని మళ్లించే విషయాలను ఉన్నతమైన పిలుపు లేని వారికి వదిలివేయాలి. వారు రాజకీయాలను నిర్వహిస్తారు, ఆర్థిక సమస్యలన పరిష్కరిస్తారు, విజ్ఞాన శాస్త్రాన్ని చర్చిస్తారు, మరియు చివరిగా విమర్శనాత్మకమైన కొత్త వివాదాలు పరిష్కరించుకోగలరెమో, కానీ ప్రభువైన యేసును సేవించడానికి అభిషేకింపబడిన రాజులైన యాజక సమూహముగా మనలను మనము ఆయనకు అప్పగించుకొనెదము. ఇది ప్రతి విశ్వాసి యొక్క విదియై యున్నది. ఇది మన ఏకైక లక్ష్యంగా ఉండాలి".

రెండవదిగ, ఆయన విశ్వాసులందరికి ఒక గొప్ప ఆజ్ఞ ఇచ్చాడు (మత్తయి 28:18-20; మార్కు 16:15-18; లూకా 24:46-48). సువార్త **ప్రతి** తెగలో ప్రతి వ్యక్తికీ అందించబడువరకు ఆయన తిరిగి రాడు. ఈ బాధ్యతను ఆయన ప్రతి విశ్వాసికి ఇచ్చి యున్నాడు. యేసు కూడా ప్రజలకు ప్రత్యేకమైన నియమాన్ని లేదా పిలుపును ఇస్తాడు. ఇది ఈ గొప్ప ఆజ్ఞకు సంబంధించిన ఒక నిర్దిష్ట పనియై ఉన్నది.

వారి నిర్దిష్టమైన పిలుపు ఏమిటో తెలియక, ఈ పుస్తకం యొక్క గ్రంథ కర్తలు ఎంతో తీవ్రతతో కొంత కాలము ప్రభువు యొద్ద కనిపెట్టుచుండగా, ఈ క్రింది ప్రార్థనను కనుగొన్నారు[9]. ఈ ప్రార్థనను ప్రార్థించిన మూడు వారాల్లోనే, ప్రభువు తన ప్రత్యేక పిలుపుని వాళ్లకి వెల్లడించాడు!

మీ జీవితములో దేవుడు తన పిలుపును బయలుపరచాలని ఆశించినట్లైతే మీరు ఈ ప్రార్థనను చేయవచ్చు.



**మీ పిలుపును బయలుపరచు ప్రార్థన**

"పరలోకమందున్నతండ్రీ, దయచేసి మీరు నన్ను పిలుస్తున్న ప్రజల కోసం మీ హృదయాన్ని నాకు ఇవ్వండి. యేసు నామములో. ఆమెన్."

ఒకసారి మన జీవితాల్లో దేవుని పిలుపు తెలుసుకున్న తర్వాత, దానిని చేయుట మనకు ఉత్తమము ఎందుకనగ అది మనకు దేవుని నుండి ఉత్తమమైనది. మనము ఇది పరిపూర్ణమైన ప్రణాళిక అని నిరీక్షింపవచ్చు - దీని నిమిత్తమే మనము సృష్టించబడి యున్నాము.

మీరు మీ పాదము కదలించడానికి సిద్ధంగా లేని యెడల మీ మార్గములోదారిచూపుమని దేవుణ్ణి అడగవద్దు!

*"మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము." (ఎఫెసీయులు 2:10)*

మరియు యేసు ఎల్లప్పుడూ మనతో ఉంటానని వాగ్దానం చేశాడు!

---

[9] ఎస్తేర్ బేకర్, నేను ఒకసారి ఒక బౌద్ధ నన్, 2009, ఇంటర్ వర్సిటీ ప్రెస్.


*"... నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను." (మత్తయి 28:20)*

# ప్రార్థన పరిచర్యకు సంబంధించిన ఆచరణాత్మక పరిశీలన

ప్రార్థన పరిచర్యను పర్యవేక్షించే సంఘము లేదా సంఘ కాపరి ఆచరణాత్మక పరిశీలనల గురించి అంగీకరించిన విధాన ప్రకటనను కలిగి ఉండాలి. వీటిని లేకున్నట్లైతే, ఇక్కడ కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి.

## *ప్రార్థన పరిచర్యను గూర్చిన మార్గదర్శకాలు*

**ప్రార్థన పరిచర్య సంఘ కాపరి యొక్క అధికారంతో మరియు నియమం మరియు ఒప్పందం క్రింద పర్యవేక్షింపబడాలి.**



**గమనిక:** ఈ రకమైన పరిచర్యలో సహాయపడే వ్యక్తి వారి స్వంత ప్రార్థనలో పశ్చాత్తాపం మరియు క్షమాపణ యొక్క ప్రార్థనలు **బిగ్గరగా చేయవలెను.** ఆ విధంగా వారికి సహాయపడే ప్రార్థన పరిచారకులు వినవచ్చు, వారికి మార్గనిర్దేశం చేయవచ్చు మరియు తరువాత వారితో ప్రార్థనలో ఏకీభవించవచ్చు (మత్తయి 18:19). ఒకవేళ ఆ వ్యక్తి ఇంతకు ముందెన్నడూ ప్రార్థించకపోతే, ప్రార్థన పరిచారకులు వారిని ప్రార్థనలో నడిపించాల్సిన అవసరం ఉంది, కాని వారు వెంటనే వారి స్వంత ప్రార్థనలను వారి మాటలలోనే ప్రార్థించాలి. హృదయం నుండి ప్రార్థనలు సాధారణంగా వారి మాటలలో ప్రార్థించే వ్యక్తి నుండి మాత్రమే వస్తాయి. వారు ఎలాంటి 'మత' భాషను ఉపయోగించాల్సిన అవసరం లేదని వివరించాలి; దేవునికి వారి హృదయాలు తెలుసు.

• సాధ్యమైనప్పుడల్లా ప్రశాంతమైన, నిశ్శబ్దమైన స్థలాన్ని ఎంచుకోండి.

• ప్రతి ప్రార్థన పరిచర్యను ప్రార్థనతో ప్రారంభించండి. సమయాన్ని దేవునికి అప్పగించండి మరియు ఆయన మార్గదర్శకత్వం మరియు నడిపింపు కొరకు అడగండి.

• తరచూ ఇద్దరు ప్రార్థన పరిచారకులు ఒక వ్యక్తికి పరిచర్య చేయడము ఉత్తమమై యున్నది. పరిచర్య చేయబడుచున్న వ్యక్తికి ,పరిచర్య బృందంలో కనీసం ఒక వ్యక్తి ఒకే లింగానికి చెంది ఉండాలి; అంటే మహిళకు మహిళ, పురుషునికి పురుషుడు. వీలైతే, ఒక స్త్రీ ఒక పురుషునితో లేదా ఒక పురుషుడు ఒక స్త్రీతో కలిసి ప్రార్థించుటకు అనుమతింప కూడదు. ఒక వివాహిత జంట సహాయం కోసం కలిసి వస్తే, కొంత పురోగతి వచ్చేవరకు మరియు వారు సమాధానపడి ఒక దగ్గరికి వచ్చు వరకు వారితో విడివిడిగా మాట్లాడటం మరియు ప్రార్థించడం మంచిది.

• ప్రార్థనా సహాయం పొందుకుంటున్న వ్యక్తి ఒకవేళ వారు చాలా లోతైన బాధలు, భావోద్వేగ గాయాలను కలిగివున్నప్పుడు ప్రార్థన పరిచారకుడిని తమ హృదయపూర్వకంగా నమ్మడానికి కొంత సమయం పట్టవచ్చు.

• పరిచర్య చేస్తున్నప్పుడు ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును మరియు మార్గదర్శకత్వాన్ని అనుసరించండి. ప్రార్థనా పరిచారకులలో ఒకరు వాక్య పరిజ్ఞానం లేదా దృశ్యాన్ని పొందుకున్నారని విశ్వసిస్తే, వారు దానిని సమావేశములో ఇతర ప్రార్థనా పరిచారకునితో నిశ్శబ్దంగా పంచుకోవాలి మరియు తరువాత ఏమి చేయాలో కలిసి నిర్ణయించుకోవాలి.

• బైబిలు నుండి తగిన లేఖనాలను ఉపయోగించి బైబిలు కోణంనుండి ఎల్లప్పుడూ సమస్యను పరిశీలించాలి. పరిచర్య చేస్తున్న ప్రతి ప్రార్థనా పరిచారకునికి బైబిలు బాగా తెలిసి యుండాలి మరియు సహాయం చేయబడుతున్న వ్యక్తి ఎదుర్కొంటున్న సమస్యలపై దైవిక / బైబిల్ దృక్పథాన్ని ఇవ్వగలగాలి..

*"దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము."* (2 తిమోతి 2:15)

• బంగారు సూత్రాన్ని పాటించండి: *"కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి."* (మత్తయి 7:12)

• పరిచర్య స్వీకరించే వ్యక్తి గురించి ప్రార్థనా పరిచారకుడు **ఎవ్వరితోను ముచ్చటించకూడదు**. మనము గోప్యతకు హామీ ఇవ్వలేము, ఎందుకనగ (ఉదాహరణకు) ఒక వ్యక్తి తాను పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు చెప్పిన లేక ఒప్పుకున్న, ఇది ఆందోళనకరమైన విషయము. కాబట్టి ప్రధాన కాపరితో సమాచారం **పంచుకోవలసిన** అవసరం ఉంది. (గోప్యత వాగ్దానం చేస్తే, దానిని **తప్పకుండా** పాటించాలి మరియు ఎవ్వరితో చెప్పకూడదు). వ్యక్తి అక్రమంగా చట్ట విరుద్ధంగా ఏదో చేస్తున్నట్లు అంగీకరిస్తే (లేదా వారు గతంలో చేసినట్లు చెబితే), చట్టం గూర్చి వారితో మాట్లాడడం అవసరం కావచ్చు. వారు ప్రార్థనా పరిచర్య కూడికను నిలిపివేయాలని కోరుకోవచ్చు. తాము చేసిన తప్పులను సరిచేసుకొని వారు అపరాధములకు పరిహారం చెల్లించు కొనులాగున దేవుడు కోర వచ్చునని వారికి తెలుపవలెను. ఇది ఆర్థిక పరిష్కారం కావచ్చు లేదా గాయపరచిన వ్యక్తికి క్షమాపణ చెప్పుటయే కావచ్చు.

• గౌరవప్రదమైన వైఖరిని కొనసాగించండి, ఇది ముఖ్యంగా అసహనానికి గురికావడం, అరవడం లేదా సహాయం చేయబడే వ్యక్తిని బెదిరించడం వంటివి మానుకోండి. ఒకవేళ ఆ వ్యక్తి సభను ఆపమని అడిగినట్లైతే, వెంటనే ఆపివేయ వలెను. వారు కావాలి అనుకుంటే, మరోసారి తిరిగి రావడానికి అవకాశం తెరిచి ఉంచాలి.

• పరిచర్య స్వీకరించే వ్యక్తి సహకరించకపోతే, వారిని వదిలివేయండి - వారిని బలవంతం చేయకండి. ఈ విధమైన పరిచర్యకై వారు సిద్ధంగా ఉండకపోవచ్చు. అది దేవుని సమయంలో జరుగును.

• వారు చేసిన దానినిబట్టి, చెప్పిన దానినిబట్టి లేదా వారికి చేయబడిన దానినిబట్టి, వారిని ఖండించకూడదు.

• ఒక వ్యక్తి పంచుకున్న సమాచారాన్ని ఉపయోగించకూడదు. వారికి వ్యతిరేకంగా సమాచారాన్ని ఎట్టి పరిస్థితిలోను ఉపయోగించవద్దు - ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉదా. ప్రసంగాలలో లేదా వ్యక్తిగత లాభం కోసం.

• ఎల్లప్పుడూ పరిచర్య చేయబడుచున్న వ్యక్తిని గమనిస్తూ ఉండండి (**కన్నులు తెరిచి!**), వారితో ప్రార్థిస్తున్నా సమయములో కూడా - వారికే గాని లేదా మీకే గాని ఏమైనా సంభవించవచ్చు!

• **ఎల్లప్పుడూ దేవునికి మహిమను ఇవ్వండి.** అహంకారాన్ని గమనించండి - దేవుడు చేసినదాని విషయమై నీవు ఎటువంటి మెప్పు తీసుకోవద్దు.

# పిల్లలకు పరిచర్య చేస్తున్నప్పుడు పాటించాల్సిన మరికొన్ని అదనపు మార్గదర్శకాలు

పరిచర్యకు ముందు, **పరిచర్య సమయములో మరియు తరువాత** పిల్లల సంరక్షణ చాలా ముఖ్యమైనది.

• ప్రతి బిడ్డ ఒక ఆత్మ, ప్రాణము మరియు శరీరము గల వ్యక్తియై ఉన్నారు. పిల్లలు హానికరమైన పరిస్థితులు వల్ల మరియు సరైన పెంపకం లేకపోవడం వల్ల దెబ్బతింటారు.

• మీరు పిల్లలతో ప్రార్థించే ముందు వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల సమ్మతి తీసికొనవలెను. పిల్లలు కూడా ప్రార్దించుటకు మరియు ప్రార్థన అంగీకరించుటకు సిద్ధంగా ఉండాలి.

• కనీసం ఇద్దరు నమ్మదగిన పెద్దలు వారితో ఎప్పటికి ఉండవలెను. నెమ్మదిగా, పిల్లలతో ముచ్చటించుట ద్వారా లేదా ఆడటం ద్వారా వారి యొక్క విశ్వాన్ని పెంచ గలరు.

• వారికి స్వేచ్ఛా సంకల్పం ఉందని గుర్తుంచుకోండి. ముందుగా వివరించకుండా మరియు అనుమతి అడగకుండా ఏమీ చేయవద్దు.

• పిల్లలకు నేర్పండి. పిల్లలు కలిగి ఉన్న తప్పుడు అవగాహనలను గుర్తించడానికి మరియు పిల్లలు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడండి.

• పిల్లలను 'ప్రముఖ' ప్రశ్నలను అడగవద్దు. ఉదాహరణకు: "మీ తండ్రి నిన్ను కొట్టాడా?" బదులుగా, ఈ విధంగా ప్రశ్న అడగండి: "మీ తండ్రి నీకు ఏం చేసాడు?"

• పరిశుద్ధాత్మ పిల్లలతో సూటిగా మాట్లాడాలని ఆశించండి (1 సమూయేలు 2:18; మత్తయి 18:3-4).

• పిల్లలు మాట్లాడటానికి లేదా పంచుకొనుటకు ఇష్టపడకపోతే, విరామం తీసుకోండి మరియు వారికి కొంత విశ్రాంతి నివ్వండి. వారు ఇంకా మాటలాడుటకు ఇష్టపడనట్లయితే వారు వదిలి వెళ్ళటానికి అనుమతించాలి.

• పిల్లలతో పరిచర్య సుమారు 1 గంట కన్నా ఎక్కువ సమయం తీసికోకూడదు.

• ఒక పిల్లవాడు కొట్టబడినప్పుడు లేదా వేధింపులకు గురైనప్పుడు, వారు సంబంధిత వ్యక్తిని క్షమించే స్థాయికి రావాలని వారిని ప్రోత్సహించండి. దీనికి సమయం కేటాయించాలి.

• వేధింపులకు గురిఅవుతున్న పిల్లలను నిర్లక్ష్యం చేయరాదు. పిల్లలపై వేధింపులు అనుమానాస్పదంగా ఉన్న లేదా ఆరోపింపబడిన, పిల్లల యొక్క తక్షణ ప్రయోజనాలను పరిరక్షించడానికి, వీలైతే పర్యవేక్షించే పాస్టర్తో సంప్రదించి, తగిన చర్యలు తీసుకోవాలి. అనగా వేధింపులు కొనసాగుతున్నట్లయితే వారు ఉన్న పరిస్థితి నుండి పిల్లలని తొలగించడమే.

## విడుదల కొరకు అదనపు మార్గదర్శకాలు

వివరించిన విధంగా ప్రజలతో ప్రార్థన చేసినప్పుడు, విడుదల జరగవచ్చు కాని సాధారణంగా దురాత్మల విషయంలో స్పష్టంకాకపోవచ్చు. అప్పుడప్పుడూ పరిచర్య చేయబడుచున్నవారికి వింత వ్యక్తీకరణలు ఉండవచ్చు (ఉదా. విపరీతమైన అలసట, మూర్ఛపోవుట, వణుకు, కళ్ళు తేలవేయడము). ఇది ఒక నిర్దిష్ట పాపముతో వ్యవహరించాల్సి ఉన్నదేమో అని సూచిస్తుంది. ఇది జరగడం ప్రారంభిస్తే, ఆ పాపాన్ని వెల్లడించడానికి వ్యక్తిని మరిన్ని ప్రశ్నలడిగి ఆ పాపమేమో తెలిసికోవలసి ఉంటుంది. ఆ ప్రత్యేకమైన పాపము నిమ్మిత్తమై వారి హృదయ పూర్వకంగా పశ్చాత్తాపపడి క్షమించటం వలన వ్యక్తీకరణ సాధారణంగా ఆగిపోతుంది ఎందుకంటే శత్రువు యొక్క చట్టపరమైన హక్కు తొలగించబడింది (సామెతలు 26:2; ఎఫెసీయులకు 4:27). సాధారణంగా ఏదైనా దురాత్మ వ్యక్తిని ఏ సంకేతం లేకుండా శాంతముగా వదిలిపేస్తుంది. కొన్నిసార్లు ఒక తేపు, దగ్గు లేదా ఆవలింత తో సంభవించవచ్చు. దెయ్యాలు ప్రత్యక్షమవడం పరిచర్యకు ఒక అడ్డంకి అయితే, ప్రార్థన పరిచారకుడు యేసు అధికారం గల నామములో దెయ్యాన్ని వెళ్లగొట్టవచ్చు.

సాధారణంగా ఏదైనా దురాత్మతో మాట్లాడటం లేదా అరవడం అవసరం లేదు. బదులుగా, మన దృష్టి ఎల్లప్పుడూ యేసు రక్తం యొక్క ప్రక్షాళన, క్షమించే పనిపై ఉండాలి; దేవుణ్ణి స్తుతించటం, ఆయనకు ప్రార్థించడం మరియు ఆత్మలో ప్రార్థించడంలో (భాషలలో) ఉండాలి. ఒక వ్యక్తి వారి పాపములను ఒప్పుకొని పశ్చాత్తాప పడి లేదా హృదయ పూర్వకంగా క్షమించట ద్వారా, దేవుడు వారి పాపమును తొలగించి, పాపం ఉండడం వల్ల వచ్చే దుష్ట సన్నిధి నుండి వారిని విడిపిస్తాడు. ఆ తర్వాత, ఆ వ్యక్తి, దేవుడు వారిలో శుద్ధీకరణ చేశాడని తెలుసుకుంటారు. వారు స్వేచ్ఛగా మరియు శాంతితో ఉంటారు.

కొంతమంది తిరిగి జన్మించిన క్రైస్తవులు కూడా దురాత్మ ప్రత్యక్షతలు అనుభవించారని గ్రంథకర్తలు కనుగొన్నారు. కొంతమంది క్రైస్తవులు ప్రతి క్రైస్తవ విశ్వాసికి "వారిలో క్రీస్తు" ఉన్నందున, ఒక క్రైస్తవునికి దుష్ట ఆత్మ ఉండటం అసాధ్యం అని అంటున్నారు. మీరు దయ్యాల గురించి ఏది నమ్మినా, ఒక

క్రైస్తవుడు చెడు ద్వారా ప్రభావితమవుతాడని స్పష్టమవుతుంది. యేసుకు మనలను మనము ఎక్కువగ సమర్పించికొని, మన జీవితాల్లో ఆయన పాలన మరియు అధికారానికి ఒప్పుకున్నపుడు, ఆయన మన పాపాలను వాటి ప్రభావాలను బయలుపరుస్తాడు మరియు మనము ఆయనను అడిగినప్పుడు వాటిని తొలగిస్తాడు. మరియు మన పాప స్వభావాన్ని సిలువ వేసి ఇతరులను క్షమించుట ద్వారా, మన పరలోకపు తండ్రి చెడు నుండి మనలను విడిపిస్తాడు (మత్తయి 6:12-13).

# ప్రతిపాదిత పరిచర్య ప్రణాళిక విభాగము

**గమనిక:** పరిచర్య కూడికలు 15 నిముషాల నుండి అనేక గంటలు పట్టవచ్చు, కాబట్టి ఒక్కో వ్యక్తికి 3 గంటలు ప్రణాళిక చేసుకోవచ్చు. ఆ వ్యక్తి 3 గంటలలో సహాయాన్ని పొందుకోలేకపోతే మరియు సమయం తక్కువగా ఉంటే, కూడికను ముగించి, మరియొక తేదిని వారికి నియమించండి.

1. "ప్రార్థన పరిచర్యకై (పైన) ఇవ్వబడిన మార్గదర్శకాలను" ఉపయోగించి, పరిచర్యను అందుకొనుచున్న వ్యక్తిని ప్రోత్సహించి వారి హృదయాలోని భారాల గురించి మీతో మాట్లాడమని చెప్పండి. వారు దేవుని దగ్గరికి రాడానికి వారికి సహాయాన్ని చేయడానికి మీరు వారితో ఉన్నారని వారికి భరోసా ఇవ్వండి. తగిన లేఖనాలను చదవండి. ఉదా. యాకోబు 5:16.

2. 2 తిమోతి 2:15 ను గుర్తుంచుకోండి: *"దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము."*

3. వ్యక్తితో మాట్లాడండి మరియు వారి జీవితాలలో పశ్చాత్తాపం మరియు/లేదా క్షమాపణ అవసరమైయున్న విషయాలు గుర్తించండి. ఇది స్పష్టంగా ఉండకపోవచ్చు మరియు తాను అనుకుని ప్రార్థన చేయబోతున్నరీతిగా కూడా ఉండకపోవచ్చు. పరిశుద్ధ గ్రంథములోని లేఖనాలను ఉపయోగించి సున్నితంగా దీనిని చేయండి. గుర్తుంచుకోండి,పరిశుదాత్మయే ఒప్పింపచేసేది, మనము కాదు. దేవుని ముందు నిజాయితీగా ఉండాలని వారికి గుర్తుచేయండి.

4. పరిచర్యను పొందుకొనే వ్యక్తిని బిగ్గరగా ప్రార్థించటానికి అభ్యర్థించండి, తద్వారా మీరు వారి ప్రార్థనలను వినవచ్చు మరియు ఏకీభవించవచ్చు. పరిశుద్ధ గ్రంథములో పాపపు ఒప్పుకోలు ప్రార్థన ఎల్లప్పుడూ బిగ్గరగా చేయబడింది.

5. దేవుడు వారి జీవితములో ఏమి చేస్తున్నాడో చూడడానికి, పరిచర్యను పొందుకొనే వ్యక్తి మాటలను వినండి మరియు వారిని దగ్గరగా చూడండి. పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా మీరు సమయం కొనసాగించాలా లేదా నిలిపివేయాలా లేదా దిశను మార్చాలా అనేది వారి ముఖ కవళికలు బట్టి తెలుసుకోవచ్చు.



6. వారు ప్రార్థించేటప్పుడు దేవునితో నిజంగా స్పష్టంగా మరియు నిజాయితీగా ఉండటానికి వారికి సహాయపడండి, వారు ప్రార్థించేటప్పుడు వాస్తవ సంఘటనలు మరియు వ్యక్తుల పేర్లను ప్రస్తావించునట్లు వారికి సహాయ పడండి. ఉదా. 'దేవా నీకు స్తోత్రం, దేవా నీకు స్తోత్రం, దేవా నీకు స్తోత్రం' వంటి పునరావృత వాక్యాలు చెప్పడం కంటే 'నేను నా సోదరిని కొట్టాను మరియు ఆమెపై చాలా కోపంగా ఉన్నాను, దయచేసి నన్ను క్షమించు' అని స్పష్టంగా ఉండాలి. ఇది వారి పాపాలకు బాధ్యత వహించునట్లు సహాయపడ్తుంది.  పాప పరిణామాల గూర్చి ప్రార్థించి, ఎక్కువగా పశ్చాత్తాపపడి సరిఅయిన రీతిలో క్షమించులాగున వారిని హెచ్చరించండి.

7. వారు పశ్చాత్తాప ప్రార్ధనను పూర్తి చేసిన తర్వాత, 1 యోహాను 1:8-10చదవండి మరియు ఈ నిర్దిష్ట పాపానికి వారు క్షమించబడ్డారని వారికి భరోసా ఇవ్వండి.

8. భక్తిహీన సంబంధాలను క్షమించి మరియు పశ్చాత్తాప పడిన తరువాత, మీరు ప్రార్థనలో భక్తిహీన సంబంధాలను విచ్ఛిన్నం చేయాలి. మీరు పరిశుద్ధ గ్రంధాన్ని "ఆత్మ యొక్క ఖడ్గాన్ని" ఉపయోగించి ప్రవచనాత్మకంగా ప్రతి బంధాన్ని 'నిర్మూలము చేయవచ్చు'.  ప్రతి ప్రమాణాలను మరియు పలుక బడ్డ ప్రతికూల మాటలను విసర్జించిన తరువాత, మీరు ప్రార్థన ద్వారా ఆ వ్యక్తిపై వాటి శక్తిని, యేసు నామము యొక్క అధికారాన్ని బట్టి విచ్ఛిన్నం చేయాలి.  యేసు రక్తములో వారిని కడిగి పవిత్ర పరచుమని దేవుణ్ణి అడగండి.

9. యేసును మరియు పరిశుద్ధాత్మను వారి హృదయంలోకి ఆహ్వానించునట్లు, వారిని తిరిగి దేవుని ప్రేమతో నింపుమని, పరిశుద్ధాత్మతో పొంగిపొరలునట్లుగా నింపుమని ఆయనను అడుగునట్లు వారిని హెచ్చరించండి.

10. పరిచర్య పొందుకొనే వ్యక్తిని యేసు తనతో మాటలాడునట్లు మరియు ఆయన మాటను, **నిశ్శబ్దంగా** వినునట్లు ఆహ్వానించండి. ఇది చాలా స్వల్ప ప్రార్థనయి ఉండాలి, ఆ తరువాత దేవుడు వారితో మాట్లాడటం వినుచుండగా, ఎక్కువ సమయం నిశ్శబ్దంగా ఉండాలి. దేవుడు వారికి ఒక మాట, ఒక లేఖనము, ఒక దృశ్యం లేదా ఏదైనా చేసిన 'అనుభూతి' లేదా 'భావం' ఇవ్వవచ్చు.

11. మీరు నిశ్శబ్దంగా వారిపై ప్రార్థన ఆశీర్వాదం పలుకుచుండగా, దేవుడు వారితో మాట్లాడునట్లు ఆయనకు సమయం ఇవ్వండి.

12. కొంత సమయం తర్వాత, ఏమి జరిగిందో వివరించడానికి వ్యక్తిని అడగండి, వారు ఎటువంటి అనుభూతి చెందారో, దేవుడు వారికి ఏమి చేశాడో తెలుసుకోండి. వారు దేవుని నుండి ఏమి పొందుకున్నారో దానికి అనుగుణంగా ఏదైనా ఒక లేఖనము వారికి సరిపోయేటట్టు ఉన్నట్లైతే దాన్ని వారికి చదివి వినిపించండి మరియు వారికి వ్రాసి ఇవ్వండి. ఉదాహరణకు, వారు ఒక ప్రకాశవంతమైన కాంతి చూసినట్లయితే వారు *"యేసు, "నేను లోకమునకు వెలుగై యున్నాను", అని వారితో చెప్పెను."* (యోహాను 8:12). దేవుడు మీకు ఒక 'మాట' లేదా 'దృశ్యాన్ని' ఆ వ్యక్తి కొరకు ఇవ్వచ్చు.

13. వారు సమావేశమునుగూర్చి ఎలా భావించారో, వారికిష్టమైనట్లయితే, చెప్పమని వారిని ఆహ్వానించండి.


14. వారిని ఆశీర్వదించిన తరువాత వారిని వెళ్ళుటకు అనుమతించండి.

15. పరిచర్య సమావేశం తరువాత, జట్టులో ఉన్న ఇతరులతో ప్రార్థించి మిమ్మును, మీరు విన్నదాని నుండి, ప్రత్యేకంగా మీ జ్ఞాపకశక్తిని శుద్ధి పరచుమని దేవుని అడగండి. దేవుడు తిరిగి మిమ్మును తన ప్రేమతో నింపి, నూతనంగా తన పరిశుద్ధాత్మతో నింపునట్లు అడగండి.

# కూర్పు

# కొత్త నిబంధనలో పశ్చాత్తాప జాబితాలు

*"ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు."* (రోమీయులు 3:23)



పాపం దేవునితో మన సంబంధాన్ని విచ్ఛిన్నం చేస్తుంది మరియు ఆయననుండి మనలను వేరు చేస్తుంది. కొత్త నిబంధనలో 21 జాబితాలు ఉన్నాయి మరియు అందులో 100 పాపాల కంటే ఎక్కువ పాపలగూర్చి పేర్కొనబడ్డాయి. ఈ జాబితాలలో 4వ ఆజ్ఞ -విశ్రాంతి దినమును ఆచరించుట తప్ప ,10 ఆజ్ఞలు కూడా ఉన్నాయి (రోమీయులు 14:5-6). అవి యేసు యొక్క కొత్త ఆజ్ఞకు లోతైన అర్థం ఇస్తాయి: *"మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని... నేను మిమ్మును ప్రేమించి నట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను."* (యోహాను 13:34).

*మన పాపాల పరిజ్ఞానమే మన మనసుల్లో ఎక్కడో ఉంది, కానీ దానిని గుర్తుంచుకోవడం కష్టం కావచ్చు. పరిశుదాత్మకు తెలుసు కాబట్టి మనకు సహాయం చేస్తాడు.*

*"దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసి కొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీకాయాసకరమైన మార్గము నాయందున్న దేమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపింపుము."* (కీర్తనలు 139:23-24)

*"ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును." (యోహాను 14:26)*

*మీరు ఈ లేఖనాలను చదివేటప్పుడు మీరు పాపము చేసిన చోటును మీకు చూపించమని ఆయనను అడగవచ్చు.*

మత్తయి 15:18-20

మార్కు 7:21-23

రోమీయులు 1:29-32

రోమీయులు 13:7-9

రోమీయులు 13:13-14

1 కోరింథీయులకు 5:9-11

1 కోరింథీయులకు 6:9-10

2 కోరింథీయులకు 12:20-21

గలతీయులకు 5:19-21

ఎఫెసీయులకు 4:17-19

ఎఫెసీయులకు 4:25-31

ఎఫెసీయులకు 5:3-4

కొలొస్సయులకు 3:5-6

కొలొస్సయులకు 3:8-9

1 తిమోతి 1:9-10

2 తిమోతి 3:1-5

తీతు 3:3-5

1 పేతురు 2:1

1 పేతురు 4:2-4

ప్రకటన 21:8

ప్రకటన 22:14

పశ్చాత్తాపం యొక్క ప్రయోజనాలు చాలా ఉన్నాయి. కొన్ని ప్రయోజనాలు ఉన్న లేఖనాలు:

కీర్తనలు 19:12-13

కీర్తనలు 32:1-5

కీర్తనలు 66:16-20

సామెతలు 28:13

యెషయా 55:7

లూకా 13:3

అపొస్తలుల కార్యములు 17:30

1 పేతురు 3:7, 12

## కొన్ని సాధారణ పశ్చాత్తాప అంశాలు

ఇది పశ్చాత్తాప అంశాల పూర్తి జాబితా **కాదు**, కానీ ఇది ఒక మార్గదర్శకత్వం మాత్రమే. మనము దేవుని వాక్యమైన పరిశుద్ధ గ్రంధమునకు విరుద్ధంగా ఏదైనా కార్యకలాపాల్లో పాల్గొన్నా లేదా ఏదైనా చేసినా, అది పాపం అవుతుంది మరియు దానిని మానివేసి, పశ్చాత్తాపపడి, ఆయన క్షమాపణను పొందాలని దేవుడు కోరుతున్నాడు. మనం చేస్తున్న పనిపై మనకు ఇబ్బందిగా అనిపిస్తే అది ఒక వేళ పరిశుద్ధాత్మ మనము తప్పు చేస్తున్నామని చూపిస్తున్నాడేమో.

*"నీవు చేయునది ఏదైనా సరైనది కాదని తలచినట్లైతే, నీవు పాపము చేయుచున్నావు." (రోమీయులు 14:23బి; యాకోబు 4:17)*

**ప్రభువా, నీ వాక్యము చెప్పుచున్నది...**

| | |
|---|---|
| అజ్ఞానం | యెషయా 5:13; హోషేయ 4:6; అపొ 17:30-31 |
| అతిశయము | యాకోబు 4:16 |
| అపవిత్రత | లేవియ 11:44; రోమీ 1:29; 2 తిమోతి 3:2; 1 పేతురు 1:15-16 |
| అబద్ధము | నిర్గమ 20:16; ఎఫెసీ 4:25; కొలొస్సీ 3:9; ప్రకటన 21:8 |
| అవినీతి | లేవియ 19:35; సామెతలు 20:23; లూకా 3:12-14; రోమీయులు 13:6-7 |
| అవిశ్వాసం/ నమ్మక పోవడము | కీర్తన 118:8; మత్తయి 13:58; మార్కు 9:19-24; లూకా 1:37 |
| అవిశ్వాసిని వివాహమాడుట | యెహోషువ 23:12-13; 1 రాజులు 11:2-4; ఎజ్రా 9:12; 2 కొరింథీ 6:14 |
| అశ్లీలత (కామము చూడుము) | |
| అసహనం | సంఖ్య 21:4-5; యాకోబు 1:12; 2 పేతురు 3:9 |
| అహం | మార్కు 10:44; 2 తిమోతి 3:2 |
| ఆందోళన | మత్తయి 6:25-34; ఫిలిప్పీ 4:6-7; యాకోబు 5:7 |
| అదృష్ట తాయిత్తులు | యెహెజ్కేలు 13:18, 20 |

| | |
|---|---|
| ఆత్మహత్య | నిర్గమ 20:13; అపొ 16:27-28; 1 కొరి 3:16-17, 6:19-20; |
| ఆలోచనలు | ఎఫెసీ 2:10; యాకోబు 1:18 |
| ఆత్మీయ స్వస్థత (బైబిలుకు సంబం-దించినది కాదు) | 2 దినవృ 16:12-13; కొలొస్సీ 2:8 |
| ఆశయం | మత్తయి 6:33; గలతీయులకు 5:20 |
| ఆశించుట | నిర్గమ 20:17; కొలొస్సయులు 3:5; యాకోబు 4:2 |
| ఈర్ష్య | సామెతలు 14:30; రోమీ 13:12-14; 1 కొరి 3:3; యాకోబు 3:16-18, 4:1-3 |
| ఋణము/ దశమభాగము చెల్లింపకుండుట | మలాకీ 3:8-12; రోమీ 13:7-9; యాకోబు 5:1-6 |
| కృతజ్ఞత లేని తనము | ద్వితీ 28:47-48; లూకా 17:17-18; ఫిలిప్పీ 4:8; 2 తిమోతి 3:2 |
| కోపం | సామెతలు 15:18; మత్తయి 5:22; గలతీయులకు 5:20; ఎఫెసీయులు 4:26-27; యాకోబు 1:19-21 |
| క్షమింపరానితనము | మత్తయి 6:14-16; మత్తయి 18:21-35; మార్కు 11:25-26 |
| క్షుద్ర ఆచారాలు | లేవీయ 19:26, 31; ద్వితీ 17:2-7, 18:9-14 |
| ఖండించు తీర్పు తీర్చుట | మత్తయి 7:1-2; రోమీ 14:13; యాకోబు 4:11-12 |
| గర్వము | 2 దినవృత్తా 32:26; సామెతలు 16:5; 2 తిమోతి 3:2; యాకోబు 4:6, 10; 1 పేతురు 5:5 |
| ఘనహీనత | ద్వితీ 5:16; 1 కొరింథీయులు 11:28-30; ఎఫెసీ 6:2 |
| ఘర్షణ | ఎఫెసీయులు 4:31; యాకోబు 4:1-2 |
| చెడు ఆలోచనలు | మార్కు 7:21; రోమీయులు 12:2; ఫిలిప్పీయులు 4:8 |
| చెడు మాటలు | సామెతలు 18:21; మత్తయి 5:22; మత్తయి 12:36-37; ఎఫెసీ 4:29; ఫిలిప్పీయులు 4:8; యాకోబు 1:26, 3:10 |
| చేదు | హెబ్రీయులు 12:15 |
| జాతకము | ద్వితీయోపదేశకాండము 18:10; యిర్మీయా 10:2 |
| జ్యోతిష్యం | యెషయా 47:13-14; యిర్మీయా 10:2 |

| | |
|---|---|
| తల్లిదండ్రులకు అవిధేయత | నిర్గమ 20:12; ఎఫెసీ 6:2; కొలొస్సయులు 3:20 |
| తాయిత్తు | యెహెజ్కేలు 13:20 |
| తిండిబోతు తనము | యెహెజ్కేలు 16:49; ఎఫెసీయులు 5:5; తీతు 1:12 |
| తిరస్కారం | యెషయా 49:14-16ఎ; మత్తయి 5:43-45; ఎఫెసీ 1:5-6; 1 థెస్స 4:9; 1 యోహాను 2:7 |
| తిరుగుబాటు | సంఖ్య 16ff, 27:12-14; ద్వితీ 9:7; 1 సమూయేలు 15:23; యోహాను 2:5, 14:15 |
| త్వరగా కోపపడుట | కీర్తన 37:8; సామెతలు 14:17, 29:22; ఎఫెసీ 4:31; తీతు 1:7 |
| దురాశ | అపోస్తుల 2:44-45; ఎఫెసీ 5:5; 1 తిమోతి 6:10 |
| దుర్వినియోగం | 1 కొరింథీయులు 6:10 |
| దేవుణ్ణి పూర్తిగా ప్రేమింపకుండుట | నిర్గమ 20:3; ద్వితీ 6:5; మత్తయి 6:33; మార్కు 12:29-30; యాకోబు 1:5-8; ప్రకటన 2:4-5, 3:15-16 |
| దేవునికి అవిధేయత | ద్వితీ 28:1; కీర్తన 2:12; లూకా 6:46-49; యోహాను 14:23-24; యాకోబు 1:22-25, 4:17 |
| దైవదూషణ | నిర్గమకాండము 20:7; 2 తిమోతి 3:2 |
| దొంగతనము | నిర్గమ 20:15; లూకా 19:8; ఎఫెసీ 4:28 |
| ద్వేషము | మత్తయి 5:43-45; 1 యోహాను 2:9-11, 3:15, 4:20-21; ఎఫెసీయులకు 4:31 |
| నిర్లక్షం | లూకా 9:62; ప్రకటన 2:4; ప్రకటన 3:2-3, 3:16 |
| నీచత్వము | కీర్తన 112:4, 5, 9; సామెతలు 19:17; మత్తయి 5:42; లూకా 3:11, 6:38; అపొస్తలుల కార్యములు 2:44-45; 1 యోహాను 3:17 |
| పచ్చ బొట్లు | లెవి 19:28 |
| పరిశుద్ధాత్మను వ్యతిరేకించుట | అపొస్తలుల 7:51; 1 థెస్సలొనీకయులు 5:19-21; 2 తిమోతి 3:5; హెబ్రీయులు 10:29 |
| పాక్షికత్వము | అపొ 10:34-35; రోమీ 2:11; ఎఫెసీ 6:9; కొలొస్సయులకు 3:25; యాకోబు 2:1-9 |
| ప్రతీకారం | లెవి 19:18; కీర్తన 94:1; ఒబదియా 15; మత్తయి 5:43-48, 6:14-15; రోమీ 12:19; హెబ్రీయులు 10:30-31 |
| ప్రమాణాలు/ ఒట్టు | మత్తయి 5:33-37; యాకోబు 5:12 |

| | |
|---|---|
| ప్రార్థన లేని తనము | 1 సమూ 12:23; మార్కు 14:37-38; ఫిలిప్పీ 4:6; 1 థెస్స 5:16-18 |
| ప్రేమలేనితనము | యోహాను 15:17; రోమీయులు 1:31; గలతీ 5:14; 1 యోహాను 4:7-8 |
| భయము | యెషయా 41:10, 43:1; మత్తయి 10:28-33; రోమీయులు 8:15; 2 తిమోతి 1:7; 1 యోహాను 4:18 |
| భార్యను కొట్టుట | సామెతలు 31:10-31; ఎఫెసీయులు 5:25-26; కొలొ 3:19; 1 తిమోతి 3:3; తీతు 1:7; 1 పేతురు 3:7 |
| మంత్రవిద్య | లెవి 19:31; ద్వితీయో 18:9-14; 1 సమూయేలు 15:23; అపొ 19:19; గలతీ 5:19-21; ప్రకటన 21:8 |
| మాయ | యెహెజ్కేలు 13:18, 20; అపొ 19:18-19; ప్రకటన 9:21, 22:15 |
| మూర్ఖత్వము | మత్తయి 7:12; యాకోబు 1:27, 2:14-17 |
| మైకము | సామెతలు 23:29-35; యెషయా 5:11-12; గలతీ 5:21; ఎఫెసీయులు 5:18; 1 తిమోతి 3:2-3 |
| మోసగించుట | సామెతలు 20:23; మార్కు 7:22; లూకా 16:10-13; రోమీయులు 13:6-7 |
| యుద్ధ కళలు | నిర్గమ 20:3-4; 1 కొరి 6:9-11; గలతీ 5:19; 1 యోహాను 5:21; ప్రకటన 22:15 |
| యేసును త్యజించుట | మత్తయి 10:32-33; హెబ్రీ 10:29; 1 యోహాను 2:22-23 |
| లంచగొండితనం | నిర్గమకాండము 23:8; ద్వితీ 10:17, 16:19-20; యోబు 36:18; ప్రసంగి 7:7; లూకా 3:14 |
| లైంగిక పాపము | నిర్గమ 20:14; అపొ 15:20; 1 కొరి 3:16-17, 6:18-20; గలతీ 5:19-21; 1 థెస్స 4:3; హెబ్రీయులు 13:4 |
| లోకత్వము | రోమీ 12:2; 2 తిమోతి 3:4; తీతుకు 2:12; 1 యోహాను 2:15-17 |
| విగ్రహారాధన | నిర్గమ 20:3-4; ద్వితీ 6:13-18, 32:16-18; కీర్తన 106:34-39; హోషేయ 4:12; 1 కొరి 6:9-11; గలతీ 5:19-20; 1 పేతురు 4:3; 1 యోహాను 5:21 |
| విగ్రహాలు | నిర్గమ 20:4-5; ద్వితీ 4:15-19, 6:13-18, 7:25-26, 12:2-4; యిర్మీయా 10:3-5; 1 యోహాను 5:21 |

| | |
|---|---|
| విడాకులు | మలాకీ 2:15-16; మార్క్ 10:2-12; 1 కోరింథీయులు 7:10-11; హెబ్రీయులు 13:4 |
| విమర్శ | రోమీయులు 14:13; ఎఫెసీ 4:2; ఫిలిప్పీయులు 4:8 |
| విరోధము | కీర్తన 133 [విరుద్ధమైన వ్యతిరేకత]; గలతీ 5:14-15 |
| వివాహేతర సంబంధం (లైంగిక పాపం చూడుము) | అపొ 15:20; 1 కొరి 6:15-20; 1 థెస్స 4:3; హెబ్రీయులు 13:4; యూదా 1:7 |
| వ్యభిచారం | నిర్గమ 20:14; మత్తయి 5:28-32; 1 కొరింథీయులకు 6:9-10 |
| వ్యామోహము | మత్తయి 5:28-29; మార్కు 7:21; రోమీ 1:26-27; గలతీ 5:19; 2 తిమోతి 2:22; 1 పేతురు 4:3 |
| వేషధారణ | మత్తయి 7:3-5,23:1-33; లూకా13:14-16,16:15; గలతీ 2:11-13 |
| సందేహము | మత్తయి 21:21-22; మార్కు 9:23-24; యాకోబు1:5-8 |
| సణుగుట | నిర్గమ 16:2; 1 కొరింథీ 10:10; యాకోబు 5:9 |
| సుద్దులు | లెవి 19:16; రోమీ 1:29-30; 2 కొరింథీ 12:20 |
| సోదే చెప్పుట | లేవీయు 19:26బి; ద్వితీ 18:10; యిర్మీయా 10:2; అపొ 16:16 |
| సోమరితనం | సామెతలు 24:30-34; 1 కొరి 9:27; యాకోబు 1:22; 2 తిమోతి 2:15 |
| స్వంతప్రయత్నంపై ఆధారపడడము | కీర్తన 118:8-9; రోమీ 4:3; గలతీ 2:16, 3:6-12; ఎఫెసీయులకు 2:8-10; హెబ్రీయులు 11:6 |
| స్వనీతి | మత్తయి 23:6-7; లూకా 18:9-14; ఫిలిప్పీ 3:8-9 |
| స్వలింగసంపర్కం | లెవి 18:22; రోమీ 1:26-27; 1 కొరి 6:9-10 |
| స్వార్థం | రోమీ 2:8; ఫిలిప్పీయులకు 2:3-4; యాకోబు 3:16 |
| స్వీయ సంకల్పం/ మూర్ఖత్వం | 1 సమూయేలు 15:23; 2 దినవృ 30:8-9; రోమీ 2:5 |
| హత్య | నిర్గమ 20:13; మత్తయి 5:21-22; 1 యోహాను 3:15; ప్రకటన 21:8 |
| హింస | కీర్తన 7:16; సామెతలు 16:29; 1 తిమోతి 3:3; తీతు 1:7-8 |


### *మీ కుటుంబ చరిత్ర పట్టికను చేయుట*

కుటుంబ చరిత్ర పట్టిక మన వివిధ తరాల చిత్రాలను దృశ్య రూపంలో చూడడానికి అనుమతిస్తుంది. ప్రత్యేకంగా, పట్టిక మన అనేక తరాలపై ఆశీర్వాదాలు మరియు/లేదా శాపాలు ఏ విదంగా ఉండినవో గుర్తించడానికి సహాయపడుతుంది. కుటుంబాలు సంక్లిష్టంగా ఉంటాయి, కాబట్టి మనము వాటి పద్ధతులను గుర్తించడానికి పట్టిక తయారు చేసి అధ్యయనం చేయవచ్చు.

మనము కుటుంబ చరిత్ర పట్టిక తయారు చేసినప్పుడు ప్రజలను సూచించడానికి చిహ్నాలను మరియు కుటుంబ సంబంధాలకు గీతలను ఉపయోగిస్తాము. ఇది పట్టికను సాధారణంగా ఉంచడానికి సహాయపడుతుంది. కాబట్టి ఒక కుటుంబ సభ్యులను గీయడానికి:

i. ఒక పురుషుని గుర్తించడానికి చతురస్రం 
మరియు ఒక స్త్రీని గుర్తించడానికి ఒక వృత్తము  ఉపయోగిస్తాము.


ii. వివాహం ఒక సమాంతర రేఖను పురుష మరియు స్త్రీ మధ్యలో గీయుట ద్వారా సూచించబడుతుంది



*జంట*

iii. వివాహం ద్వారా కలిగిన పిల్లలను వివాహం పట్టిక నుండి తీసిన ఒక విభాగంగా గుర్తింపవచ్చు (క్రింద చూడండి)

ఇది ముగ్గురు పిల్లలతో ఉన్న జంటను చూపించే ఒక సాధారణ కుటుంబ చరిత్ర పట్టికలో ఇది ఒక ఉదాహరణ.




*జంట*


*జంట ద్వారా కలిగిన పిల్లలు*

పైన చెప్పబడిన రీతిగా జంట యొక్క మొదటి బిడ్డ ఒక అమ్మాయి, రెండవ బిడ్డ అబ్బాయి మరియు మూడవ బిడ్డ కూడా ఒక అమ్మాయి.

క్రింద చిత్రంలో, పిల్లలు అందరు ఇప్పుడు వివాహం చేసుకున్నారు.




దిగువ ఉదాహరణలో, రెండవ తరంలో ముగ్గురు పిల్లలు కూడా పిల్లలను కలిగి ఉన్నారు. పట్టిక ఇప్పుడు 3 తరాలను చూపిస్తుంది: తాతమ్మమ్మలూ, తల్లిదండ్రులు మరియు పిల్లలు.




ఉదాహరణకు పైన చూపబడిన పట్టికలో, తాతఅమ్మమ్మల యొక్క మొదటి బిడ్డ ఒక కూతురు. ఆమె వివాహం తరువాత ఆమెకు ఒక కూతురు మరియు ఇద్దరు కొడుకులు కలిగినారు. తాతఅమ్మల యొక్క రెండవ బిడ్డ కొడుకు. అతని వివాహం తరువాత తనకు ఒక కూతురు కలిగినది. తాతఅమ్మల మూడవ బిడ్డ కూడా కూతురు. ఆమె వివాహం తరువాత ఆమెకు ఇద్దరు కొడుకులు కలిగినారు. మూడవ తరం (మనుమళ్ళు) అంత మొదటి బంధువులు.

మీ స్వంత కుటుంబ చరిత్ర పట్టికలో, మీకు తెలిసిన అనేక తరాలను మీరు చేర్చవచ్చు.


మీ స్వంత కుటుంబానికి ఒక పట్టిక గీయండి. పైన వివరించిన విధంగా మీ కుటుంబ చరిత్ర పట్టికలో, మీ కుటుంబ సభ్యులందరూ, తరానికి చెందిన తల్లితండ్రుల వివరాలతో ప్రారంభించండి. వ్యక్తులను సులభంగా గుర్తించడానికి మీరు వ్యక్తుల పేర్లను పట్టికలో ఉంచితే మంచిది. మీతల్లి వైపు కుటుంబ సభ్యులకు ఒక ప్రత్యేకమైన చార్టును మరియు మీ తండ్రి వైపు వారికి వేరే చార్టును వ్రాయవలెను.

సాధారణ వ్యవస్థను ఉపయోగించి కొన్ని గురుతుల ద్వారా (ఉదా: రంగు, చిహ్నం లేదా అక్షరము) మీరు అనుకున్న లక్షణాలు ఉన్న ప్రతిఒకరిపక్కన గురుతును ఉంచండి. క్రింద పేర్కొన్న బాధల జాబితాను ఉపయోగించి, మొదట అంశం 1 తో మొదలు పెట్టి ఒక లక్షణాన్ని చూడండి. మీరు చూడదలచిన ఇతర సమస్యలు మీ కుటుంబంలో మీరు కనుగొనవచ్చు. వాటిని ఒకే విధంగా మీ కుటుంబ చరిత్ర పట్టికలో గుర్తించండి.

1. వివాహ సమస్యలు (విడిపోవడం/విడాకులు/బహుభార్యాత్వం/వ్యవహారాలు)
2. విషాద అనారోగ్యం/అకాల మరణం
3. ఆర్థిక వైఫల్యం
4. కుటుంబ అసంతృప్తి/విచ్ఛిన్నం
5. దీర్ఘకాలిక అనారోగ్యం (మానసిక, శారీరక)
6. సంతానోత్పత్తి సమస్యలు/పిల్లల లేమి
7. ప్రమాదాలు
8. వ్యసనాలు
9. విఫలమైన గమ్యం (విధి)
10. అత్యాచారయత్నం/ దుర్వినియోగం

ఈ బాధల్లో చాలా మీ కుటుంబంలో ఉండవు లేదా రహస్యంగా ఉంచబడ్డాయేమో.

కుటుంబ చరిత్ర పట్టికను ఎలా ఉపయోగించాలో ఉదాహరణ




ఈ కుటుంబ చరిత్ర పట్టికలో, ప్రతి కుటుంబానికి చెందిన రెండో సంతానం (అందరు పురుషులు) నిరాశ లేదా మానసిక అనారోగ్యానికి గురవుతున్నట్లు గమనించవచ్చు.

వేర్వేరు రంగులతో మరియు చిహ్నాలతో మీరు వేర్వేరు బాధలను చూపవచ్చు.

మీరు మీ కుటుంబాన్ని తలంచుకొని ప్రార్థించండి. మీ కుటుంబం గురించి ఆయన విధానం ఏమిటో మీకు చూపించమని పరిశుద్ధాత్మను అడగండి.

మీరు ఎన్నైనా పట్టికలను చేయవచ్చు మరియు ఎన్నైనా విషయాలను చూపించవచ్చు - ఆశీర్వాదాలు లేదా బాధలు, వైఖరులు మరియు ప్రవర్తనలు (దైవికమైనవి మరియు / లేదా పాపానికి సంబంధించినవి), మంచి వాటి కొరకు దేవునికి కృతజ్ఞతలు చెప్పుట మంచిది. కానీ బాధ కలిగించు విధానాలు లేదా తరచుగా బాదించు విషయాలు ఉన్నట్లయితే, అప్పుడు మీ కుటుంబం ఆశీర్వాదంలో నివసిస్తున్నట్లు కాదు మరియు మీ కుటుంబంపై ఒక శాపం ఉండవచ్చు.

మిమ్మల్ని విడిపించడానికి, యేసు మీ కోసం మరియు మీ కుటుంబం కోసం చేసినదానిని మీరు ఎలా స్వీకరించగలరో తెలుసుకోవటానికి మరియు శాపానికిగల కారణమేంటో తెలుసుకోడానికి 'దైవిక వారసత్వం యొక్క పునరుద్ధరణ' పై అధ్యాయం చదువండి.

**సాక్ష్యం**

**యేసు నా కుటుంబం యొక్క పాపం బయలుపర్చాడు**

"విజయవంతమైన క్రైస్తవ జీవితం నాకు క్రొత్త స్వేచ్ఛను తెచ్చింది. నా కుటుంబ చరిత్ర పట్టిక గీచిన తరువాత, నేను తరాల ద్వారా వస్తున్న పాపపు సమస్య ఏమైనా ఉన్నదా అని చూసాను కానీ స్పష్టముగా నాకేమియు అగుపడలేదు. సమావేశం ముగియు సమయానికి, నేను చార్ట్ పట్టుకొని నా తండ్రి మరియు తోబుట్టువుల చతురస్రాలు మరియు వృత్తాలు చూచినప్పుడు, వారు పేజీలో "ఆందోళన" కనిపించింది. నేను మరల దృష్టి వుంచడానికి ప్రయత్నించాను, కాని చతురస్రాలు మరియు వృత్తాలు ఈ పేజీలో చూడడానికి బాధగా ఉన్నాయి . నన్ను క్షమించమని దేవునికి ప్రార్దించుట, నా గత పాపాలను నా తండ్రి మరియు అతని తోబుట్టువుల పాపాలనిమిత్తము, పశ్చాత్తాపపడి వాటిని విడిచిపెట్టుట చాలా అవసరమున్నట్లు నేను గ్రహించాను. ఒక సహచరుడితో నేను ప్రార్థన మార్గనిర్దేశం తయారు చేసాను. చివరిగా యేసును నా హృదయములోనికి తిరిగి వచ్చి పరిశుద్ధాత్మతో నన్ను తిరిగి నింపమని ఆహ్వానించాను. ఇది 2 సంవత్సరాల క్రితం జరిగింది. అప్పటి నుండి, నేను ప్రభువుతో దగ్గరగా నడుస్తున్నట్లు భావిస్తున్నాను, లేఖనాలలో మునిగి మరియు వాక్యం ముందువెనుక భాగాన్ని గ్రహించ గలుగుతున్నాను. నేను తరచుగా చిన్న విషయాలలో ఆనందిస్తాను. పరిశుద్ధాత్మ నన్నునడిపిస్తుంది మరియు కొన్నిసార్లు నేను ధైర్యంగా ఉంటాను! ప్రతి వారపు బైబిలు అధ్యయన బృందంలో విజయవంతమైన క్రైస్తవ జీవితము అను ఈ పుస్తకాన్ని ఉపయోగించాలని నేను ప్రణాళిక చేస్తున్నాను."

## *తరాల ఆశీర్వాదాల యొక్క విస్తృత ప్రార్ధన* [10]

బైబిల్ ను అనుసరించి, పాపాలకు ఫలితంగా ప్రతికూల పరిణామాలు (శాపాలు) కలుగును, వాటిని ఒప్పుకొని మరియు పశ్చాత్తాపం చెందుటకు ఈ క్రింధ ప్రార్ధన. మన పూర్వీకులు ఎలా పాపం చేశారో మనకు తెలియదు కనుక ఇది '**ఒక వేళా**' అనే ప్రార్ధనగా చేయవచ్చు. అప్పుడు మన నుండి ప్రతికూల పరిణామాలు (మన కుటుంబ సభ్యులు, మన సంఘాలు మరియు మన దేశము) తొలగించి, తన అనంత ఆశీర్వాదాలు మనకు విడుదలచేయమని ఆయనను అడగ వచ్చు.



"ప్రియమైన పరలోకపు తండ్రీ, నేను, మరియు నా పూర్వీకులు ప్రతితరం వారు ఆదాము మరియు హవ్వ వరకు, నీకు వ్యతిరేకంగా చేసిన పాపాన్ని ఒప్పుకొనుచున్నాను; మేము పాపము చేసి దుర్మార్గంగా వ్యవహరించాము (2 దిన 6:37).

"పరిశుద్ధ గ్రంధము చెప్పు రీతిగా నా మీదికి, నా కుటుంబము మీదికి, నా సంఘము మీదికి మరియు నా దేశము మీదికి శాపాలు వచ్చునట్లుగా మేము ఒక వేళ పాపము చేసినామేమో అని నేను అంగీకరిస్తున్నాను.

"ఒకవేళ నేను ఎప్పుడైనా పాపం చేసిఉంటే దయచేసి నన్ను మరియు నా పూర్వీకులలో ప్రతి ఒక్కరిని ఆదాము మరియు హవ్వ వరకు కూడా క్షమించండి.

- మేము నీ వైపు తిరుగులేదు, లేదా మీకు తగిన మహిమ ఇవ్వ లేదు (ప్రకటన 16:9)
- మేము మా హృదయాలతో, ఆత్మలతో, మనస్సులతో మరియు శక్తితో నిన్ను ప్రేమించలేదు (ద్వితీ 6:4-5; మార్కు 12:30; 1 కొరింథీ 16:22; 1 యోహాను 5:21)

[10] ఇది పాపాల యొక్క సమగ్రమైన జాబితా కాదు, కానీ బైబిల్లో శాపములతో సంబంధం కలిగి ఉన్నవి మాత్రమే.

- మేము నిన్ను నిరాకరించి, మీ ఆదేశాలను నిర్లక్ష్యం చేసి మా ఇష్టానుసారంగా నడచుకున్నాము (ద్వితీ 11:28; ద్వితీ 27:15-26; ద్వితీ 28:15; యెషయా 24:5-6; యెషయా 53:6; యిర్మీయా 11:3)
- మా సృష్టికర్త అయిన మిమ్మును మేము పూజించలేదు, కాని మేము సృష్టిని, మమ్మును మేము, ఇతర ప్రజలను మరియు ప్రతి విధమైన విగ్రహాలను పూజించాము (నిర్గమ 20:4-6; ద్వితీ 4:15-19; ద్వితీ 27:15; రోమీ 1:21-23; ఎఫెసీ 5:5; 1 యోహాను 5:21; ప్రకటన 21:8)
- మేము నీ మీద నమ్మకము ఉంచలేదు కానీ మా పై మేము మరియు ఇతర వ్యక్తులపై నమ్మకం ఉంచాము (కీర్తన 118:8; యిర్మీయా 17:5)
- మేము మంత్రవిద్య మరియు ఇతర రకాల క్షుద్ర కార్యకలాపాలు అభ్యసించాము (ద్వితీ 11:28; ద్వితీ 27:15; ప్రకటన 21:8)
- మేము మా తల్లిదండ్రులను అగౌరవించి మరియు అవిధేయులమయ్యాము (నిర్గమ 20:12; ద్వితీ 27:16; ఎఫెసీ 6:2)
- కామం, వ్యభిచారం,మా తల్లిదండ్రుల జీవిత భాగస్వాములతో లైంగిక సంపర్కం, స్వలింగసంపర్కం, అశ్లీలత మరియు జంతువులతో లైంగిక సంపర్కం సహా అన్ని రకాల లైంగిక పాపం మరియు వక్రబుద్ధికి మేము పాల్పడ్డాము (ఆదికాండము 38:9-10; నిర్గమ 20:14; ద్వితీ 27:20-23; యెహెజ్కేలు 22:10-11; మత్తయి 5:27-28; రోమీ 1:26-27; 1 కొరి 6:9, 15-20; ఎఫెసీ 5:5; ప్రకటన 22:15)
- మేము అవిశ్వాసులను వివాహం చేసుకున్నాము మరియు అవిశ్వాసులతో ఒడంబడిక చేశాము (నెహెమ్యా 13:23-25; 2 కొరింథీ 6:14-15)
- మేము ఆత్మహత్యలు, హత్యలు మరియు అబార్షన్లతో సహా అమాయక ప్రజలను హతమార్చాము (ఆది 9:5; నిర్గమ 20:13; ద్వితీ 28:47-48; కీర్తన 71:6; కీర్తన 139:13-17; యెషయా 49:1, 5; మత్తయి 5:21-22; మార్కు 8:34; రోమీ 13:9-10)
- మేము మా పొరుగువారిపై దాడి చేసాము, కొన్నిసార్లు రహస్యంగా (ద్వితీ 27:24; మార్కు 12:31; 1 యోహాను 3:15)

- మేము లంచాలు తీసుకున్నాము, అమాయక ప్రజల మరణానికి దారితీసిన లంచాలు కూడా తీసుకున్నామెమో (ద్వితీ 27:25)
- చంపబడిన వారి మృతదేహాలను మేము అదే రోజున ఖననం చేయలేదు (ద్వితీ 21:23; గలతీ 3:13)
- మేము నమ్మకంగా దశమభాగాని చెల్లించలేదు లేదా మీరు మాకొరకు నియమించిన మందిరానికి హాజరు కాలేదు (ద్వితీ 12:11; మలాకి 3:9)
- పేదరికానికి మా కన్నులను మూసుకున్నాము మరియు అవసరంలో ఉన్నవారికి సహాయం చేయలేదు (సామెతలు 28:27; మత్తయి 25:41-46)
- పరదేశీకి, తండ్రిలేని వారికి మరియు విధువరాలికి న్యాయము చేయలేదు (ద్వితీ 27:19; యెషయా 58:6-7; యాకోబు 1:27)
- మేము నీ పరిశుద్ధ నామాన్ని ఘనపర్చలేదు (ద్వితీ 28:58; జెకర్యా 5:4; మలాకీ 2:2; ప్రకటన 16:9)
- మేము నిన్ను, ఇతర ప్రజలను మరియు మమ్మును శపించినాము (2 సమూయేలు 19:21; యోబు 2:9; కీర్తన 109:17; మత్తయి 5:22; 1 కొరి 11:29; యాకోబు 3:10; ప్రకటన 16:9, 11)
- ఇశ్రాయేలీయులైన నీ ఎంపిక ప్రజలను, శపించినాము కానీ ఆశీర్వదించలేదు, (ఆది 12:3; యెషయా 45:17; రోమీ 11:28బి-29)
- మేము అబద్ధం చెప్పి తప్పుగా ప్రమాణం చేశాము (జెకర్యా 5:4; ప్రకటన 21:8; ప్రకటన 22:15)
- మేము భూమిని దొంగిలించాము మరియు ఇతరుల సరిహద్దులను కదిలించాము (ద్వితీ 19:14; ద్వితీ 27:17; సామెతలు 22:28)
- మేము మద్యం మరియు ఇతర మత్తుపదార్థాలతో మత్తుగా ఉండినాము (సామెతలు 23:29-35; రోమీయులు 13:13; 1 కోరి 11:27)
- నీ సువార్తను మేము పంచుకోలేదు (లేవీయ 19:14; ద్వితీ 27:18; లూకా 17:2; గలతీ 1:8; 2 పేతురు 2:14)

• నీ కృప యందు మాత్రమే విశ్వశించుటకు బదులుగా మా స్వంత ప్రయత్నాల ద్వారా మమ్ముకను మేము రక్షించుకొనుటకు ప్రయత్నించాము (మార్కు 1:15 రోమీయులు 4:1-24 ప్రత్యేకంగా 24; రోమీయులకు 10:9, 13; గలతీయులకు 3:6-12; ఎఫెసీయులకు 2:8-10)

"నేను నా పూర్వీకులు ఆదాము హవ్వలవరకు ఉన్న, ప్రతి తప్పుడు ఆలోచన, మాట మరియు చర్యలను నేను అంగీకరిస్తున్నాను. నేను ఈ పాపాలను విడిచిపెడుతున్నాను. దయచేసి నన్ను, నా పూర్వీకులను, నా సంఘాన్ని మరియు నా దేశాన్ని మేము తెలిసి తెలియక చేసిన ప్రతి పాపాన్ని క్షమించండి.

"మా పాపాల కొరకై మరణించి, ధర్మశాస్త్రం ప్రకటించిన శాపము నుండి మమ్మును కాపాడి నందుకు యేసు ప్రభువా నీకు వందనాలు. మా పాపాలకు రావలసిన శాపాన్ని నీపై తీసికున్నావు (గలతీయులకు 3:13-14). దీనిపై నాకున్న విశ్వాసం కారణంగా, నజరేయుడైన యేసుక్రీస్తు అధికారం గల నామంలో, నా పై, నా కుటుంబంపై, నా సంఘముపై మరియు నా దేశంపై ఉన్న ప్రతి శాపాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాను.

"పరలోకమందున్న నా తండ్రి, నన్ను, నా కుటంబాన్ని, నా సంఘాన్ని మరియు నా దేశాన్ని శుద్ధిచేసి రక్షించి, చెడునుండి కాపాడి ఆకాశము క్రింద ఉన్న ప్రతి ఆశీర్వాదాన్ని మాకు మరియు వెయ్యి తరములకు దయచేయుమని అడుగుచున్నాను (ఎఫెసీయులకు 1:3). మీకు వందనములు . నేను నిన్ను ప్రేమించి నీకు విధేయుడనై, మరియు నన్ను నేను నీకు దృఢంగా అప్పగించుకొనుచున్నాను (ద్వితీయోపదేశకాండము 30:20; యెహోషువ 24:15; మార్కు 12:30). దయచేసి నాకు సహాయము చేయుము పరిశుద్ధాత్మ, నీవు నాకు కావాలి. దయచేసి ఈ రోజు నన్ను నూతనముగా నింపండి.

"పరలోకపు తండ్రీ, సకలాశీర్వచన స్తోత్రములకు మించిన నీ ఘనమైన నామము స్తుతింపబడునుగాక! (నెహెమ్యా 9:5బి). యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను. ఆమెన్."

# నేను క్రీస్తులో ఏమైయున్నాను

తిరిగి జన్మించిన క్రైస్తవునిగా, నేను క్రీస్తులో మరియు ఆయన నాలో ఉన్నాడు. ఈ క్రింది లేఖనాలలో ప్రతి ఒకటి నా జీవితములో పూర్తిగా నిజమై ఉన్నవి. వాటిని మరింత నిజమైనవిగ చేయడానికి నేను ఏమీ చేయలేను. కానీ, నా విషయమై దేవుడు ఏమి చెబుతున్నాడో దానిని నమ్ముట ద్వారా ఈ సత్యాలను నా జీవితములో మరింత సమర్థవంతంగా చేయగలుతాను. క్రీస్తులో ...

... నేను ప్రేమింపబడుచున్నాను:

- నేను దేవుని కుమారుడను (యోహాను 1:12; రోమీయులు 8:14; గలతీయులకు 3:26, 4:6-7; ఎఫెసీయులు 1:5)
- నేను యేసు క్రీస్తు స్నేహితుడను (యోహాను 15:15) మరియు తోబుట్టువును (హెబ్రీయులకు 2:11) నేను దేవునిచే ప్రేమింపబడుచున్నాను.
- దేవుడు యేసును ప్రేమించునంతగా నన్ను కూడా ప్రేమిస్తున్నాడు (యోహాను 17:23)
- నేను దేవుని ప్రేమనుండి వేరు చేయబడలేను (రోమా 8:35-39)
- నేను క్రీస్తు శరీరంలో సభ్యుడను (1 కొరింథీయులకు 12:27; ఎఫెసీయులకు 5:30)

... నేను అంగీకరించబడ్డాను:

- యేసుక్రీస్తు నందు విశ్వాసంద్వారా నేను దేవుని దృష్టిలో సరిచేయబడినాను (రోమీయులు 5:1)
- నా పాప పరిహారం నుండి నేను విముక్తి పొందాను (రోమీయులు 3:24; కొలొస్సయులు 1:14)
- నేను పాపం విషయమై చనిపోయాను. నా జీవితం క్రీస్తు జీవితం (రోమీయులు 6:1-6; గలతీయులకు 2:20; కొలస్సీయులకు 2:11)
- నేను శిక్షావిధినుండి శాశ్వతంగా విడిపింపబడ్డాను (రోమీయులు 8:1 మరియు 8:31-34)
- నేను సహాయం కొరకు దేవునియొద్దకు ధైర్యంగా రావటానికి అర్హుడను (ఎఫెసీయులకు 2:18, 3:12; హెబ్రీయులకు 4:16)

… నేను ప్రాముఖ్యుడను:

- నేను అనర్హమైన హక్కు, విశ్వాసం మరియు సంతోషం ఉన్న స్థలములో ఉన్నాను (రోమీయులు 5:2)
- నేను నిజమైన ద్రాక్షావల్లిలో ఒక కొమ్మను, క్రీస్తు జీవం ప్రవహించు ఒక దారను (యోహాను 15:1, 5)
- నేను దేవుని స్వంత సొత్తై ఉన్నాను (1 పేతురు 2:9)
- పరిశుద్ధమైన జనమును, ఏర్పరచబడిన వంశములో నేను ఒక సభ్యుడిగా ఉన్నాను (1 పేతురు 2:9-10)
- పరలోకవిషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదముచే నేను ఆశీర్వదింప బడ్డాను (ఎఫెసీయులకు 1:3)

… నేను సురక్షితంగా ఉన్నాను:

- నేను యేసుతో దేవుని యందు దాచబడి యున్నాను. దేవుడు దీనిని చేశాడు (1 కొరింథీయులకు 1:30; కొలొస్సయులు 3:3)
- నేను దేవుని అద్భుతమైన దయ, కృప మరియు కనికరమునకు ఉదాహరణ అయి ఉన్నాను (ఎఫెసీయులకు 2:7)
- దేవుడు నాలో ప్రారంబించిన మంచి పనిని పరిపూర్ణము చేయగలడని నేను నమ్ముతున్నాను (ఫిలిప్పీయులకు 1:6)
- నేను దేవుని వలన జన్మించాను; దుష్టుడు నన్ను ముట్టలేడు (1 యోహాను 5:18)
- నేను ఏర్పర్చబడి, అభిషేకింపబడి, దేవునిచే ముద్రింపబడినాను (2 కొరింథీయులకు 1:21-22)

**...** నాకు ఒక ఉద్దేశము కలదు:

- నేను దేవునిలా నిజంగా నీతిమంతుడిగా మరియు పవిత్రంగా ఉండుటకు పిలువబడ్డాను (ఎఫెసీయులకు 4:24; 2 కొరింథీయులకు 5:21; 1 పేతురు 1:15-16)
- నేను యేసుచే ఎన్నుకొని ఆయన కొరకు ఫలించడానికై నియమించబడ్డాను (యోహాను 15:16)
- నేను లోకానికి ఉప్పును మరియు లోకానికి వెలుగై ఉన్నాను (మత్తయి 5:13-14)
- నేను రాజులైన యాజక సమూహములో దేవుని యాజకుడనై ఉన్నాను (1 పేతురు 2:9)
- నన్ను బలపరచు క్రీస్తునందే నేను సమస్తమును చేయగలను (ఫిలిప్పీయులకు 4:13)

**...** నేను ఒక అద్భుతమైన శాశ్వత స్వాస్థ్యమును కలిగి ఉన్నాను:

- దేవుని మహిమను మరియు శ్రమను అనుభవించుటకు నేను క్రీస్తుతో కూడా వారసుడను (రోమీయులు 8:17; గలతీయులకు 4:6-7)
- నేను పరలోక పౌరుడను, ఇప్పుడు పరలోకములో కూర్చుండి ఉన్నాను (ఎఫెసీయులకు 2:6, 19; ఫిలిప్పీయులకు 3:20)
- నేను పిలుపువిషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిని (ఎఫెసీయులకు 4:4)
- నేను అంధకారములోనుండి విడిపింపబడి, దేవుని రాజ్య నివాసునిగా చేయబడ్డాను (కొలొస్సయులు 1:13; 1 థెస్సలొనీకయులు 5:5)
- నేను క్రీస్తుతో నింపబడియున్నాను; క్రీస్తు మహిమకు నిరీక్షణయై యున్నాడు! (1 కొరింథీయులు 3:16; కొలొస్సయులు 1:27)

కాబట్టి క్రీస్తులో నిలిచి యుండుడి!
(యోహాను 15:7-10, హెబ్రీయులకు 3:6; 1 యోహాను 2:27-28; 2 యోహాను9)

# బైబిలు ఎలా పఠించవలెను[11]

## బైబిలు పఠన ప్రణాళికలు:

సాధ్యమైతే, ప్రతి సంవత్సరం పూర్తి బైబిలును చదవడము మన ఆధ్యాత్మిక అభివృద్ధికి మంచిది. ప్రతిరోజు పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనల నుండి చదివేటప్పుడు బైబిలు పఠనం మరింత విశేషంగా ఉంటుంది. పాత నిబంధనలో 929 అధ్యాయాలు మరియు క్రొత్త నిబంధనలో 260 అధ్యాయాలు ఉన్నాయి. మీరు మీ స్వంత బైబిలు పఠనం ప్రణాళికను రూపొందించవచ్చు, కాని ప్రతి రోజు పాత నిబంధన నుండి 2 లేదా 3 అధ్యాయాలను మరియు క్రొత్త నిబంధననుండి 1 అధ్యాయం చదవాలని మేము సూచిస్తున్నాము. ఈ విధంగా మీరు ఒక సంవత్సరంలో మొత్తం బైబిలును చదువుతారు. మీ బైబిల్లో మీరు ఎక్కడకు చేరుకున్నారో గుర్తుంచుకోడానికి కొన్ని గుర్తులను పెట్టుకొనండి. అనేక బైబిల్ యాప్లు మరియు వెబ్సైట్లలో ఆన్లైన్ బైబిల్లూ అనేక బాషల్లో మరియు అనేక బైబిల్ పఠన ప్రణాళికలతో ఉన్నాయి. www.youversion.com మరియు www.biblegateway.com ను ప్రయత్నించండి.

## బైబిల్ ధ్యానం మరియు దేవుని మాటను బట్టి ప్రార్థించడం

దేవుని వాక్యమును చదవడమే కాకుండా, దేవుని వాక్యమును అధ్యయనం చేయడం చాలా ముఖ్యం (యహోషువ 1:8; కీర్తన 1:1-3; కీర్తన 119:15-16; హెబ్రీయులకు 4:12). దేవుని వాక్యంలో మునిగినప్పుడు ఆధ్యాత్మిక ఫలవంతం మరియు పరిపక్వతకు దారితీస్తుంది.

బైబిలు అధ్యయనం చేయడానికి అనేక మార్గాలున్నాయి. ఇక్కడ కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి అవి మీకు ఉపయోగపడతాయి.

- క్రమం తప్పకుండా ఆయన వాక్యాన్ని అధ్యయనం చేయడానికి నిర్ణయం తీసుకోండి. మీరు అర్థం చేసుకోలేని బైబిలు విషయాల గురించి చింతించకండి.

---

[11] క్యాంప్బెల్ మెక్అల్పైన్, ఎక్స్ప్లయినింగ్ బిబ్లికల్ మెడిటేషన్, 2004, సావరిన్ వరల్డ్ లిమిటెడ్.

"నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము." (కీర్తన 119:18)

"నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది." (కీర్తన 119:105)

• బైబిలోని ఏ పుస్తకాన్ని లేదా ఏ వాక్యాన్ని చదువాలో ప్రార్థించి ప్రభువుని అడగండి.

• నిశ్శబ్దంగా ఉండండి ... మీకు మరియు ప్రభువుకు మధ్య అంతా సరిగ్గా ఉందో లేదో పరిశీలించండి. ఒక నిమిషం తీసికొని ఆయన మంచితనానికి మరియు కృప కొరకు ఆయనకు వందనాలు చెప్పండి. ఆయన ఏమై ఉన్నాడో దానికై ఆయనను స్తుతించండి. ఆయనను ఆరాధించండి.

• ఆయనకు సమర్పించుకొనండి, ఆయన ఆలోచనలు మీకు ఇవ్వాలని ఆయనను నమ్ముకొనండి.

• ఇప్పుడు దేవుడు మీకు చూపించిన వాక్యాన్ని నెమ్మదిగా కొన్నిసార్లు చదవండి.

1) మీకు ఏ ఆలోచనలు వచ్చాయి?
2) దేవుడు మీకు ఏమి బోధిస్తున్నాడు? (ఉదా. ఒక ఆజ్ఞ, ఒక హెచ్చరిక, అనుసరించడానికి ఒక ఉదాహరణ, ఆయన గురించి ఏదో ఒక లక్షణము, దేనివిషయంలో ఆయనకు ధన్యవాదాలు చెల్లించుట)
3) ప్రార్థనలో, మీ కోసం ఆయన బోధనకు ప్రతిస్పందించండి.
4) అప్పుడు, మీ కుటుంబం, చర్చి, దేశము మరియు ఇశ్రాయేలు సహా ప్రతి దేశము కోసం బిగ్గరగా ప్రార్థన చేయండి[12].

---

[12] ఈ విధమైన ప్రార్థన గురించి మరింత సమాచారం కోసం, దయచేసి లిడియా ఫెలోషిప్ ఇంటర్నేషనల్ను సంప్రదించండి www.lydiafellowship.org

• ప్రశ్నలకు సమాధానాలను వ్రాయండి. వాక్యాను సారంగా కాక దేవుడు మీ మనసును వేరొక దిశలో తీసుకవెళ్లి, మీ స్వంత ప్రత్యేక అవసరాన్ని గురించి మాట్లాడవచ్చు. ఆయనను పరిమితం చేయవద్దు.

• మీకు సమయం ఎక్కువగా ఉన్నప్పుడు, సరిపోయే లేఖన బాగాలను లేదా క్రాస్ రిఫరెన్సులను చూడండి.

• మిగిలిన రోజులో, దేవుడు మీతో మాట్లాడిన దాని గురించి ఆలోచించండి.

# స్వస్థత కొరకు ప్రార్ధించడం[13]

యేసు విశ్వాసులందరికి ఒకే ఆజ్ఞ ఇచ్చాడు (మత్తయి 28:18-20; మార్కు 16:15-18; లూకా 24:46-49; యోహాను 20:21-22). ఆయన శిష్యులు వెళ్లిన ప్రతిచోట్ల సువార్తను ప్రకటించారు, ప్రభువు వారి ద్వారా పనిచేశాడు, అనేక అద్భుత సూచక క్రియల ద్వారా వారు చెప్పినదానిని ధృవీకరించాడు (మార్కు 16:20; అపొస్తలుల కార్యములు – మొత్తం పుస్తకం!).

యేసును గురించి సువార్త ప్రకటనను, అనారోగ్యంతో ఉన్నవారికి స్వస్థత మరియు ఇతర అద్భుత సూచక క్రియలు అనుసరిస్తాయి (యేసు ద్వారా, పశ్చాత్తాపపడే వారందరికీ పాప క్షమాపణ ఉందని శుభవార్త).

యేసు ప్రతి విశ్వాసికి ఆజ్ఞాపించినది ఏమనగా రోగులను స్వస్థ పరచండి (మత్తయి 10:1, 8; మార్కు 6:12-13; లూకా 9:1-2). అనారోగ్యంతో ఉన్న వారికి ప్రార్థించడమే కాదు కానీ వారిని స్వస్థ పరచుమని మనకు చెప్పాడు. కొందరికి, ప్రభువు స్వస్థపరచు ప్రత్యేక వరాలను ఇస్తాడు (1 కొరింధీ 12:9, 28). ప్రజలు స్వస్థ పడవలెనని మనము ఎప్పుడు ప్రార్థిస్తామో అప్పుడు దేవుడు ఇతరులను స్వస్థ పరచడానికి మనలో ప్రతి ఒక్కరినీ వాడుకో గలడు మరియు వాడుకొంటాడు. ఆయన వాగ్దానం చేసాడు మరియు ఆయన ఎప్పుడూ అబద్ధమాడడు (హెబ్రీయులకు 6:18).

మనము స్వస్థత కొరకు ప్రార్థిస్తున్న కొలది ఈ మూడు వాగ్దానాలు మనకు విశ్వాసాన్ని ఇస్తాయి:

1. "అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది." (యెషయా 53:5; 1 పేతురు 2:24)
2. "మనము ఆయన క్రొత్త (మరియు మంచి) ఒడంబడికలో ఉన్నాము." (హెబ్రీయులు 9:12-15)

---

[13] రాండీ క్లార్క్ (2010), గ్లోబల్ అవేకెనింగ్ మరియు చార్లెస్ మరియు ఫ్రాన్సెస్ హంటర్ ఇచ్చిన DVD సెమినార్లచే ఇచ్చిన సెమినార్ ద్వారా స్వస్థత మీద ఈ విషయం చాలా వరకు ప్రేరణ పొందింది.

3. "దేవుని రాజ్యం మనలోనే ఉంది." (లూకా 17:21)

స్వస్థత మరియు అద్భుతాల కోసం ప్రార్థించమని ప్రోత్సహిస్తున్న అనేక ఇతర లేఖనాలలో ఇవి కొన్ని:

"దేవునికి సమస్తమును సాధ్యమే." (మత్తయి 19:26)

"యేసు చెప్పెను "నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును."" (యోహాను 14:12-14)

"దేవుడు యేసును ప్రేముంచునంతగా మనలను కూడా ప్రేమిస్తాడు!" (యోహాను 17:23)

"యేసు చెప్పెను "మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనినిగూర్చియైనను భూమిమీద ఏకీభవించినయెడల అది పరలోకమందున్న నాతండ్రివలన వారికి దొరకునని మీతో చెప్పుచున్నాను." (మత్తయి 18:19)

"దేవుడు, మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల వాడు." (ఎఫెసీయులు 3:20)

యేసు ప్రజలను ముట్టాడు కావున మనము కూడా ముట్టవచ్చు. స్వస్థపరచులాగున మన చేతులను వాడుకొనుమని దేవుణ్ణి అడగవచ్చు. మనం ఇతరులను ముట్టేముందు, వారిని మనము ముట్టుకొనుట వారికి ఇష్టమేనా అని అడిగి తెలిసికొనవలెను. సాధ్యమైనంత వరకు స్వస్థత అవసరమున్న స్థలమునకు దగ్గర, లేదా వ్యాధి ఎక్కడ ఉన్నదో అక్కడ తాకవలెను కానీ 'రహస్య' స్థలములో తాకకూడదు.

అప్పుడు మనం ఆ వ్యక్తితో ప్రార్థన చేయవచ్చు. మనము వారిని ఆశీర్వదించవచ్చు, వారిని ఆశీర్వదించుమని మరియు స్వస్థపరిచే మాటలు వారితో మాట్లాడమని దేవుని అడగవచ్చు. మన ప్రార్థనలో దేవుని వాగ్దానాలను మనము గుర్తు చేసికొంటూ స్వస్తతకొరకు మనలను వాడుకొమ్మని అడుగవచ్చు ("నీవు పొందిన దెబ్బలచేత ఈ వ్యక్తి స్వస్థత పొందాడు, ఎందుకంటే కొత్త నిబంధనలో నేను తిరిగి జన్మించిన ఒక విశ్వాసిని కాబట్టి వారిని స్వస్థపరచుము, ఎందుకంటే నీ రాజ్యం నాలో ఉంది కాబట్టి - వారిని స్వస్థపరచుము"). మేము "యేసు **అధికారము** యొక్క **నామము** బట్టి" స్వస్థ పరచుచున్నాము.

వారిని తాకినప్పుడు, వారిని ప్రశ్నించడము సహాయకరంగా ఉంటుంది, అనగా, "ఎప్పుడు ఈ అనారోగ్యం మొదట ఏర్పడింది?" లేదా "అనారోగ్యం ప్రారంభమైనప్పుడు మీ జీవితంలో ఏమి జరుగుతోంది?" అనారోగ్యం ప్రారంభమైన సమయంలో ఎదో ఒక బాధాకరమైన సంఘటన ఉండి ఉండవచ్చు, మరియు దీనికి బాధ్యులైన వారిని క్షమించులాగున లేదా ఒకవేళ వారే బాద్యులైనట్లయితే వారు పశ్చాత్తాపపడి వారిని క్షమించుమని దేవుని అడగునట్లు వారికి సహాయపడవచ్చు. క్షమించకపోవడం స్వస్థతను అడ్డుకొంటుంది మరియు ప్రార్థనకు జవాబు రాకుండా అడ్డుకుంటుంది (మార్కు 11:22-25; యాకోబు 5:16; 1 పేతురు 3:7). క్షమింపకుండుట కూడా అనారోగ్యం మరియు నొప్పికి కారణం కావచ్చు (మత్తయి 18:34-35). క్షమించుట మరియు క్షమించులాగున ఇతరులను ప్రోత్సహించడం ఎంతో ముఖ్యం. క్షమించడం స్వస్థతను తెస్తుంది.

మనము ప్రార్థిస్తున్నప్పుడు వారికి ఏమి జరుగుతుందో వ్యక్తిని అడగవచ్చు - కొన్నిసార్లు వారికి వేడిగా, లేదా చల్లగా, లేదా జలదరింపువంటి అనుభూతి కలుగవచ్చు. వారికి ఏమైనా అనిపిస్తే - వారిని ప్రోత్సహించి ప్రార్థనను కొనసాగించండి.



సాక్ష్యాలున్నా లేదా లేకున్నా దేవుడు ఏమి చేస్తున్నాడో దానివిషయమై ఆయనకు కృతజ్ఞతలు చెల్లించగలము.

శరీర భాగము స్వస్థపడునట్లు ఆజ్ఞాపించుటకు యేసు మనకు అధికారం ఇస్తాడు: "యేసు నామములో కాలు చక్కబడును గాక"; "మధుమేహం యేసు నామములో సాధారణ స్థాయికి వచ్చును గాక." మరియు మనము నొప్పి లేదా అనారోగ్యం పోవుటకు చెప్పవచ్చు ఉదా "తలనొప్పి యేసు నామములో పోవును గాక." వారి భౌతిక సమస్యల గురించి మనకు ఎంత ఎక్కువ సమాచారం ఉన్నదో, అంత ఎక్కువగా ప్రత్యేకంగా మనం ప్రార్థన చేయవచ్చు.[14]

ఒక వేళ వ్యక్తి స్వస్థత పొందనట్లైతే - మనము వదిలి వేయ వద్దు! సందేహించకు! యేసు జవాబిస్తున్నాడు. ఇంకా కొంచము ఎక్కువగా ప్రార్థించండి. మరియు సమయం లేనట్లయితే, వారు వారి సొంత స్వస్థత కొరకు ప్రార్థన చేస్తూ ఉండునట్లు సూచించండి. మనము కూడా వారి స్వస్థత కొరకు ప్రార్థన కొనసాగిస్తూ ఉండవచ్చు. యేసు తన శిష్యులకు ఎల్లప్పుడూ ప్రార్థించ వలెనని, ఎన్నడూ విడిచిపెట్టకూడదని బోధించాడు (లూకా 18:1-8).

సాక్ష్యం

యేసు ఆమెచేతిని స్వస్థపరిచాడు

"ఎలా స్వస్థత కొరకు ప్రార్థించాలో అని ఒక వృద్ధ మహిళకు నేను నేర్పిస్తూ ఉన్నాను. ఆమె వెన్ను నొప్పితో బాధపడుతున్న ఒక యవ్వన స్త్రీ కొరకు ప్రార్థిస్తు ఉండినది. ఆమె ఆ స్త్రీ భుజాలను పట్టుకొని ఆ యవ్వన స్త్రీ వెన్ను నొప్పి పోయి స్వస్థత పొందునట్లు ఆదేశించింది. ఆమె కొన్ని నిమిషాలు ఈ విధంగా ప్రార్థించింది. అప్పుడు నేను "ఏమి జరిగింది?" అని అడిగాను. ఆ యువతికి ఇంకా వెన్ను నొప్పి ఉండినది కానీ ఆ వృద్ధ మహిళ చేయి పూర్తిగా స్వస్థత పొందినది. నాకు తెలియలేదు, కానీ ఆ స్త్రీ చేతిలో కొన్ని ఎముకలు విరిగిపోయినాయి మరియు, అప్పటి వరకు, చాలా సంవత్సరాల వరకు ఆమె చేతిని పూర్తిగా ఉపయోగించలేక పోయింది."

[14] చార్లెస్ అండ్ ఫ్రాన్సెస్ హంటర్, హౌ టు హీల్ ది సిక్, 1981, విట్టేకర్ హౌస్. చార్లెస్ మరియు ఫ్రాన్సిస్ హంటర్, *7 గంటల పవర్ ప్యాక్ DVD సెట్*, హంటర్ మినిస్ట్రీస్.

మన ప్రార్థనలకు ప్రతిస్పందిస్తూ ఆయన జరిగించు ప్రతి చిన్న స్వస్థతకు మనము యేసుకు కృతజ్ఞతలు చెల్లించ వలెను.

దేవుడు ప్రజలను తన వైపునకు ఆకర్షించుకొనుటకు వారిని స్వస్థత పరచును.

"దేవుని కృప మిమ్మును పశ్చాత్తాపమునకు నడిపిస్తుంది." (రోమా 2:4)

యేసు తాను విస్తారమైన అద్భుతములను చేసిన పట్టణాలను మరియు నగరాలను గద్దించెను "ఎందుకనగా వారి పాపముల నిమిత్తమై మారుమనస్సు పొంది దేవుని వైపునకు తిరుగనందున." (మత్తయి 11:20)

దేవుడు మన ప్రార్థనలకు సమాధానమిస్తాడు. మన ప్రార్థనకు ఎక్కువ సమాధానాలను చూచినప్పుడు మనము మరింత ఎక్కువగా ప్రార్థించునట్లు మరియు ఇతర విషయాల కోసం ప్రార్థించునట్లు మరియు సంబంధాలు, వివాహాలు, సంఘాలు, నగరాలు, రాష్ట్రాలు మరియు దేశాలు, వ్యాపారాలు, వ్యవసాయం వంటి కష్టంగా అనిపించే విషయాల కోసం ప్రార్థించునట్లు ప్రోత్సహింపబడతాము; మీరు గమనించు ప్రతిదానికి దేవుని

సాక్ష్యం
యేసు పూర్తిగా ఆమెను స్వస్థపరిచాడు

"ఒక కుటుంబము మూడు సంవత్సరాలుగా మంచం బట్టి చనిపోవుటకు సిద్ధమై ఉన్న వారి తల్లిని దర్శించుమని నన్ను ఆహ్వానించారు. ఆమె పడక ప్రక్కనఉండి నేను ఆమె ఎవరినైనా క్షమించాల్సిన అవసరం ఉన్నదా అని ఆమెను అడిగాను. చాలా మంది ఉండినారు! ప్రార్థించుటకు ఆమెకు సహాయపడినాను మరియు ఆమె వారిని క్షమించి యేసును తన హృదయములోకి ఆహ్వానించింది. ఆమె ఒక నూతన అనుభవాన్ని పొందుకున్నది. అప్పుడు నేను ఆమె స్వస్థత కోసం ప్రార్థించాను మరియు ఆమె వెంటనే బాగుపడి నాతో ఇంటి నుండి బయటకు నడువగలిగింది. ఆమె కుటుంబ సభ్యులు పూర్తిగా ఆశ్చర్యపోయారు. ఆమె బాగుపడి ఆరోగ్యవంతంగా జీవిస్తుందని వారు ఊహించలేదు, ఈ అద్భుతం యేసు గురించి మాట్లాడటానికి చాలా అవకాశాలు నాకు ఇచ్చింది."

స్వస్థత తాకిడి అవసరము. దేవుడు సమస్తాన్ని సృష్టించాడు మరియు ఆయన అన్నింటిని స్వస్థపరచి పునరుద్ధరించ గలడు, మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయగలడు (ఎఫెసీయులకు 3:20).

# ఇతరులతోను మరియు దేవునితోను సరి అయిన సంబంధము కలిగి ఉండుట విషయములో బైబిలు ఏమి చెబుతోంది

ఈ బైబిలు అధ్యయనం ఇతరులతోను మరియు దేవునితోను సంబంధము కలిగియుండుటలో ఏమి బోధిస్తుందో పరీక్షించుకొనుటకు సహాయపడ్తుంది. మీ స్వంతగా లేదా ఒక చిన్న గుంపులో ఈ అధ్యయనం చేయవచ్చు. మీకూ, మీ జీవితానికి, పరిచర్యకు ఎలా వర్తిస్తుందో పరిశీలించడానికి సమయాన్ని తీసికొనండి.

ఈ క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి. ప్రస్తావించబడిన లేఖనాల్లో మీరు సమాధానాలు కనుగొంటారు. మరింత అర్థం చేసుకోవడానికి, ఈ లేఖనాల చుట్టూ ఉన్న వచనాలను చదవండి.

1. యేసు క్రీస్తు సువార్త యొక్క ప్రధాన సందేశం ఏమిటి? (లూకా 24:47; అ. కా. 26:18)

2. క్షమాపణ పొందడానికి మనమేమి చేయాలి? (కీర్తన 32: 1-5; 1 యోహాను 1:8-10)

3. క్షమాపణ యొక్క ప్రయోజనాలు ఏమిటి? (రోమీయులు 6:23; యాకోబు 5:16; అ. కా. 3:19-20)

4. మనకు అన్యాయం చేసిన వారిని మనం ఎందుకు మన్నించాలి? (మత్తయి 6:12, 14-15, 18:22-35; హెబ్రీయులకు 12:14-15)

5. మీకు వ్యతిరేకంగా ఎప్పుడూ పాపం చేస్తున్న ఒక స్నేహితుడు/భర్త/భార్య పట్ల మీ వైఖరి ఎలా ఉండాలి? (మత్తయి 18:22; కొలొస్సయులు 3:13)

6. పశ్చాత్తాపం అంటే ఏమిటి? (లూకా 3:8; అపోస్తలుల కార్యములు 26:20; సామెతలు 28:13)

7. ఒక వ్యక్తి వారి ప్రవర్తనను ఎలా మెరుగుపరుచుకోవచ్చు? (రోమీయులు 7:25 (18- 25); హెబ్రీయులకు 12:24)

చిన్న సమూహం కోసం చర్చ:

8. మీ మిత్రుడు/భర్త/భార్య ను మీరు చేసిన కార్యము వారిని గాయపరచినా లేదా నిరుత్సాహపరచినా క్షమించమని ఎలా అడుగుతావు?

నిశ్శబ్దం లో మీ కో సం వ్యక్తిగత ప్రతిబింబం:

9. మీరు దేవుని గాయపరచి లేదా నిరుత్సాహపరచిన విషయంలో క్షమించమని ఎలా అడుగుతావు?

# డబ్బు గురించి బైబిలు ఏమి చెబుతుంది

ఈ బైబిలు అధ్యయనం, డబ్బు గురించి ఏమి బోధిస్తుందో పరిశీలించడానికి మీకు సహాయపడుతుంది. మీ స్వంతంగా లేదా ఒక చిన్న గుంపులో ఈ అధ్యయనం చేయవచ్చు. మీకూ, మీ జీవితానికి, పరిచర్యకు ఎలా వర్తిస్తుందో పరిశీలించడానికి సమయాన్ని వెచ్చించండి.

క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి. ప్రస్తావించబడిన లేఖనాల్లో మీరు సమాధానాలు కనుగొంటారు.  మరింత అవగాహనకై ఈ లేఖనాల చుట్టూ ఉన్న వచనాలను చదవండి.

1. మన (ద్రవ్య) సమస్యలన్నింటికీ పరిష్కారం ఏమిటి? (మత్తయి 6:33; లూకా 12:33-34; 1 తిమోతి 6:17-19)

2. మనము దేవుణ్ణి వెదకడంకన్నా ఎక్కువ డబ్బును కోరినప్పుడు ఏమి జరుగుతుంది? (ప్రసంగి 5:10-11; 1 తిమోతి 6:10; మత్తయి 6:24; కొలొస్సయులు 3:5; నిర్గమకాండము 20:4-6)

3. దశమ భాగము అంటే ఏమిటి? మనము మన దశమ భాగమును ఎవరికి ఇవ్వాలి? (ఆదికాండము 28:22; మలకి 3:8-12; మత్తయి 22:21)

4. మనము లంచాలు ఎందుకు చెల్లించకూడదు, పన్నులను ఎందుకు చెల్లించాలి? (నిర్గమకాండము 23:8; సామెతలు 15:27; మత్తయి 22:17-22; రోమీయులు 13:6-7)

5. ఋణం గూర్చి బైబిలు ఏమి చెబుతుంది? (రోమీయులు 13:8; సామెతలు 22:7)

6. పేదలకు సహాయం చేయుట గూర్చి బైబిలు ఏమి చెబుతుంది? (ద్వితీయోపదేశకాండము 15:10; సామెతలు 19:17; లూకా 6:34-36; లూకా 12:33-34; 2 కొరింథీయులకు 9:6-12; 1 యోహాను 3:17)

7. బైబిలు మనము పెట్టుబడులు ఎందులో పెట్టాలని చెప్తుంది? (లూకా 8:1-3; యాకోబు 5:1-4; 3 యోహాను 5-8)

8. సంఘ నాయకులు, సేవ పరిచర్యలు వారికి వచ్చే కానుకలనుండి ఎందుకు దశమభాగములను చెల్లించ వలెను? (సంఖ్యాకాండము 18:26-29; 1 తిమోతి 3:1-5)

కీర్తన 23:1 ని ధ్యానించండి. ప్రార్థించి దేవుడు తన వాక్యములో నీకు చూపించిన దానికి ప్రతిస్పందించండి.